


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**విశాఖకు భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్**

- వివరాలు 9 లో..




త్వరలో..

## సంక్షేమ క్యాలెండర్

- ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్దిదారులకు సంక్షేమ లేఖలు
- పెట్టుబడుల మాదిరిగానే.. పేదల గురించీ ఆలోచించాలి
- వేధింపులు లేకుండా పన్ను వసూలు పెరగాలి
- ఏపీలో పనులు చేస్తూ... వేరే రాష్ట్రాల్లో పన్నులు కడతామంటే ఎలా...?
- విద్యార్థులకు గుర్తుండిపోయేలా యూనివర్శిటీల్లో స్నాతకోత్సవాలు
- 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

3









మారిటైం ఇన్నోవేషన్

## గ్లోబల్ హబ్‌గా ఏపీ

- అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి గర్వకారణం
- దేశ సముద్ర సాంకేతికత, తీర భద్రత, బ్లూ ఎకానమీలో నూతన అధ్యాయం మొదలైంది
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి
- నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

5

# బలగాల హేతుబద్ధీకరణ!



- పోలీస్ ఫోర్స్ రేషనలైజేషన్ చేపట్టాలన్న సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతల అంశంపై నాలుగున్నర గంటల సుదీర్ఘ సమీక్ష
- సిబ్బంది కొరతలేకుండా వ్యవస్థలో మార్పులు చేర్పులు
- సైబర్ క్రైమ్, మనీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్టులపై అప్రమత్తం
- లా అండ్ ఆర్డర్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు
- విశాఖ పోలీసులు రూపొందించిన ప్రచార వీడియోల ఆవిష్కరణ

4



విశాఖలో డెవలప్‌మెంట్ సెంటర్,

## జీసీసీ ఏర్పాటు చేయండి

క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్‌తో మంత్రి లోకేష్ భేటీ

6

## శెభాష్ దుర్గేష్!

- పర్యాటక మంత్రికి ముఖ్యమంత్రి ప్రశంస
- ప్రతిష్టాత్మక సంస్థతో ఎంఓయూపై అభినందనలు
- అమరావతిలో 'క్రియేటివ్ సిటీ' ఏర్పాటుకు ముందడుగు

3



## ఏపీ జెన్కో చారిత్రాత్మక రికార్డు



- 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- సీఎం చంద్రబాబు సూచనలతోనే సాధ్యం
- అన్ని రంగాలకు నిరంతరాయ విద్యుత్తే లక్ష్యం
- వేసవి అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండాలి
- కృషి చేసిన సిబ్బందికి, యంత్రాంగానికి అభినందనలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

10

23న మెగా స్టీల్ ప్లాంట్‌కు

## శంకుస్థాపన

12

- ఉత్తరాంధ్ర దశను మార్చనున్న పరిశ్రమ
- రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయం






'తాడేపల్లి ప్యాలెస్'

## కట్టుకథలు జగన్‌రెడ్డివి

11

- సొంత మీడియాలో అబద్ధాల ప్రచారం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం

జగన్ వైఖరి..

## రాష్ట్ర ప్రయోజనాలకు దెబ్బ

- అబద్దాలు ఎన్నిసార్లు చెప్పినా నిజం కావు
- అసెంబ్లీకి వచ్చి మాట్లాడి ఉంటే బాగుండేది
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

9

## నేడు అన్నదాత సుఖీభవ 3.0

- కర్షకులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుక
- 46.85 లక్షలమందికి రూ.6 వేల చొప్పున జమ
- సూరంపల్లిలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

3



చైతన్యరథం

# పీపుల్స్ ఫ్రెండ్లీగా అటవీ శాఖ పనితీరు మారాలి

- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెద్ద ఎత్తున ఆవిష్కరణలు రావాలి
- ఏఐ సాయంతో వైద్య ఖర్చులు తగ్గించేలా చర్యలు
- వేసవిలో వడగాలుల మరణాలు ఉండకూడదు
- 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వంలోని అన్ని విభాగాలు ప్రజా కోణంలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, జరుగుతోన్న ప్రగతికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ముఖ్యంగా అటవీ శాఖ పనితీరు పీపుల్స్ ఫ్రెండ్లీగా మరింతగా మారాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక జూనియర్ ఐఏఎస్‌లకు హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చేలా సీనియర్లు సహకరించాలని దిశానిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "ఏఐ సాయంతో వైద్య పరీక్షలు నిర్వహించే వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయం. తక్కువ వ్యయంతో పోర్టబుల్‌గా ఉండేలా మెడ్ టెక్ టూల్స్ తయారు చేయాలి. ఆర్టీఐహెచ్ ద్వారా మరిన్ని ఆవిష్కరణల్ని చేసి ప్రజారోగ్యం కోసం వినియోగిద్దాం. రూట్, రోడ్ ఆప్టిమైజేషన్ కూడా చేసుకుని 108 అంబులెన్సులు త్వరితగతిన చేరుకునేలా చూడాలి. మారుమూల ప్రాంతాల్లో ఉండే వ్యక్తులను కూడా అతి తక్కువ టైమ్‌లో 108 చేరుకోవాలి. ఈసారి వేసవి ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనాలున్నాయి. వడగాలుల ప్రభావంపై ముందుగానే ప్రచారం చేపట్టాలి. వేసవిలో ప్రజలు సురక్షితంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పశువులకు నీటితొట్టెలను పెద్దఎత్తున నిర్మించాం. ఆ తొట్టెల్లో నీళ్లు నింపేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధులనుంచి పశు భీమా పథకాన్ని కూడా సమర్థంగా అమలు చేయాలి. ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. వడగాలులవల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### అభివృద్ధికి అటవీ శాఖ ఆటంకంగా మారకూడదు

"అభివృద్ధికి, మౌలిక సదుపాయల కల్పనకు అటవీ శాఖ సహకరించాలి. నాలుగోసారి సీఎంగా చేస్తున్నాను. కానీ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే డిప్యూటీ సీఎంతో మాట్లాడాను. మళ్లీ మరోసారి మాట్లడతాను. పోలీసు డిపార్ట్మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారిపోయింది. కానీ ఫారెస్టు డిపార్టుమెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా లేరు. మారాల్సిన అవసరం ఉంది. అటవీ శాఖ గ్రీన్ కవర్ పెంచే అంశంపై దృష్టి పెట్టాలి. బయోడైవర్సిటీకి వెళ్లాలి. ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలి. ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పనిచేయాలని గుర్తుంచుకోవాలి. కలెక్టర్లు చెబుతున్నా... అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలి. సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్ గుర్తించాలి. కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా..? నడకదారిన శ్రీశైలం వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. ఆ తర్వాత రోజే తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చింది. బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో వ్యవహరించింది. ఏమైనా ఇబ్బందులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ప్రజలను ఇబ్బంది పెట్టేలా... కార్యక్రమాలకు ఆటంకం కలిగేలా వ్యవహరించకూడదు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వినూత్న ఆలోచనలు చేయాలి. స్టార్టప్ కంపెనీలు, యువతలో ఉన్న ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) అధికారులు పని చేయాలి. ఆర్టీఐహెచ్‌ను మరింత యాక్టీవ్ చేయాల్సిన అవసరం ఉంది. వినూత్నంగా ఆలోచిస్తారు కాబట్టే... ఆర్టీఐహెచ్‌కు యువ అధికారులను నియమించాం. యువ అధికారులకు సీనియర్లు సహకరించాలి. వారికి హ్యాండ్ హోల్డింగ్ అందించాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.


# జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం
- కమిట్మెంట్... కన్విన్స్... కో-ఆపరేట్
- పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3జ ఫార్ములాను నిర్దేశించిన ముఖ్యమంత్రి
- అమరావతిలో క్రియేటీవ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన
- 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, టూరిజం శాఖలపై సీఎం సమీక్ష

అమరావతి (చైతన్య రథం): పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ఈమేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టుబడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్‌మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకొచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు త్రీ-సీ ఫార్ములాను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండోరోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజిజయన్‌కు పరిశ్రమల కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్‌కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్లవారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతోపాటు భూకేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్‌పోర్టులాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్‌గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్‌గా తయారు కావాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

### పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి

"పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు నిర్వహించాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది. వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం. ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి. లేదా ఐటీని ప్రమోట్ చేయాలి. ఎంఎస్‌ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదోక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి.




జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదేవిధంగా హైదరాబాద్‌ను ప్రమోట్ చేయడంవల్లే ఐఎస్‌బీ వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వేలాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందూపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.


### ఆతిథ్యరంగంలో అభివృద్ధికి ఆస్కారం

"ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదా కల్పించాం. ఏమీలేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి. వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది. వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్దఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాలకంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు అభివృద్ధి చేయాలి. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. జిల్లాలవారీగా ఆయా ప్రాంతాల్లోవున్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతోపాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుంది. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు. పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టును ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి. స్థానికుల్ని ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది. జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీఐఐసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకూ కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్‌లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం. అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తాం. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రోత్సహిస్తాం. ఏఐ, ఫిల్మ్, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట వేస్తాం. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్ధిదారులకు సంక్షేమ లేఖలు

- పెట్టుబడుల మాదిరిగానే.. పేదల గురించీ ఆలోచించాలి
- వేధింపులు లేకుండా పన్ను వసూలు పెరగాలి
- ఏపీలో పనులు చేస్తూ... వేరే రాష్ట్రాల్లో పన్నులు కడతామంటే ఎలా...?
- విద్యార్థులకు గుర్తుండిపోయేలా యూనివర్శిటీల్లో స్నాతకోత్సవాలు
- 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తోందని.. ఆ పథకాలకు సంబంధించిన ఓనర్షిప్ తీసుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులమీద ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండోరోజున సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధివంటి అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం తరపున లేఖను అందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ లబ్దిదారుకూ ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలిసేలా చేయాలి. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుంది. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్సుమెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలి. పథకం అమలు చేసే ముందు...లబ్దిదారుని ఖాతాలో డబ్బులు జమ చేసే ముందు ప్రతి లబ్దిదారు కుటుంబానికి సంక్షేమ లేఖలు అందేలా చూడాలి. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలి. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారు. మార్చి 9నాటికి 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారు. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్సు చేసింది. డ్వాక్రా,మెప్మా సంఘాల సేవల్ని వినియోగించుకుని పీ-4 సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలి. సంపద సృష్టితోపాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలి. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తాం. అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. అన్నా క్యాంటీన్ల ద్వారా 7.50కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగాం. అంగన్ వాడీ,ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నాం. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాం. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్ల వ్యయం చేశాం. సంక్షేమ పథకాలు లాస్ట్ మైల్ డెలివరికి చేరడమనేది లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలి. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పని చేయాలి. ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తాం... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటాం. సాలిడ్, లిక్విడ్ మేనేజ్మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలి. తడి వ్యర్థాలను కాంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలి. 500 పాఠశాలల్లో నెట్




జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలి. వీ బీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదు... దీనికి అనుగుణంగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పెట్టుడులు గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించీ కలెక్టర్లు ఆలోచించాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

## ప్రతి రంగంలో వృద్ధి సాధించి జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి

"పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి. ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్ అభివృద్ధి జరిగితే... ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వస్తుంది. ప్రతీ రంగంలోనూ వృద్ధి సాధించటం ద్వారా జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలు వేరే రాష్ట్రాల్లో పెట్టుకున్నారు... పనులు మాత్రం మన రాష్ట్రంలో చేస్తున్నారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలోని కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రావటం లేదు. ఇది సరి కాదు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనుల్లో కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్రంలో చెల్లించేలా చూడాలి. పన్ను వసూళ్ల విషయంలో అనవసరపు వేధింపులు వద్దు. పన్ను ఎగవేతలు ఉండకూడదు. పన్నుల పరిధిలో ఉన్నవారు తప్పించుకోవడానికి వీల్లేదు... పన్నులు చెల్లించేలా చూడాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి పన్ను ఎగవేతకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. పాఠ్యాంశాల్లో కాలానుగుణంగా మార్పులు రావాలి. ప్రస్తుత అవసరాలు, అభివృద్ధికి అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి. ఎన్సీఈఆర్టీ సహా వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలను, విశ్వవిద్యాలయాలను సంప్రదించి అధ్యయనం చేయాలి. వయోజన విద్యకు సంబంధించి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించటంలో కలెక్టర్లు పూర్తి శ్రద్ధ పెట్టాలి. జాతీయస్థాయి విద్యా సంస్థలు అనుసరిస్తున్న పాఠ్యాంశాలు... మన విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను సమీక్షించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్యాబోధన ప్రమాణాల్లో ఎక్కడున్నామనేది అధ్యయనం చేయాలి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు ఉన్నత విద్యలో అగ్రస్థానంలో ఉన్నాయి. గత పాలనలో టీచర్లను కూడా రిక్రూట్ చేయలేకపోయారు. స్కిల్ డెవలప్మెంట్‌ను రీస్ట్రక్చర్ చేసి... ఉద్యోగావకాశాలు లభించేలా చర్యలు చేపట్టాలి. స్నాతకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి. విదేశాల్లో దీనిని అపురూపమైన ఘట్టంగా నిర్వహిస్తారు. విద్యార్థులకు చిరస్థాయిగా గుర్తుండి పోయేలా విశ్వవిద్యాలయాల్లో కాన్వోకేషన్ ప్రక్రియ జరగాలి. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యా సంస్థల రేటింగ్ ఎలా ఉందో పరిశీలించాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

---




# శెభాష్ దుర్గేష్!

- పర్యాటక మంత్రికి ముఖ్యమంత్రి ప్రశంస
- ప్రతిష్టాత్మక సంస్థతో ఎంఓయూపై అభినందనలు
- అమరావతిలో 'క్రియేటివ్ సిటీ' ఏర్పాటుకు ముందడుగు

అమరావతి (చైతన్య రథం): వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ముంబయి పర్యటనలో రాష్ట్ర పర్యాటకరంగ ప్రగతికి మంత్రి కందుల దుర్గేష్ చూపిన చొరవను కొనియాడుతూ, "శెభాష్ దుర్గేష్.. వెల్ డన్, కీప్ ఇట్ అప్" అంటూ ప్రశంసలు కురిపించారు.

వివరాల్లోకి వెళ్తే ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో పాల్గొన్న విశేషాలను మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగానికి కల్పించిన పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024-29, ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్రంగా వివరించానని తెలిపారు. ఈక్రమంలో ప్రముఖ సంస్థ 'మోడ్రన్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఏపీ పర్యాటకరంగ పురోగతిపట్ల ఆకర్షితులై విశాఖపట్నంలో రూ.100 కోట్లతో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటుకు అప్పటికప్పుడు అక్కడే ఎంఓయూ కుదుర్చుకున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. సినిమారంగం మరియు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై 'యూరోస్' సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానన్నారు. ఈ సంస్థ ప్రతినిధులు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఒక పర్యాయం వీరితో సీఎం చంద్రబాబు చర్చించినట్టు గుర్తు చేశారు.

## అమరావతి -గ్లోబల్ హబ్:

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా 'క్రియేటివ్ ఎకానమీ' దేనని స్పష్టం చేశారు. ఈ దిశగా అమరావతిలో ఒక భారీ 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.ఇది ఏఐ ఫిల్మ్ ఇండస్ట్రీ, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ కంటెంట్ సృష్టికి వేదికగా ఉంటుందన్నారు. అమరావతిని గ్లోబల్ క్రియేటివ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు.



ఈ సందర్భంగా రాష్ట్ర పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని, పర్యాటక మరియు సాంస్కృతికరంగాల్లో ఏపీని అగ్రస్థానంలో నిలపా లని మంత్రి దుర్గేష్‌కు ముఖ్య మంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

---

# నేడు అన్నదాత సుఖీభవ 3.0

- కర్షకులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుక
- 46.85 లక్షలమందికి రూ.6 వేల చొప్పున జమ
- సూరంపల్లిలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం రైతన్నలకు'అన్నదాత సుఖీభవ' నిధులు జమచేయనుంది.'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 3.0'లో భాగంగా రైతులకు శుక్రవారం ఆర్థిక సాయాన్ని విడుదల చేయనుంది.మూడవ విడతగా 46.85 లక్షలమందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.6,000 జమ చేయనుంది. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి. ఇందులో రాష్ట్ర వాటా రూ.1,874 కోట్లు. ఇప్పటికే రెండు విడతల కలిపి రూ.14 వేలను ప్రభుత్వం అందించింది. శుక్రవారం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రైతులకు ఇచ్చిన హామీ ఏడాదికి రూ.20 వేల సాయం పూర్తవుతుంది.

## ఏడాదిలో రూ.8,985 కోట్ల సాయం

ఒక్కో రైతు కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందిస్తామని కూటమి సూపర్-6లో హామీనిచ్చింది. కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000కలిపి మూడు విడతల్లో ప్రతీరైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేలు ఇస్తామనిహామీ ఇచ్చింది.ఈమేరకు 2025ఆగస్ట్ 2న మొదటివిడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174కోట్లు, నవంబర్ 19న రెండవ విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు కలిపి రూ.6,309 కోట్లు రైతులకు అందించింది. రేపు మూడో విడతలో రూ.6వేల చొప్పున 46.85 లక్షల మందికి రూ.2,676 కోట్లు ఇవ్వనుంది. ఒక్క ఏడాదిలోనే రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం రూ.8,985 కోట్లు అందించినట్టవుతుంది. ఇందులో రాష్ట్ర వాటా రూ.6,560 కోట్లు కాగా, కేంద్రం వాటా రూ.2,425 కోట్లు.

## సూరంపల్లినుంచి నిధులు విడుదల చేయనున్న సీఎం

అన్నదాత సుఖీభవ 3.0నిధులువిడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో శుక్రవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.20గంటలకు సీఎం సూరంపల్లికి చేరుకుంటారు. 4.25గంటల నుంచి 4.55 గంటల వరకు రైతు సోదరులతో ముఖాముఖి అవుతారు. 5.00 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు.

# గిరిజన మిల్లెట్ ఫుడ్ మెనూను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

## 'అరకు కౌని' పేరిట సాంప్రదాయ గిరిజన వంటకాలతో మిల్లెట్ మీల్





అమరావతి (చైతన్య రథం): 'అరకు కౌని' పేరిట రూపొందించిన తొలి గిరిజన ఆర్గానిక్ మిల్లెట్ ఫుడ్ మెనూను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం 6వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండోరోజున ఏర్పాటు చేసిన ఆర్గానిక్ మిల్లెట్ ఆహార ఉత్పత్తుల స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. గిరిజనులు పండించిన కొర్రలు, రాగులు, సామలు, కాకిజొన్నలు, గంట్లు, మొక్కజొన్న, కొండ కందులు, రాజ్మాతో చేసిన కొర్ర పాయసం, రాగి చపాతీ, సామల పులిహోర, కాంట్ల అంబలి, కార్న్ వడ, తూర్ దాల్ కర్రీవంటి ఆహార ఉత్పత్తులను అక్కడ ప్రదర్శించారు. ఈ ఆహార ఉత్పత్తులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించి రుచి చూశారు. గిరిజనుల ఆహార సంప్రదాయాలను గౌరవిస్తూ ఆరోగ్యకరమైన మిల్లెట్ ఆహారాన్ని మరింత ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. టూరిజం, ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ కలిసి రాష్ట్రంలోని స్టార్ హోటళ్లు, ఆతిథ్య సంస్థలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నాయని సీఎంకు అధికారులు తెలిపారు. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో 'అరకు కౌని'వంటకాలను వారి మెనూలో చేర్చడం ద్వారా గిరిజన మిల్లెట్ మీల్స్‌ను ప్రోత్సాహించాలన్నారు. మిల్లెట్ థాలీని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు,అధికారులు పాల్గొన్నారు.



# బలగాల హేతుబద్ధీకరణ!



- **పోలీస్ ఫోర్స్ రేషనలైజేషన్ చేపట్టాలన్న సీఎం చంద్రబాబు**
- **శాంతిభద్రతల అంశంపై నాలగున్నర గంటల సుదీర్ఘ సమీక్ష**
- **సిబ్బంది కొరతలేకుండా వ్యవస్థలో మార్పులు చేర్పులు**
- **సైబర్ క్రైమ్, మనీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్టులపై అప్రమత్తం**
- **లా అండ్ ఆర్డర్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు**
- **విశాఖ పోలీసులు రూపొందించిన ప్రచార వీడియోల ఆవిష్కరణ**

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నియంత్రణలో ఉన్నపుడే –పెట్టుబడిదారులు ఆకర్షితులవుతారని ఉద్బోధించారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండో రోజు శాంతి భద్రతల పరిస్థితిని సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా సమీక్షించారు. నాలుగున్నర గంటలపాటు సాగిన సమీక్షలోముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... కొత్త జిల్లాలు, సున్నిత ప్రాంతాలు, సందర్శకుల తాకిడి ఎక్కువుండే దేవాలయాల వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. "రాష్ట్రంలో నేరాల రేటు ఆరుశాతం మేర తగ్గింది. శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయి. ఆర్థిక నేరాలు, సైబర్ ఫ్రాడ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలి. వీటిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నపుడే పెట్టుబడు దారులు ఆకర్షితులవుతారు. రోడ్ సేఫ్టీ చర్యలు మరింతగా విస్తృతం చేయండి. అవసరమైనచోట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలి. 503 బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు సరిచేయండి. మహిళలపై నేరాలుతగ్గాయి... అయినా, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. రౌడీ షీటర్లను కట్టడి చేయడానికి డ్రోన్లతో నిఘాపెట్టే అంశాన్ని పరిశీలించాలి. గత పాలనలో గంజాయి, అక్రమ మద్యం లాంటివి విచ్చలవిడిగా ఉండేవి. వదంతులు సృష్టించటం, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననంలాంటివి గతంలో సాగాయి. ప్రజా ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించండి. నెల్లూరు లో రౌడీ ముఠాలను గుర్తించారు. ఇలాంటి ముఠా లు మిగిలిన జిల్లాల్లో ఉన్నాయేమో నిఘా పెట్టండి. డ్రగ్స్, గంజాయి గ్యాంగులను కట్టడి చేయంతో పాటు డీ–అడిక్షన్ కేంద్రాల ద్వారా మార్పు తీసుకు రావాలి. నేరాలు జరిగినప్పుడు పోలీసులు కఠినంగా ఉంటే.. తప్పు చేయడానికి నిందితులు భయపడతారు. గంజాయి, డ్రగ్స్ చాలావరకు నియంత్రించారు. ఈ విషయంలో పోలీస్ శాఖకు అభినందనలు. అయితే, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. మత్తు జాడను పూర్తిగా నిర్మూలించండి. పోలీస్ శాఖ ఈ దిశగా బలమైన అడుగులు వేయాలి" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

"రోడ్డు ప్రమాదాలను నియంత్రించేలా పటిష్ట కార్యాచరణ చేపట్టండి. ప్రతీ ప్రాణమూ విలువైనదే. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి. ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణాశాఖ సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. శ్రీకాకుళంలాంటి కొన్ని జిల్లాల్లో చేపడుతున్న ఉత్తమ విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగానే వ్యవహరించాలి.. ఎవరైనా సరే ఉపేక్షించొద్దు. బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్లు కొనుగోలుకు రూ.44 కోట్లు విడుదల చేస్తాం. జాతీయ సగటుతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల విషయంలో ఏపీ మరింత మెరుగుపడాలి. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లాంటి అంశాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. అనకాపల్లి, పశ్చిమ గోదావరి, విశాఖ తదితర జిల్లాల్లోని బ్లాక్ స్పాట్లపై దృష్టి పెట్టాలి. బ్లాక్ స్పాట్స్‌పై ఫోకస్ పెట్టండి.. ప్రమాదాల నివారణలో రిజల్ట్ కనిపించాలి. జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లు ప్రతీ బ్లాక్ స్పాట్లను తనిఖీ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలి. మహిళలపై జరుగుతున్న నేరాల్లో నిందితులకు భయముండేలా కఠినంగా వ్యవహరించండి. మహిళపై నేరాల్లో జీరో టాలరెన్సుకు చేరినపుడే మార్పు సాధ్యమవుతుంది. మదనపల్లి తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఎస్పీలు కఠినంగా ఉండండి. మహిళలపై గృహ హింస కేసుల్లోనూ తగిన చర్యలు తీసుకోవాలి" అని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్బోధించారు.

## ఎక్స్‌ప్లోజివ్స్‌పై కఠినంగా ఉండండి

- **పోలీస్ యంత్రాంగానికి ముఖ్యమంత్రి ఆదేశాలు**
- **పేలుడు పదార్థాల నిల్వలపై దృష్టి పెట్టాలన్న చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో బాణాసంచా తయారీ యూనిట్లు, పేలుడు పదార్థాల నిల్వలపై కఠినవైఖరి అవలంభించాలని పోలీస్ యంత్రాంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండో రోజు శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షిస్తూ.. వేట్లపాలెం బాణాసంచా పేలుడు ప్రమాదంపై కీలకంగా చర్చించారు. చర్చలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "బాణాసంచా తయారీ యూనిట్లపై గట్టిగానే వ్యవహరించండి. ఎక్స్‌ప్లోజివ్స్ ఎక్కడున్నా నిరంతరం తనిఖీలు చేస్తూ ఉండాలి. నిల్వలు, ప్రమాణాలు, నిబంధనల మేరకు ఉన్నాయో లేదో సీరియస్‌గా పరిశీలించాలి. క్షేత్రస్థాయిలో నిల్వలున్న చోట్ల తనిఖీ చేసి తక్షణ చర్యలు చేపట్టాలి. బాణాసంచా, ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్స్ ఇళ్లల్లో పెట్టినా.. పెద్దఎత్తున నిల్వ చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దు. బాణాసంచా తయారీ చేస్తున్న వారెవరైనా నిబంధనలు ఉల్లంఘించి నిల్వలు పెడితే.. వారిపట్ల కఠినంగా వ్యవహరించండి. స్టోరేజ్ పాయింట్స్‌తోపాటు ఇప్పటి వరకూ మంజూరు చేసిన లైసెన్సులను కూడా సమీక్షిస్తుండాలి. 15 రోజుల్లోగా ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్స్ నిల్వ చేసినచోట తనిఖీ చేసి చర్యలు తీసుకోండి. భవిష్యత్తులో సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలతో బాణాసంచా తయారు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలి. శివకాశీలో అంత పెద్దఎత్తున బాణాసంచా తయారీ జరుగుతున్నా.. ఎక్కువ ప్రమాదాలు జరగకపోవటానికి గల కారణాల్ని అధ్యయనం చేయాలి. రాష్ట్రంలో 95 బాణాసంచా యూనిట్‌లలో ఎలాంటి ఉల్లంఘనలు ఉన్నాయో తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.





# మారిటైం ఇన్నోవేషన్ గ్లోబల్ హబ్‌గా ఏపీ

- అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి గర్వకారణం
- దేశ సముద్ర సాంకేతికత, తీర భద్రత, బ్లూ ఎకానమీలో నూతన అధ్యాయం మొదలైంది
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది
- ఈ ప్రాజెక్ట్ ద్వారా మత్స్యకారుల ఉత్పాదకత పెరుగుతుంది
- ఎలాంటి అపోహలకు గురికావద్దు, మత్స్యకారులను చూసుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది
- నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

నెల్లూరు (చైతన్య రథం): మారిటైం ఇన్నోవేషన్, అటానమస్ సిస్టమ్స్ గ్లోబల్ హబ్‌గా ఏపీ రూపుదిద్దుకుంటుంది. అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి గర్వకారణం. దేశ సముద్ర సాంకేతికత, తీర భద్రత, బ్లూ ఎకానమీలో నూతన అధ్యాయం ప్రారంభమైందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "దేశంలోనే తొలి అటానమస్ మెరైన్ షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి గర్వకారణం. ఈరోజు ఇక్కడ జరుగుతున్న కార్యక్రమం కేవలం ఒక కొత్త పరిశ్రమ ప్రారంభం మాత్రమే కాదు. భారతదేశ సముద్ర సాంకేతికత, తీర భద్రత, బ్లూ ఎకానమీకి ఒక కొత్త అధ్యాయం ప్రారంభం. భారతదేశం ఒక సముద్ర దేశం. మన దేశానికి 7,500 కిలోమీటర్లకు పైగా తీరరేఖ ఉంది. ఏపీకి దేశంలో రెండో పొడవైన తీరరేఖ ఉంది. మనకు సముద్రం అంటే.. అదో జీవనోపాధి, వాణిజ్యం, సంస్కృతి, అవకాశాల కేంద్రం. మన తీరప్రాంత జిల్లాల్లో లక్షలాది కుటుంబాలు తమ జీవనోపాధి కోసం సముద్రంపై ఆధారపడుతున్నాయి. మన మత్స్యకారులు ప్రతిరోజు అనిశ్చితమైన సముద్రంలోకి వెళ్లి,తమ ప్రాణాలను పణంగా పెట్టి మనకు ఆహారం అందిస్తున్నారు. తీరప్రాంత ఆర్థిక వ్యవస్థను నిలబెడుతున్నారు. అందుకే తీరప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధి, సముద్ర భద్రత, మత్స్యకారుల కోసం సాంకేతికత మనకు అత్యంత ముఖ్యమైనవి. ఈ రోజు ప్రారంభమవుతున్న ప్రాజెక్ట్ వాటిని సాకారం చేస్తుంది" అని లోకేష్ పేర్కొన్నారు.

### 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేయడం జరిగింది. ఈ హార్బర్‌లో ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్‌లు, వేలం హాళ్లు, వలల మరమ్మతు యార్డ్‌లు, అంతర్గత రహదారులు, విద్యుత్, తాగునీటి సదుపాయంతో పాటు చేపల నిర్వహణ సదుపాయాలువంటి ఆధునిక మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హార్బర్



ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి. సుమారు 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపే సదుపాయం కల్పించాం. ప్రతి ఏడాది ఈ హార్బర్ ద్వారా 41 వేల టన్నుల చేపలు దిగుబడి జరుగుతోందని అంచనా. దీనివల్ల నెల్లూరు జిల్లాలో మత్స్య ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. అయితే ఇక్కడ భద్రత అనేది చాలా ముఖ్యం. తుఫానులు, తీవ్ర వాతావరణ పరిస్థితుల్లో మన మత్స్యకారులు సముద్రంలో భారీ ప్రమాదాలను ఎదుర్కొంటారు. అలాంటి సందర్భాల్లో ఈ హార్బర్ సేఫ్ షెల్టర్‌లా పనిచేస్తుంది. మత్స్యకారులు తమ కష్టంతో కొనుగోలు చేసిన పడవలు, ఇంజన్‌లు, వలలువంటి ఆస్తుల పరిరక్షణకు సహాయపడుతుంది. మత్స్యకార కుటుంబాలకు పడవ అంటే కేవలం పరికరం కాదు.. అది వారి జీవనోపాధి. ఆ జీవనోపాధిని కాపాడటం మన బాధ్యత" అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు

"జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పక్కనే భవిష్యత్ దిశగా అడుగువేసే మరో ప్రాజెక్ట్‌కు నేడు శంకుస్థాపన చేశాం. 29.58 ఎకరాల విస్తీర్ణంలో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్‌సంస్థ దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మిస్తోంది. ఈ కేంద్రంలో ఆధునిక సముద్ర సాంకేతికతలను రూపకల్పన చేసి తయారు చేస్తారు. మనుషుల్లేని సముద్ర ఉపరితల నౌకలు, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్, ఏఐ ఆధారిత సముద్ర పర్యవేక్షణ వ్యవస్థలు, నావిగేషన్ సాంకేతికతలను రూపొందించనున్నారు. ఇవి తీరప్రాంత పర్యవేక్షణ, పోర్ట్ భద్రత, విపత్తు నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణ, సముద్ర రక్షణ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. సముద్ర భద్రత ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. తీర పర్యవేక్షణ, సముద్ర భద్రతను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యం" అని లోకేష్ వివరించారు.

### మత్స్యకారుల ఉత్పాదకత పెరుగుతుంది

"ఇక్కడ అభివృద్ధి చేస్తున్న అటానమస్ మారిటైం సిస్టమ్స్.. మన జలాలను సంరక్షించడంతోపాటు పోర్టుల భద్రత, దేశాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతోపాటు ఈ సాంకేతికతలు మన మత్స్యకారులకు కూడా ఉపయోగపడతాయి. భవిష్యత్తులో ఇవి మత్స్యకారులకు రియల్ టైంలో వాతావరణ సమాచారం, చేపల గుర్తింపు, నేవిగేషన్ సహాయంవంటి సేవలను అందిస్తాయి. దీంతో సముద్రంలో భద్రత పెరుగుతుంది, ఇంధన వ్యయం తగ్గుతుంది, మత్స్యకారుల ఉత్పాదకత పెరుగుతుంది. సాంకేతికత రక్షణ కోసం మాత్రమే కాకుండా సాధారణ ప్రజల జీవితాలను మెరుగుపర్చడానికి కూడా దోహదపడాలి" అని లోకేష్ అన్నారు.

### మత్స్యకారులను చూసుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది

"మత్స్యకారులను చూసుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది. ఈ ప్రాజెక్ట్‌పట్ల మీకు ఎలాంటి అపోహలు అవసరం లేదు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అద్భుతమైన మారిటైం కంపెనీని తీసుకువచ్చాం. వీరు ఓవైపు డిఫెన్స్ పరికరాలు తయారుచేస్తూ.. మనకు కూడా అండగా నిలబడతారు. మన సంపద, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు సహకారం అందిస్తారని మత్స్యకార సోదరులకు హామీ ఇస్తున్నా. మత్స్యకార కుటుంబాల్లోని యువతలో అపార నైపుణ్యాలున్నాయి. ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంస్థను కోరుతున్నా" అన్నారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా బలం

"రాష్ట్రంలో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో మూడు బలమైన కారణాలున్నాయి. మొదటిది చంద్రబాబు బ్రాండ్. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ విశ్వసనీయత, దూరదృష్టి పరిశ్రమలతో దీర్ఘకాల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. రెండోది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఏపీలో పెట్టుబడి పెట్టాలని నిర్ణయించిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు. ప్రభుత్వ ప్రాజెక్ట్ అవుతుంది. త్వరితగతిన పెట్టుబడి సాకారం అయ్యేలా చూస్తాం. మూడో కారణం.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండటంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా, సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. నమో అంటే నాయుడుజీ, మోదీజీ కలయిక" అన్నారు.

### మారిటైం ఇన్నోవేషన్, అటానమస్ సిస్టమ్స్ గ్లోబల్ హబ్‌గా ఏపీ

"సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు భారత్ బయోటెక్ కీలక పెట్టుబడిదారుగా మద్దతిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇంజనీర్లు, సముద్ర సాంకేతిక నిపుణులు, రోబోటిక్స్ నిపుణులు, యువ ఆవిష్కర్తలకు అధిక నైపుణ్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. సముద్ర సాంకేతికతలో పరిశోధన, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం ఇస్తుంది. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ఈ ప్రాంతాన్ని మత్సరంగం, సముద్ర సాంకేతికతకు ప్రధాన కేంద్రంగా మార్చబోతున్నాయి. తీర భద్రతను బలోపేతం చేస్తుంది. మత్స్యకారుల జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను మారిటైం ఇన్నోవేషన్, అటానమస్ సిస్టమ్స్ గ్లోబల్ హబ్‌గా నిలుపుతుంది. ఈరోజు జరిగిన శంకుస్థాపన కేవలం ఒక నిర్మాణానికి ప్రారంభం మాత్రమే కాదు.. నూతన వ్యవస్థకు ఆరంభం. ఈ ప్రాజెక్ట్‌ను సాకారం చేసిన సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్, భారత్ బయోటెక్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డ్, ఇతర భాగస్వాములకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. ఈ ప్రాజెక్ట్ గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. ఏ అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో ఉంటా"నని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమానికి తరలివచ్చిన స్థానిక మత్స్యకారులను ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు.

కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, ఎన్.విజయశ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బల్లి కల్యాణ చక్రవర్తి, సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్, సీహెచ్ ఆర్వో సన్యుక్తా సింగ్, ఆర్కేపీ సింగ్, ఏపీ మారిటైం బోర్డు సీఈవో అభిషేక్ కుమార్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో డెవలప్ మెంట్ సెంటర్, జీసీసీ ఏర్పాటుచేయండి

## క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్‌తో మంత్రి లోకేష్ భేటీ










విశాఖపట్నం (చైతన్య రథం): క్యాప్ జెమిని సీఈవో ఐమాన్ ఇజ్జత్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై సాగిన కీలక సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో విశాఖపట్నం ఐటీ, డేటా సెంటర్ హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.

దేశంలోనే అతిపెద్దదైన గూగుల్ డేటా సెంటర్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే కాగ్నిజెంట్, టీసీఎస్‌లాంటి సంస్థలు విశాఖలో కాలుమోపాయి. మరో మూడునెలల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంకానుంది. దేశంలో మరే ప్రాంతంలోనిలేని ఐటీ ఎకో సిస్టమ్ విశాఖపట్నానికి మాత్రమే సొంతం. అన్ని అనుకూలతలున్న విశాఖలో 20వేల ఉద్యోగాలు కల్పించే సామర్థ్యంగల ఐటీ డెవలప్ సెంటర్, జీసీసీ, క్లౌడ్ సర్వీసెస్, బీపీఎం వర్టికల్స్ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయండి. ఏపీలో ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్స్ (ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అభివృద్ధి, డిజిటల్ టాలెంట్ పైప్‌లైన్) ఏర్పాటుకు ఏపీ విశ్వవిద్యాలయాలతో కలిసి కోడెవలప్‌మెంట్ పార్టనర్‌గా వ్యవహరించండి. క్యాప్ జెమినీ డెడికేటెడ్ క్వాంటం వర్టికల్‌ను స్థాపించడమేగాక ఆప్టిమైజేషన్, ఫైనాన్సియల్ సర్వీసెస్, సస్టయినబిలిటీవంటి రంగాల్లో ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ సేవల అభివృద్ధికి ప్రపంచస్థాయి సాంకేతిక భాగస్వాములతో కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరించండి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్ స్పందిస్తూ... "1967లో పారిస్ కేంద్రంగా ఏర్పాటైన తమ సంస్థలో ప్రపంచవ్యాప్తంగా 3.4 లక్షలమంది ఉద్యోగులు పనిచేస్తుండగా, అందులో 2లక్షల మంది వరకు ఒక్క భారత్‌లోనే ఉన్నారు. స్ట్రాటజీ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్, డేటా అండ్ ఏఐ, డిజిటల్ ఇంజనీరింగ్, ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్స్, మేనేజ్డ్ సర్వీసెస్, సైబర్ సెక్యూరిటీలో కోర్ వర్టికల్స్ సేవలు అందిస్తున్నాం. భారత్‌లోని హైదరాబాద్, చెన్నై, ముంబయి, పూనే, నోయిడా, కోల్‌కతా, గురుగావ్, భువనేశ్వర్ సహా 13నగరాల నుంచి తమ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఐమాన్ ఇజ్జత్ చెప్పారు. సమావేశంలో క్యాప్ జెమినీ ఇండియా సీఈవో సంజయ్‌చాకే, డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సీఈవో కేశవ్ మురుగేష్ పాల్గొన్నారు.







### మంత్రి లోకేష్

# 83వ ప్రజాదర్బార్

### విశాఖలో వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరణ

### పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ






విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ 83వ ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు.వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు,పార్టీ కార్యకర్తలనుంచి వినతులు స్వీకరించారు. పలుసమస్యల పరిష్కారానికి అప్పటి కప్పుడే అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అన్ని విధాల అండగా ఉంటామని ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.







చైతన్యరథం






# అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు లోకేష్ శంకుస్థాపన

- **దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌ను అభివృద్ధి చేస్తున్న సాగర్ డిఫెన్స్**
- **మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి, వెయ్యిమందికిపైగా ఉద్యోగాల కల్పన**

కావలి (చైతన్య రథం): దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంతోపాటు దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగు పడింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్‌యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయనుంది. ముందుగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు సంస్థ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాగర్ డిఫెన్స్ పరిశ్రమకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ప్రాజెక్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటానమస్



మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు సాగర్ డిఫెన్స్ సంస్థ మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా వెయ్యి మందికి పైగా ఉద్యోగాల కల్పన జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం జువ్వలదిన్నె పిషింగ్ హార్బర్‌వద్ద మొదటి దశ కింద 29.58ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉంది. 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్ట్ మొత్తం 200ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధిరంగాల్లో యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్ట్ బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్‌ను బలోపేతం చేయడంతోపాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలపనుంది.

అంతకుముందు నెల్లూరు జిల్లాకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు బోగోలు మండలం కప్పరాల తిప్ప వద్ద ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతిరెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యం లో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, ఎన్.విజయశ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బల్లి కల్యాణ చక్రవర్తి, సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్, సీహెచ్ ఆర్వో సన్యుక్తా సింగ్, ఆర్కేపీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.













చైతన్యరథం

# అభిమాన నీరాజనం











# రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసేలా జగన్ వైఖరి



- అబద్దాలు ఎన్నిసార్లు చెప్పినా నిజం కావు
- అసెంబ్లీకి వచ్చి మాట్లాడి ఉంటే బాగుండేది
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం జగన్‌రెడ్డిపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో చెప్పిన అబద్దాలనే జగన్ మళ్లీ ప్రెస్‌మీట్‌లో చెప్పారని.. అబ్బదాన్ని ఎన్నిసార్లు చెప్పినా అది నిజం కాదని విమర్శించారు. బాబాయి హత్య కేసులో 'నారాసుర రక్త చరిత్ర' అని మా నాయ కుడిపై నెట్టే ప్రయత్నం చేశారు. సొంత చెల్లిని కూడా నిందితు రాలిని చేయాలని చూశారని ఆరోపించారు. వైకాపా హయాలంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని కాగ్ స్పష్టం చేసింది. ఇప్పటికైనా 'కాగ్' రిపోర్ట్‌ను చదువుకోవడం మంచిదని మంత్రి అన్నారు. పయ్యావుల మాట్లాడుతూ 'నేను ప్రజల కష్టాలు, కన్నీళ్లు, భాధల మద్య తిరిగిన వాడిని, ఎక్కడా తప్పు జరగకుండా చూస్తా. మా ప్రభుత్వం రూ.1.05 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసింది. రూ.3.5 లక్షల కోట్లు అప్పు చేశామని జగన్ అబద్ధాలు చెబుతు న్నారు. అప్పులు ఇవ్వొద్దని వందకు పైగా సంస్థలకు లేఖలు రాశారని రాశారు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసేలా జగన్ ప్రవర్తి స్తున్నారు. మీలా బుకాయింపు రాజకీయాలు మేము చేయలేదు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై వైకాపా ఎంపీ గురుమూర్తి కోర్టుకెక్కి తిట్లు తిన్నారు. వారసత్వంగా వచ్చిన అప్పులు రూ.9 లక్షల కోట్ల పైమాటే, సొంత పేపర్‌లో ఓ స్టేట్మెంట్ ఇప్పించి అవే తీసుకువచ్చి బోత్సా సత్యనారాయణతో మండలిలో చెప్పించారు. 21,600 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ పెరిగిపోయింది అని జగన్ చెప్పారు. నాడు రెండు నెలలు పద్దులు మీ వద్దే ఉన్నాయి.. రెండు నెలల్లోనే 60 వేల కోట్లలో 30 వేల కోట్లు డెఫిసిట్ చూపిన ఘనత మీదని విమర్శించారు. నెట్ బారోయింగ్‌ను కూటమి ప్రభుత్వం ఎక్కడ అధిగమించలేదన్నారు. జగన్ మూడు గంటల ప్రెస్ మీట్ బదులు అసెంబ్లీకి వచ్చి మాట్లాడి ఉంటే బాగుండేదని' వ్యాఖ్యానించారు.

## ఇనాం సాగు చేస్తున్న రైతులకు లబ్ధి

- అన్నదాత సుఖీభవ వర్తింపు
- విజయనగరం జిల్లాలోని వారికి మేలు
- రైతన్నకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి(చైతన్యరథం): అన్నదాతా సుఖీభవ అంటూ ప్రతీ రైతన్న శ్రేయస్సు కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ కలిపి ఏడాదికి ఒక్కో రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అంది స్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. నేటికి రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం 6, 309.44 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు మరో విడత శుక్రవారం రైతుల ఖాతాలో మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనుందని పేర్కొన్నారు. అలాగే విజయనగరం జిల్లాలోని నాలుగు మండలాల్లో మొత్తం 586 మంది రైతులు, సుమారు 323.13 ఎకరాల సర్వే పూర్తి కాని, ఇనాం భూములను సాగు చేస్తున్నట్లు గుర్తించి వారికి కూడా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. జామి మండలం తాండ్రంగి గ్రామంలోని 37 మంది రైతులు సాగు చేస్తున్న 27.1 ఎకరాలు, గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామంలో 61 మంది రైతులు సాగు చేస్తున్న 50.19 ఎకరాలు, సంతకవిటి మండలంలోని యం.యస్.ఆర్. పురంలో 172 మంది రైతులు సాగు చేస్తున్న 141.32 ఎకరాలు, గొల్లలవలస గ్రామంలో 303 మంది రైతులు, సాగు చేస్తున్న 99.65 ఎకరాలు, దత్తిరాజేరు మండలం భూపాలరాజపురం గ్రామంలో 13 మంది రైతులు సాగు చేస్తున్న 4.87 ఎకరాలకు సంబంధించిన భూములకు సైతం పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఇది రైతన్నలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని మంత్రి స్పష్టం చేశారు.

## విశాఖలో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్

- రూ.100 కోట్లతో ఏర్పాటుకు సిద్ధం
- మెసర్స్ మోడర్న్ మస్తీతో ఎంవోయూ
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంత ర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరో కీలక అడుగు వేసింది. విశాఖపట్నంలో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్ అభివృద్ధి కోసం మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్‌తో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో-2026 వేదికగా పర్యా టక శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్, రిసార్ట్ విస్తరించి ఉండేలా ప్రణాళికలు రచించామన్నారు. ఇందులో 100 గదుల సామర్థ్యం కలిగిన విలాసవంతమైన రిసార్ట్ ఉంటుందని, సుమారు 300 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. "మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రధాన కేంద్రంగా 2017లో ప్రారం భమైన మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ వినోద రంగంలో దాదాపు తొమ్మిదేళ్ల అనుభవం కలిగి ఉంది. మోడర్న్ గ్రూప్ ఆధ్వ ర్యంలో వీరు 'మస్తీ ల్యాండ్' బ్రాండ్‌తో అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్లు, రెస్టారెంట్లు మరియు రిసార్టులను నిర్వహిస్తు న్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఈ రంగంలో 40 ఏళ్లకు పైగా విశేష అనుభవం ఉందని వివరించారు. కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యా టక విధానం 2024--2029' ప్రకారం ఈ ప్రాజెక్టుకు పర్యాటక శాఖ అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయనుంద న్నారు. ఈ విధానం కింద 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక టారిఫ్‌ల ప్రకారం విద్యుత్ సరఫరా, 100 శాతం నెట్ ఎస్జిఎస్టి రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

## రాష్ట్రంలో శరవేగంగా గృహనిర్మాణం

**కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలి: ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**

అమరావతి(చైతన్యరథం): కలెక్టర్ల సమావేశంలో రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అజయ్ జైన్ ప్రజంటేషన్ ఇచారు. పీఎంఏవై తదితర పథ కాల కింద 2015-16 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 17,94, 996 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పనుల్లో వేగం పెంచామని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఏకంగా 5,39,841 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. 2024 జూన్ 1 నుంచి ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం కోసం ఏకంగా రూ.19,512.28 కోట్లు ఖర్చు చేశామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మరో 5,27,479 ఇళ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని వివరించారు. రానున్న ఉగాది నాటికి పెట్టుకున్న స్పష్టమైన లక్ష్యాలను వివరించారు. వంద శాతం ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని అధికా రులను కోరారు. ఇందులో భాగంగా మార్చి 2026 నాటికి 2.50 లక్షల ఇళ్లు, జూన్ నాటికి 2.70 లక్షల ఇళ్లు, సెప్టెంబర్ నాటికి మరో 1.62 లక్షల ఇళ్లను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. చిత్తూరు, అనకాపల్లి, నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలు మరింత దృష్టి సారించాలని సూచించారు. మం జూరైన లబ్ధిదారుల జాబితాలను కచ్చితంగా 'స్వర్ణ గ్రామం', 'స్వర్ణ వార్డు' సచివాలయాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. పీఎంఏవై 1.0 కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలన్నారు. కలెక్టర్లు ప్రతి 15 రోజులకోసారి తప్పనిసరిగా ఇళ్ల నిర్మాణాలను స్వయంగా పరిశీలించాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సమన్వయం చేసు కుంటూ లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎక్కడైనా ఏఈ పోస్టులు ఖాళీగా ఉంటే, ఆ బాధ్యతలను ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు అప్పగించి పనులు వేగవంతం చేయాలని ఆయన కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## మైనింగ్ విభాగంలో 15.74 శాతం వృద్ధి

- ఆదాయంలో 27 శాతం పెరుగుదల
- ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా

అమరావతి(చైతన్యరథం): కలెక్టర్ల సదస్సులో గనుల శాఖలో వస్తున్న ఆదాయం, వృద్ధి రేటును ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ప్రజెంటేషన్ ఇచ్చారు. మైనింగ్ సెక్టార్ జీవీఏలో ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 15.74 శాతం వృద్ధి నమోదైందని సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది ఇది రూ. 29,344 కోట్లు ఉండగా, ఇప్పుడు రూ.33,956 కోట్లకు చేరు కుందన్నారు. ఈ ఏడాదికి గనుల శాఖ (మేజర్, మైనర్ మినరల్స్) ద్వారా రూ.3,320 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టు కోగా, ఫిబ్రవరి నెలాఖరు నాటికి రూ.2,654 కోట్లు (92 శాతం) సాధించామని, గతేడాదితో పోలిస్తే ఈ ఆదాయంలో 27 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. అలాగే డీఎంఎఫ్, మెరిట్, సెక్యూరిటీ డిపాజిట్ల పద్దులన్నింటినీ కలుపుకుంటే మొత్తం రూ. 4,000 కోట్ల భారీ లక్ష్యానికి గాను ఇప్పటికే రూ. 3,331 కోట్లు (96 శాతం) వసూలు చేశామని వివరించారు. జిల్లాల వారీగా ఆదాయ వృద్ధి, ఎన్ఓసీల జారీలో ఉన్న పెండింగ్ ఫైళ్లపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించామన్నారు. 80 శాతానికన్నా తక్కువ ఆదా యం సాధించిన గుంటూరు (61%), వైఎస్సార్ కడప (64%), అన్నమయ్య (69%), చిత్తూరు (69%), నంద్యాల (73%), పల్నాడు (74%) జిల్లాల కలెక్టర్లు మైనింగ్ ఆదాయంపై మరింత ఫోకస్ చేయాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ మినరల్ పాలసీ-2025 కింద భవన నిర్మాణ సామగ్రి, గ్రానైట్ లీజుల కోసం వచ్చిన దరఖాస్తుల్లో ఎన్ఓసీల మంజూరు బాగా ఆలస్యం అవుతోందని జాప్యం లేకుండా చూడాలని చెప్పారు.మొత్తం 1,788 దరఖాస్తులు రాగా 1,125 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సగటున 180 రోజుల పాటు ఫైళ్లు ఆగిపోతున్నాయని వాస్తవ గణాంకాలను చూపించారు. కలెక్టర్లు ప్రతి 15 రోజుల కోసారి సమీక్షించి 21 రోజుల్లోగా ఎన్ఓసీలు మంజూరు చేయా లని, కనీసం 50 శాతం దరఖాస్తులు క్లియర్ చేసినా 3 నెలల్లో రూ.100 కోట్ల ప్రీమియం వస్తుందని వివరించారు. నిర్దేశిత గడువులోగా ఇవ్వకపోతే 'డీమ్డ్ ఎన్ఓసీ' మంజూరయ్యే విధానాన్ని కూడా తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలోనే 10 మేజర్ మినరల్ బ్లాకులను విజయ వంతంగా వేలం వేశామని, ఈ నెలాఖరుకు దీన్ని 20కి చేర్చు తామని చెప్పారు. బ్లాకుల వేలంలో దేశంలోనే ఏపీ టాప్-4లో ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణకు సునీల్‌నాయక్ గైర్హాజరు

విజయవాడ(చైతన్యరథం): ఏపీ ఉపసభాపతి రఘురా మకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి సునీల్‌నాయక్ నేటి విచారణకు హాజరు కాలేదు. ఈ నెల 9 వరకు విచారణకు హాజరు కావాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, విచారణ అధికారి విజ్ఞప్తి మేరకు ఈనెల 12 వరకు విచారణకు హాజరవ్వాలని స్పష్టం చేసింది. విచారణకు ఈరోజు చివరిదైనప్పటికీ సునీల్ నాయక్ హాజరు కాకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు సునీల్ నాయక్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ అర్హత పిటిషన్ నేడు హైకోర్టులో విచారణకు రానుంది.

# ఏపీ జెన్కో చారిత్రాత్మక రికార్డు

- **6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**
- **సీఎం చంద్రబాబు సూచనలతోనే సాధ్యం**
- **అన్ని రంగాలకు నిరంతరాయ విద్యుత్తే లక్ష్యం**
- **వేసవి అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండాలి**
- **కృషి చేసిన సిబ్బందికి, యంత్రాంగానికి అభినందనలు**
- **విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర విద్యుత్ చరిత్రలో మొదటి సారి ఏపీ జెన్కో 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో లైఫ్ టైం రికార్డు సాధించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (జెన్కో)ను స్థాపించిన దగ్గర నుంచి ఇప్పటివరకు ఎప్పుడూ నమోదు కాని విధంగా 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, 5730 మెగావాట్ల ఎక్స్-బస్ ఉత్పత్తి సాధించింది. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబా బు సూచనలతో పాటు జెన్కో సిబ్బంది ప్రత్యేక కృషి ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. జెన్కో సాధించిన అసాధారణ విజయం సందర్భంగా జెన్కో అధికారులతో గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సచివాలయం నుంచే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జెన్కో అధికారులను అభినందించారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫ రానే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. జెన్కో సాధించిన రికార్డు ఉత్పత్తిలో పాలుపంచుకున్న సిబ్బంది అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే వేసవిలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ముఖ్యం గా ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సంస్థలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గృహ, పారిశ్రామిక, వ్యాపార వినియోగదారులకు నిరంత రాయంగా విద్యుత్ అందించే లక్ష్యంతో దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్‌ను కూడా విజయ వంతంగా తీర్చడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సానుకూల సంకేతమని తెలిపారు. ముఖ్యంగా రాబోయే వేసవి నెలల్లో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయా లకు అవకాశం లేకుండా చూడాలన్నారు.

**మౌలికవసతుల బలోపేతంతో భారం తగ్గింపు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీ జెన్కో ను సర్వనాశనం చేశారని తెలిపారు. ప్రైవేట్ సంస్థల నుంచి అధిక ధరలకు అత్యధికంగా విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారాన్ని మోపారని విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీ లను పెంచి సామాన్య ప్రజలపై భారం వేశారన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వినియోగదారులపై భారం తగ్గించేందుకు అనేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడాలేని విధంగా 13 పైసల ట్రూ డౌన్‌ను ఇప్పటికే అమలు చేసి కొత్త చరిత్ర సృష్టించిందని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్య దర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జెన్కో ఎండీ పి.పుల్లారెడ్డి, ఏపీ జెన్కో, ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అభినందనీయం

**మంత్రి మండిపల్లిని కలిసిన కార్పొరేషన్ చైర్మన్**



తాడేపల్లి(చైతన్యరథం): దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నందుకు మంత్రి మండిపల్లికి దివ్యాంగుల సంక్షేమ శాఖ అభినందనలు తెలిపింది. దివ్యాంగులు, వయో వృద్ధుల సహాయ కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి గురువారం క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 18 నుంచి దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో అందిస్తున్న సేవలపై మంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలు అభినందనీయమని కొనియాడారు.

## ఏపీలో విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక పథకం

- **మహిళా సంక్షేమం కోసం అమలు**
- **లోక్‌సభలో కేంద్రమంత్రిత్వ శాఖ జవాబు**



చిత్తూరు(చైతన్యరథం): రాష్ట్రంలో విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ గత ఐదేళ్లలో మహిళల కోసం అమలు చేస్తున్న విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక పథకం వివరాలు తెలపాలని లోక్‌సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కోరారు. తక్షణం స్పందిం చిన కేంద్ర విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ లిఖితపూర్వ కంగా సమాధానమిచ్చింది.

కేంద్ర విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ, భూ విజ్ఞాన శాస్త్రాల సహాయ మంత్రి జితేంద్ర సింగ్ జవాబు ఇస్తూ భారత ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కింద మహిళల కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి జీవనోపాధి మెరుగుదల, శ్రమ తగ్గింపు, జీవన ప్రమాణాలకు లోబడి నాణ్యతను మెరుగుపరచడం కోసం సాంకేతి క పరిజ్ఞానాల అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం మహిళలకు, ముఖ్యంగా గ్రామీణ, వనరుల-పేద ప్రాంతాల్లో ఈ సాంకేతికతలను సద్వినియోగం చేసుకునేందుకు, బదిలీ చేయడానికి ఫీల్డ్-లెవల్ డెమోనిస్ట్రేషన్, శిక్షణా కేంద్రాలను ప్రోత్సహించడానికి మహిళా టెక్నాలజీ పార్కుల స్థాపనకు కూడా మద్దతు ఇస్తోందని వివరించారు. గత ఐదు సంవత్సరాలలో దేశంలో మొత్తం 43 ప్రాజెక్టులు మంజూరు చేసినట్టు చెప్పారు.

**రాష్ట్రంలో క్రీడా ప్రాజెక్టులకు ప్రతిపాదనలు**

## రెండోరోజు శాప్‌చైర్మన్ ఢిల్లీ పర్యటన

**కేంద్ర క్రీడా శాఖ మంత్రితో భేటీ - నిధులు మంజూరు చేయాలని వినతి**



ఢిల్లీ: శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం రెండోరోజూ ఢిల్లీలో పర్యటించారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి మనసుఖ్ మాండవ్య, కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, అమలాపురం ఎంపీ హరీష్ బాలయో గిలను కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న క్రీడల అభివృధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఖేల్లో ఇండియా ఇన్‌ఫ్రా కింద పలు క్రీడా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని రామ్మోహన్ నాయుడు, రవినాయుడు కోరారు. అమలాపురం, ఏలూరు, తిరుపతి, విశాఖపట్నం, కుప్పం, కర్నూలు, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాల్లో ప్రాజెక్టులకు ప్రతిపాదన లు ఇచ్చారు. మొత్తం 53 ప్రాజెక్టులకు రూ.1106 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని 28 జిల్లాల్లో ఆర్చరీ రేంజ్‌లు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. మచిలీపట్నం, తిరుపతి, విశాఖపట్నం వద్ద ఋషికొండ బీచ్, సూర్యలంక బీచ్ లలో వాటర్ స్పోర్ట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖపట్నంలో స్టేట్ లెవల్ పారా స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ ప్రతిపాదనలకు మంత్రి మనసుఖ్ మాండవ్య సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో శాప్ ఎండీ భరణి పాల్గొన్నారు.

## మారిటైమ్ షిప్ యార్డు గర్వకారణం

**- లోకేష్‌కు మంత్రి నారాయణ అభినందనలు**




అమరావతి (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్ బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం రాష్ట్రానికి గర్వకారణమని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ప్రపంచం లోనే మొదటి కేంద్రంగా రూపు దిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్ట్ భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇది సముద్ర సాంకేతి కతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని అన్నారు. తీర ప్రాంత పర్యవేక్షణ, భద్రత, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెకు తీసుకురావటంలో కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు.

## తిరుపతి జిల్లాకు 350 ఎలక్ట్రిక్ బస్సులు

**- తొలివిడతగా మంగళం డిపోకు 50 రాక**

**- కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా కేటాయింపు**

తిరుపతి (చైతన్యరథం): కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 350 ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటా యించాయి. మంగళం 1, 2 డిపోలుగా విభజించి 50 చొప్పున బస్సుల నిర్వహణ బాధ్యతలను వేర్వేరు ప్రైవేట్ సంస్థలకు అప్ప గించనున్నారు. తొలివిడతగా నాలుగు నెలల్లో 50 దాకా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. వీటికి పినాకిల్ ఈ-మొబిలిటీ సంస్థ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. తాజాగా మంగళం డిపోకే మరో 50 బస్సులు కేటాయించడంతో ఆ డిపో పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్‌గా మారనుంది. దాంతో బస్సుల కొనుగోలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు నిధుల కేటాయింపుల్లో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరిస్తాయి. ఈ క్రమంలో మంగళం డిపో నిర్వహణ బాధ్యతల నుంచి ఆర్టీసీ పూర్తిగా విరమించుకున్నట్లే. కాగా మంగళం డిపోలో ఎలక్ట్రిక్ బస్సు రీచార్జింగ్ స్టేషన్ కోసం రూ.7.6 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఎస్పీడీసీఎల్ సంస్థ అండర్ కేబుల్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులను మొదలు పెట్టనుంది. అదే విధంగా ప్రాంగణంలో సివిల్‌వర్కు, చార్జింగ్ మిషన్‌ల అమరిక వంటి మౌలిక వసతులకు రూ.6.3 కోట్లు కేటాయించారు. పనుల టెండర్ ప్రక్రియ ఈ నెల్లోనే పూర్తికానుం ది. రెండో విడతలో తిరుమల డిపోకు 100, శ్రీకాళహస్తి డిపోకు 100, పుత్తూరు డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. దాంతో తిరుమలకు పూర్తిస్థాయిలో ఈవీ బస్సులే నడవనున్నాయి.



# జగన్ రెడ్డివి 'తాడేపల్లి ప్యాలెస్' కట్టుకథలు

**సొంత మీడియాలో అబద్ధాల ప్రచారం - మాజీ ముఖ్యమంత్రిపై విరుచుకుపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగబద్ధమైన అసెంబ్లీ వేదికను వదిలేసి తన సొంత మీడియా వేదికగా జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గురువారం అమరావతిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### అసెంబ్లీకి రాకుండా పొలిటికల్ డ్రామాలు

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిన బాధ్యతను విస్మరించి సాక్షి పత్రిక రాసిచ్చిన స్క్రిప్టును జగన్ చదువుతున్నారని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. "టీమ్-11 బ్యాచ్‌తో అసెంబ్లీకి వచ్చి కేవలం గవర్నర్ ప్రసంగం వరకు ఉండి వెళ్లిపోవడం ప్రజలను మోసం చేయడమే. జగన్ రెడ్డికి ప్రజాస్వామ్య విలువలపై గౌరవం లేదు" అని మండిపడ్డారు. తాడేపల్లి నుంచి ఆదేశాలు ఇస్తూ శాసనమండలిలో తమ ఎమ్మెల్సీల ద్వారా సభకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. కాగ్ నివేదికను కూడా జగన్ తన స్వార్థం కోసం వక్రీకరిస్తున్నారని విమర్శించారు. తాడేపల్లిలో తయారైన తప్పుడు గణాంకాలను అధికారిక డేటాగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పు దాదాపు రూ.9.74 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 21,980 కోట్ల ఎరియర్స్, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ. 1.13లక్షల కోట్ల పెండింగు బిల్లులను జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఏప్రిల్, మే నెలల్లోనే (వైసీపీ హయాంలో) రూ. 27,205 కోట్ల మేర అప్పులు చేశారని గుర్తు చేశారు.

### సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దెబ్బతీశారు

సంక్షేమం పేరు చెప్పి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ ఛిన్నాభిన్నం చేశారని శ్రీనివాసరావు ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్లు కూడా వేయలేని దుస్థితికి తీసుకువచ్చారని, అబ్కారీ విధానం ద్వారా నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడా రని విమర్శించారు. "దోచుకో.. పంచుకో.. తినుకో" అన్న చందంగా గత ఐదేళ్ల పాలన సాగిందని ఎద్దేవా చేశారు.

### మహిళల భద్రత-అంగన్వాడీల సంక్షేమం

మహిళల భద్రత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను రోడ్ల మీదకు లాగించిన చరిత్ర జగన్‌ది అని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వారి 10 డిమాండ్లలో తొమ్మిదింటిని ఇప్పటికే పరిష్కరించిందని చెప్పారు. ఐదువేల మంది కొత్త అంగన్వాడీ అసిస్టెంట్ల నియామకం, 5జీ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ వంటి చర్యలు చేపట్టామన్నారు.

### చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి బాట

గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేవలం 22 నెలల్లోనే రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారని శ్రీనివాసరావు కొనియాడారు. రాష్ట్రంపై నమ్మకంతో మళ్లీ పెట్టుబడులు వస్తున్నాయి. గతంలో వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి వస్తున్నాయి. జగన్ రెడ్డి ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు" అని తేల్చి చెప్పారు.

# జంకులేని జన వంచన జగన్‌ది!

అబద్ధాలను నిజాలుగా మార్చే ప్రెస్‌మీట్‌ల కంటే, వాస్తవాలను అంగీకరించి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించడం జగన్‌రెడ్డికే శ్రేయస్కరం..తన హయాంలో ఆర్థిక నిర్వహణ భేష్ అని, సంక్షేమ పథకాల అమలు సూపర్ అని, రెండు గంటలకు పైగా సాగిన మీడియా సమావేశంలో గొప్పలు చెప్పారు. మరి అంత గొప్పగా, అద్భుతంగా పాలన చేస్తే ప్రజలు ఎందుకు అంత దారుణంగా ఓడించారో జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. గత ఐదేళ్ల కాలంలో ఒక్క మీడియా సమావేశంలో మాట్లాడని జగన్ అధికారం పోయాక తనకు నచ్చిన మీడియా ముందు గంటల తరబడి అబద్ధాలు చెప్పి ప్రజలను వంచిస్తున్నారు. ఆయన చెప్పే అబద్ధాలు అన్నీ అధికారం కోసమే తప్ప..ప్రజల కోసం మాత్రం కాదు..ప్రజలు అబద్ధాలు నమ్మి ఒకసారి ఇచ్చిన అధికార పీఠం రాష్ట్రాన్ని నాశనం చేసి 20 ఏళ్లు వెనక్కి నెట్టింది. అయన పాలన లో అవినీతి, అరాచకం, వ్యవస్థీకృత నేరాలు, క్షీణించిన శాంతి భద్రతలతో రాష్ట్రం అల్లకల్లోలం అయింది..జగన్ పాలనలో (2019-24) మధ్య అభివృద్ధి సున్నా. అప్పులు, పేదరికం, అసమానతలు పెరగడం, శాంతి భద్రతల వైఫల్యంతో ఆయన ఒక విఫల పాలకుడుగా మిగిలిపోయారు .ఆంధ్రప్రదేశ్‌ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన ఘనుడు. ఏపీని అన్ని రంగాల్లో కటిక చీకట్లలోకి నెట్టిన చరిత్ర ఆయనదే.. జనాన్ని పీడించి జనం చేతిలో చావు దెబ్బతిన్న తరువాత కూడా ఆయనలో మార్పు రావడం లేదు..తన పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో ప్రజలు చూశారు. పారదర్శకత లేకుండా అప్పులు తెచ్చింది, నవరత్నాలు అంటూ నవమోసాలు చేసింది, బటన్ నొక్కడం, నొక్కిన డబ్బులు మళ్లీ వెనక్కి తీసుకున్నది ఎవరో ప్రజలకు తెలుసు. జూన్ 2024 నాటికి రాష్ట్రంపై ఉన్న మొత్తం అప్పులు రూ.9.74 లక్షల కోట్లు అని కూటమి ప్రభుత్వం ఆధారాలతో వెల్లడించింది. గత ఐదేళ్లలో జీఎస్‌డీపీ వృద్ధి రేటు కుంటుపడటం వల్ల రాష్ట్రం సుమారు రూ 7 లక్షల కోట్ల ఆదాయాన్ని కోల్పోయిందని ఆర్థిక నిపుణులు వెల్లడించారు.

రాజకీయాల్లో ఓటమి ఎదురైనప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవడం విజ్ఞుల లక్షణం. కానీ జగన్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ చూస్తుంటే పాత అబద్ధాలనే కొత్త సీసాలో పోసి ప్రజలకు అందించే ప్రయత్నం చేశారు. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన కాగ్ నివేదిక తన అప్పులకు, అవినీతికి క్లీన్‌చిట్ ఇచ్చినట్లు చిత్రీకరిం చుకోవడం ఆయన మేధస్సుకే చెల్లింది. జగన్‌రెడ్డి తాను చేసిన అప్పులు తక్కువని కాగ్ చెప్పిందని మరొక అర్థ సత్యాన్ని వల్లె వేశారు. జగన్ హయాంలో రాష్ట్ర బడ్జెట్‌లో చూపించకుండా, వివిధ కార్పొరేషన్ల ద్వారా చేసిన లక్షల కోట్ల అప్పులను కాగ్ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చాయని హెచ్చరించిన విషయాన్ని జగన్‌రెడ్డి ఎందుకు దాట వేశారు? మూలధన వ్యయం శూన్యం అని గత ఐదేళ్లలో రోడ్లు, సాగునీటి ప్రాజెక్టుల వంటి శాశ్వత ఆస్తుల కల్పనపై పెట్టిన ఖర్చు దేశంలోనే అతి తక్కువ అని కాగ్ గణాంకాలు తేల్చాయి. మరి మీరు తెచ్చిన లక్షల కోట్ల అప్పులు ఎటు వెళ్లాయి? అభివృద్ధి జరగనప్పుడు ఆ నిధులన్నీ కేవలం ఎన్నికల రాజకీయాలకే వాడా రా? కాగ్ తన నివేదికల్లో గత ప్రభుత్వం బడ్జెట్‌తో సంబంధం లేకుండా కార్పొరేషన్ల ద్వారా చేసిన భారీ అప్పులను పదేపదే తప్పు బట్టింది. వాటిని దాచిపెట్టి.. కేవలం అధికారిక అప్పులనే చూపి స్తూ మేము తక్కువ అప్పులు చేశాం అని చెప్పడం ప్రజలను మోసం చేయడమే. రాష్ట్ర ఆదాయంలో సగానికి పైగా కేవలం వడ్డీలు కట్టడానికే సరిపోతోందని కాగ్ హెచ్చరించిన విషయాన్ని జగన్‌రెడ్డి మర్చిపోయారా? మేము బటన్ నొక్కి వేల కోట్లు ఇచ్చాం, కాగ్ కూడా మెచ్చుకుంది అనే ధోరణిలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థలకు పంచాయతీలకు రావాల్సిన నిధుల ను, ఇతర కేంద్ర పథకాల నిధులను దారి మళ్లించి సంక్షేమ పథ కాలకు వాడుకున్న తీరును కాగ్ తీవ్రంగా అక్షింతలు వేసింది మర్చి పోయారా? ఇది రాజ్యాంగ విరుద్ధమని కాగ్ మొత్తుకున్నా అదే కాగ్ తమను సమర్థించిందని జగన్ చెప్పడం హాస్యాస్పదం కాదా? రాజకీయాల్లో అబద్ధాన్ని నిజం చేయడం ఒక ఎత్తు అయి తే, ఏకంగా రాజ్యాంగబద్ధ సంస్థ అయిన కాగ్ నివేదికలనే అడ్డం పెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించడం మరో ఎత్తు కాదా? మీరు నిర్వహించిన ప్రెస్ మీట్ చూస్తుంటే, ఓటమి నుంచి పాఠా లు నేర్చుకోకపోగా, పాత పద్ధతిలోనే గణాంకాల గారడీ చేసింది నిజం కాదా?

మీడియా సమావేశంలో జగన్ చూపించిన గ్రాఫ్‌లు, డేటా అన్నీ పూర్తి అబద్ధం. తమ ప్రభుత్వ హయాంలో అప్పుల వృద్ధి రేటు తక్కువ అని చెబుతున్న జగన్, రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం ఎంత పెరిగిందో ఎందుకు చెప్పడం లేదు? ప్రభుత్వ ఆస్తులు, రిజిస్ట్రేషన్ ఆఫీసులు, ప్రభుత్వ భవనాలు తాకట్టు పెట్టిన చరిత్ర కాగ్ నివేదికల్లో చెప్పింది నిజం కాదా? అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా ఖర్చు చేసి, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కాగ్ పేరుతో బుకాయించడం జగన్‌రెడ్డి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శ నం. అబద్ధాన్ని పదేపదే చెబితే నిజం కాదు. కాగ్ నివేదికలు ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపడానికే తప్ప, సర్టిఫికెట్లు ఇవ్వడానికి కాదని ఆయన తెలుసుకోవాలి. జగన్‌రెడ్డి అబద్ధాలు ఒక్కసారి మాత్రమే ఉపయోగపడతాయి. ప్రజలను మభ్యపెట్టే విధంగా 2024 ఎన్నికల్లో జగన్ చెప్పిన అంకెలను, అబద్ధాలను, ఆరోపణలను జనం నమ్మలేదు. జగన్ చెప్పిన పచ్చి అబద్ధాలు గుర్తించి కర్రు కాల్చివాత పెట్టారు. వంద ఎలుకలను మింగిన పిల్లి సత్య వచనాలు ప్రవచించినట్లు, తానూ ఏదో ఉద్ధరించినట్లు జగన్ సూక్తులు వల్లిస్తున్నారు. తాను చేసిన పాపాలు దాచి పెడుతూ తన పాలనను గొప్పగా చెప్పుకొవడం చూస్తుంటే గురివింద తన అందా న్ని చూసి తానె గొప్పగా వర్ణించుకున్నట్లు ఉంది. జగన్ చేసిన అప్పులు చూసి రిజర్వు బ్యాంకే భయపడింది. కేంద్ర ఆర్థిక శాఖ హెచ్చరించింది. ఎస్‌బీఐ తలుపులు మూసుకుంది. స్టాక్ ఎక్స్ఛేంజీ మదుపరులను ట్రేడింగ్‌లో అప్రమత్తం చేసింది. జగన్ ప్రభుత్వం చేస్తున్న అప్పులను చూసి యావద్దేశం ఆశ్చర్యపోతోంది. ఆర్థిక క్రమశిక్షణలో ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం గత ఐదేళ్లలో అప్పుల కుప్పగా మారటాన్ని చూసి దేశం విస్తుబో యింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై పది లక్షల కోట్లకు పైగా చెల్లిం పుల భారం పడింది. ఎక్కడ దొరికితే అక్కడ, ఏది కావాలంటే దాన్ని తాకట్టు పెట్టి రాష్ట్ర భవిష్యత్తును అగాధంలోకి నెట్టింది మీరు కాదా? రాష్ట్ర మొత్తం నికర ఉత్పత్తిలో జీఎస్‌డీపీలో అవి 35% మించకూడదనేది ఆర్థిక సంఘం సూత్రం. దాన్ని జగన్ లెక్కపెట్టలేదు. ఫలితంగా అప్పుల 42% దాటిపోయాయని కాగ్ కూడా హెచ్చరించింది. అనధికారిక అప్పులు కూడా కలిపితే రుణాలు ఏకంగా 65% దాటిపోయిన దారుణ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. ఏటా ఆర్థిక సంవత్సరంలో సాధించిన పూర్తి రెవెన్యూ రాబడిలో 90% వరకు ప్రభుత్వ గ్యారంటీల మొత్తం ఉండాలనే నిబంధన ఉండేది. దానిని జగన్ ప్రభుత్వం 180 శాతానికి పెంచింది నిజం కాదా? గతంలో ఏ ప్రభుత్వం పెట్టని విధంగా రూ.1.40 లక్షల కోట్ల బకాయిలను జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. కేంద్ర ఆర్థిక సంఘం నిధుల్నీ కూడా జగన్ ప్రభుత్వం ముందుగానే వాడేసింది. జగన్‌రెడ్డి దోపిడీతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసింది. జగన్ ప్రభుత్వ పాపం కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు శాపంగా మారింది. ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక జగన్‌రెడ్డి పెట్టిన బకాయిలు చెల్లించింది. జగన్ ప్రభుత్వం రూ.9,74,556 కోట్ల అప్పులు చేయగా, అందులో ఇప్పటికే రూ.24,811 కోట్లు తీర్చారు. రూ.37 వేల కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించారు, పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఆర్థిక సాయం రూ.18,700 కోట్ల మేర రాష్ట్ర వాటా నిధులు చెల్లించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు ఇప్పటివరకు రూ.60 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారు. అదీ కాక జగన్‌రెడ్డి చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఏడాదికి రూ.71 వేల కోట్ల చెల్లింపులు చేయాల్సిన భారం కూటమి ప్రభుత్వంపై పడింది. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం కింద అందరికీ రూ. 10,090 కోట్లు తల్లుల ఖాతాలో వేసింది. 20 నెలల్లో సాగునీటి రంగానికి రూ.25 వేల కోట్లు ఖర్చు చేసింది ప్రభుత్వం. ఐదేళ్ల ఆర్థిక విధ్వంస పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నది కూటమి ప్రభుత్వం. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాట పట్టించడానికి 20 నెలలుగా అలుపెరుగకుండా శ్రమిస్తున్నది ప్రభుత్వం. ఏది ఏమైనా అంకెల గారడీలతో రాజ్యాంగ సంస్థల పేరు చెప్పి ప్రజ లను ఎల్లకాలం నమ్మించలేరు. అబద్ధాలను నిజాలుగా మార్చే ప్రెస్‌మీట్‌ల కంటే..వాస్తవాలను అంగీకరించి ఇప్పటికైనా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించడం జగన్‌రెడ్డికే శ్రేయస్కరం.

*- నీరుకొండ ప్రసాద్ (హైదరాబాద్)*

# కాఫీ సాగులో దేశంలో రెండో స్థానం లక్ష్యం

- గిరిజనుల ఉపాధి పెంచేందుకు చర్యలు
- పేద విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ
- కలెక్టర్ల సదస్సులో సాంఘిక, గిరిజన సంక్షేమంపై
- ఆ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ప్రజంటేషన్



అమరావతి(చైతన్యరథం): కలెక్టర్ల సదస్సులో సాంఘిక, గిరిజన సంక్షేమంపై ఆ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ప్రజంటేషన్ ఇచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో అంబేద్కర్ ఏపీ స్టడీ సర్కిల్ ద్వారా పేద విద్యార్థులకు అత్యుత్తమ కోచింగ్ ఇస్తున్నామని, యూపీఎస్సీ ప్రిలిమ్స్ కోసం 140 మందికి, ఐబీపీఎస్/ఎస్ఎస్‌సీ పరీక్షల కోసం మరో 140 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం కేంద్రాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సీయూఈటీ కోసం ఏకంగా 1,059 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారి కోసం 8 ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్‌ల కోసం రూ.90 లక్షలు ఖర్చు చేశామని వివరించారు. పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల్లో ఒత్తిడిని జయించేందుకు 'హార్ట్ ఫుల్‌నెస్' ఫౌండేషన్ ద్వారా 3 రోజుల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం జేఎన్బీ పోర్టల్ ద్వారా 'డిజిటల్ హెల్త్ మాడ్యూల్' డెవలప్ చేశామ ని చెప్పారు. గిరిజన సంక్షేమానికి సంబంధించి రాష్ట్రంలో కాఫీ తోటల పెంపకాన్ని భారీగా ప్రోత్సహిస్తున్నామని, ప్రస్తుతం 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోందని వెల్లడించారు. రాబోయే 2026-27 నాటికి మరో 10 వేల ఎకరాలకు విస్తరించడంతో పాటు 15 వేల ఎకరాల్లో తోటల పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశంలోనే కాఫీ ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానానికి చేరుకుంటుందని తెలిపారు. గిరిజనుల ఉపాధి, ఆదాయ మార్గాలను పెంచేందుకు అమలు చేస్తున్న ఇతర పథకాల గణాం కాలను వివరించారు. రూ.7.93 కోట్లతో పసుపు సాగు ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, దీని ద్వారా ఎకరాకు సగటున రూ.1,12,000 ఆదాయం వస్తోందని చెప్పారు. అలాగే రూ.7 కోట్లతో 4,593 గిరిజన కుటుంబాలకు దేశవాళీ కోళ్ల పెంపకం పథకం అందిస్తున్నామని వివరించారు. ట్రైకార్-ఉన్నతి కింద రూ.40 కోట్ల 30 లక్షలతో 4,030 మంది ఎస్టీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. నైపుణ్యాభివృద్ధి కింద కంప్యూటర్, ఎలక్ట్రీషియన్ తదితర కోర్సుల్లో వివిధ ఐటీడీ ఏల పరిధిలో 8,940 మంది గిరిజన యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

అమరావతి(చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపో తున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతు న్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దాదాపు 38 నుంచి 89 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఈ తరుణంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ ఇచ్చింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో గురువారం ఉద యం 05.30 గంటలకు ఉపరితల ఆవర్తనం తక్కువగా గుర్తిం చబడింది. ఈ ప్రభావం కారణంగా దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్, యానాంలో ఆగ్నేయ, వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయి.

# 23న మెగా స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన

- ఉత్తరాంధ్ర దశను మార్చనున్న పరిశ్రమ
- రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయం

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగం రూపురేఖలు మారబోతున్నాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలో ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ సంస్థలు సంయుక్తంగా నిర్మించనున్న మెగా స్టీల్ ప్లాంట్‌కు మార్చి 23న శంకుస్థాపన జరగనుంది. దాదాపు 60,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టున్నారు. ఈ పరిశ్రమ ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేయనుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనుంది. అధునాతన టెక్నాలజీ, పర్యావరణహితమైన పద్ధతుల్లో ఇక్కడ ఏటా లక్షల టన్నుల స్టీల్ ఉత్పత్తి చేయబోతు న్నారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర ఎకనమిక్ డైనమిక్స్‌ను పూర్తిగా మార్చేయబోతుంది. దాదాపు 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి లభించనుంది. ముఖ్యంగా నక్కపల్లి, పాయకరావుపేట పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పడనున్నాయి. స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా వందలాది పరిశ్రమలు తరలిరానున్నా యి. రియల్ ఎస్టేట్ రంగం సైతం ఊపందుకోనుంది.

రవాణా, సేవా రంగాలకు ఊహించని రీతిలో డిమాండ్ పెరగనుంది. కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్..భారత దేశ ఉక్కు రాజధానిగా మారనుంది. పోర్టు కనెక్టివిటీ సౌకర్యం ఈ స్టీల్ ప్లాంట్‌కు అతిపెద్ద అడ్వాంటేజ్ కానుంది. ముడి సరుకుల దిగుమతి, ఉక్కు ఎగుమతి మరింత ఈజీ కానుంది. మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. వేగంగా అనుమతులు మంజూరు చేయడంతో పాటు మౌలిక వసతులను కల్పించారు. మార్చి 23న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయం మొదలు కానుంది.

# 'విదేశీ విద్య' పేరిట కన్సల్టెన్సీ మోసం

- గ్రీవెన్స్‌లో విజయవాడకు చెందిన నరేంద్రకుమార్ ఫిర్యాదు
- సింగరాయకొండ పాఠశాలలో విద్యార్థి మృతి.. యాజమాన్యంపై అనుమానం వ్యక్తం చేసిన తండ్రి
- పేదల ఇళ్ల స్థలాలపై భూ బకాసురుల ఆగడాలు.. న్యాయం చేయాలని విజ్ఞప్తి
- అర్జీలు స్వీకరించిన మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఏపీ స్టేట్ బిల్డింగ్, అదర్ కనస్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ స్టేట్ బిల్డింగ్, అదర్ కనస్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజులకు వినతులు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన నరేంద్రకుమార్ అర్జీలోని అంశాలు... కంచికచర్లకు చెందిన కొంటేటి శ్రీనివాస రావు అనే విద్యార్థిని నేను 'అబ్రాడ్ సొల్యూషన్స్' కన్సల్టెన్సీకి పరిచయం చేశాను. అతడి కోరిక మేరకు పై చదువుల నిమిత్తం విడతల వారీగా మొత్తం రూ.13.70 లక్షలను నా ఖాతా ద్వారా కన్సల్టెన్సీ యజమాని ఆలపర్తి చంద్రశేఖర్‌కు బదిలీ చేశాను. యూకేలోని 'డీ మోంట్‌ఫోర్ట్ యూనివర్సిటీ'కి ఫీజు చెల్లించినట్టు కన్సల్టెన్సీ వారు తొలుత కొన్ని రశీదులు చూపినప్పటికీ తీరా విచారించగా యూనివర్సిటీకి పూర్తి సొమ్ము అందలేదని తేలింది. టెక్నికల్ కారణాల పేరుతో కన్సల్టెన్సీ యజమాని చంద్రశేఖర్ ఆ సొమ్మును వెనక్కి మళ్లించినట్లు ఆధారాలు లభించాయి. దీనిపై నిలదీయగా ఆ డబ్బు దుబాయ్ ఏజెంట్ వద్ద ఆగిపోయిందని సాకులు చెప్తూ కాలయాపన చేస్తున్నారు. కన్సల్టెన్సీ ఓనర్ నుంచి డబ్బు వసూలు చేయాల్సింది పోయి విద్యార్థి శ్రీనివాసరావు, అతని తాత గద్దె వెంకటేశ్వరరావు నాపై భౌతిక దాడులకు దిగుతున్నా రు. "డబ్బులు నువ్వే కట్టాలి, లేకపోతే నీ అంతు చూస్తాం" అంటూ బెదిరిస్తూ తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నారు. ఈ విషయమై విజయవాడ పోలీస్ కమిషనర్, సెంట్రల్ డివిజన్ ఏసీపీలను ఆశ్రయించాను. విచారణలో కన్సల్టెన్సీ ఓనర్ తప్పు ఒప్పుకున్నా అతడిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. వెంటనే కల్పించుకుని చర్యలు తీసుకోవాలని కోరాడు.

మార్కాపురం జిల్లా కనిగిరికి చెందిన సయ్యద్ అలీ అర్జీ... 11 ఏళ్ల నా కుమారుడు సయ్యద్ తౌషిక్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సింగరాయకొండలోని ఓ ప్రముఖ పాఠశాలలో 6వ తరగతి చదువుతుండగా ఫిబ్రవరి 14వ తేదీ సాయంత్రం 5.08 గంటల వరకు మాతో క్షేమంగా మాట్లాడాడు. అయితే సరిగ్గా గంట వ్యవధిలోనే మా బాబు మరణించినట్టు సమాచారం అందించారు. బాబు మరణానికి ముందు ఒక భవనం నుంచి మరో భవనానికి తరలిస్తున్న దృశ్యాలు సీసీ టీవీలో ఉన్నాయి. అయితే కీలకమైన ప్రదేశాల్లోని సీసీ టీవీ ఫుటేజీని యాజమాన్యం మాయం చేసింది. స్కూలు యాజమాన్యానికి సంబంధించిన వ్యక్తిగత విషయాలను బాబు చూశాడన్న నెపంతో ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ఆయన కుమారులు చైతన్య, బుజ్జి, వార్డెన్ కలిసి మా బాబును గొంతు నులిమి హత్య చేశారు. బాబు మెడపై గాట్లు, గొంతు భాగంలో రంధ్రం వంటి గాయాలు ఉన్నాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు ఇలా... మా గ్రామంలోని సర్వే నెం.696/2 (3.09 ఎకరాలు), 696/5-2 (3.76 ఎకరాలు) పరిధిలో సుమారు 266 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 11/2 సెంటు చొప్పున లే-అవుట్ వేసి ప్లాట్లను కేటాయించింది. మాకు డీకే పట్టాలు కూడా మంజూరు చేశారు. 2020 సంవత్సరం నుంచి కొందరు వ్యక్తులు ఈ లే-అవుట్‌ను కాదని ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను తొలగించి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలతో కూడిన సుమారు 299 కుటుంబాల వారు ప్రస్తుతం రోడ్లపై, తాత్కాలిక షెడ్లలో జీవిస్తున్నారు. తక్షణం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రికి చెందిన జయవర్ధన్ విన్నపమిదీ... ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఇందిర ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. తోటి ఉద్యోగులపై భౌతిక దాడులు, కుల వివక్ష, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. పరీక్షల విధుల్లో ఉన్న ఎరుకల సామాజిక వర్గానికి చెందిన డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ భూతలింగేశ్వర్, రికార్డు అసిస్టెంట్ చక్రవర్తిపై ప్రిన్సిపల్ భౌతిక దాడికి దిగడం కలకలం రేపింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అధ్యాపకులు ఓబులమ్మ, శాంసన్ సునీల్, జయరాంలను సామాజికంగా వేధించడం ఆర్థిక ప్రయోజనాలు నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఆమె వేధింపుల వల్లే జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి గత ఫిబ్రవరిలో స్వచ్ఛంద విరమణ చేశారు. ప్రిన్సిపల్ కుమారులు, వార్డెన్ కలిసి సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్‌పై చెప్పుతో దాడి చేసిన ఘటనపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదైంది. పదోన్నతుల పేరిట సుమారు రూ.90 లక్షల వసూళ్లకు పాల్పడినట్లు ఏసీబీ నోటీసులు జారీ చేసినా, రాజకీయ పరపతితో విచారణలను అడ్డుకుంటున్నారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అరాచకాలకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ ఇందిరను తక్షణం సస్పెండ్ చేయాలి.

అనంతపురం జిల్లా తపోవరం గ్రామానికి చెందిన ఆనంద్ అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.87లో 8.06 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. గత 60 ఏళ్లుగా సర్వే నెం.62, 64, 65, 88 గుండా ఉన్న పాత రస్తా ద్వారానే మా పొలాలకు వెళ్తున్నాం. గత రెండు సంవత్సరాలుగా సాగు చేయని సమయాన్ని ఆసరాగా తీసుకుని పొరుగున ఉన్న రైతులు ఆ పాత దారిని మూసివేశారు. దీంతో పొలంలో ఉన్న రెండు బోర్లు, పంటలు సాగు చేసుకునే అవకాశం లేక ఉపాధి కోల్పోయాం. ఈజ్‌మెంట్ యాక్ట్ 1882 ప్రకారం మూసివేసిన ప్లానింగ్ రస్తాను తెరిపించాలని తహసీల్దారును అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయన ఆదేశాలతో మేరకు విచారణకు వచ్చిన తహసీల్దారు, మండల సర్వేయర్, సచివాలయ సర్వేయర్లు.. మాకు పాత ప్లాన్ చూపించకుండా పొరుగు రైతులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.

వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్లకు చెందిన లక్ష్మమ్మ సమస్య... మార్కాపురం జిల్లా గిద్దలూరుకు చెందిన కర్నాటి బలరామిరెడ్డి నా సర్వే నెం.34లోని 0.95 సెంట్ల భూమిలో దేవుని గర్భగుడి కట్టిస్తానని, బ్యాంక్ లోన్ ఇప్పిస్తానని నమ్మబలికాడు. నా నిరక్షరాస్యతను, భక్తిని ఆసరాగా చేసుకుని దొంగ పత్రాలు సృష్టించి నాకు తెలియకుండానే ఆ భూమిని అతని పేరిట మార్చుకున్నాడు. ఆ తర్వాత దానిని కలసపాడుకు చెందిన ఖాజా రంతు అనే వ్యక్తికి రూ.24 లక్షలకు అమ్మకానికి పెట్టి అడ్వాన్స్ కూడా తీసుకున్నాడు. ఈ విషయం గురించి అడిగితే నాతో పాటు నాకు మద్దతుగా వచ్చిన పెద్ద మనుషులపై బలరామిరెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడు. అతడిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది.

వీటితో పాటు పలువురు పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణ సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థించారు.

# 17 నుంచి కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

**- బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ ఈవో**



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు. టీటీడీ నివాస గృహంలోని ఈవో చాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మార్చి 17 నుంచి 25 వరకు కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుంచి 29 వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుంచి ఏప్రిల్ 1 వరకు తెప్పోత్సవాలు నిర్వహించ నున్నట్లు ఈవో వెల్లడించారు. భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈవో కోరారు. అంతకుముందు ఆలయ అర్చకులు టీటీడీ ఈవోకు వేదాశీర్వ చనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

**శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారిని కలిసిన ఈవో**

కర్ణాటక శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భార తి మహాస్వామి వారిని టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర గురువారం తిరుపతి పద్మావతి కల్యాణ మండపాల వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీ ఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి శ్రీవారి తీర్థప్రసాదాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం టీటీడీ ఇటీవల కాలంలో నిర్వహిస్తున్న పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈవో స్వామివారికి వివ రించారు. టీటీడీ చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలను స్వామివారు అభినం దించి ఆశీస్సులు అందించారు.

# అర్హులందరికీ తల్లికివందనం

**- విద్యా శాఖ కార్యదర్శి కె.శశిధర్**

అమరావతి(చైతన్యరథం): కలెక్టర్ల సదస్సులో తల్లికి వందనం పై విద్యా శాఖ కార్యదర్శి కె.శశిధర్ ప్రజంటేషన్ ఇస్తూ ఈ పథకం ద్వారా 41 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ఇప్పటికే రూ.8,710 కోట్లు జమ చేశామన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి పైగా విద్యార్థులను అర్హులుగా గుర్తించాం. ఇందుకోసం రూ.10,090 కోట్ల పరిపా లనా అనుమతులు (అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్) మంజూరు చేశా మని కలెక్టర్లకు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో సుమా రు 41 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ఇప్పటికే రూ.8,710 కోట్లు విజయవంతంగా జమ చేశామని, పెండిం గ్‌లో ఉన్న అర్హుల సమస్యలను కూడా త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**అన్నవరం సమీపంలో రోడ్డు ప్రమాదం**

# వేగంగా స్పందించిన 108 సిబ్బంది

**వాహనదారులకు తప్పిన ప్రాణాపాయం**

అమరావతి (చైతన్యరథం): అన్నవరం సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద గురువారం జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనదారులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అత్యవసర సేవలకు సమాచారం



అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది అత్యంత వేగంగా సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆలస్యం చేయకుండా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వారికి అక్కడి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అత్యవసర సమయంలో త్వరగా స్పందిం చి సమర్థంగా సేవలందించిన 108 అంబులెన్స్ సిబ్బంది మంచి పనిని స్థానిక ప్రజలు ప్రశంసించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో 108 అత్యవసర సేవలు ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# "జీరో హీట్‌వేవ్ డెత్‌లు" లక్ష్యం

**- కలెక్టర్లు ముందస్తు చర్యలు తీసుకోవాలి**
**- ఆరోగ్య, కుటుంబ కమిషనర్ జి.వీరపాండ్యన్**



అమరావతి (చైతన్యరథం): సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండ్యన్ కలెక్ట ర్ల సదస్సులో ప్రజంటేషన్ ఇచ్చారు. గత 50 సంవత్సరా లలో నమోదైన అత్యధిక 10 గ్లోబల్ ఉష్ణోగ్రతలు 2015 తరు వాతే నమోదయ్యాయి. 2024 జులై 22న సగటు గ్లోబల్ ఉష్ణోగ్రత 17.16 డిగ్రీలు నమోదైంది. 2025లో రాజస్థాన్‌లోని చూరులో 50.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదవగా, రాష్ట్రంలో కోనసీమలో 47.7 డిగ్రీల వరకు నమోదైంది. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 4,620 మందికి పైగా హీట్ సంబంధిత మరణాలు నమోదవుతున్నాయని అంచనా. ఆంధ్రప్రదేశ్‌లో హీట్ వేవ్ ప్రభావం ముఖ్యంగా తీర ప్రాంతాలు, రాయలసీమలో ఎక్కువగా ఉంది. వడదెబ్బ కేసులు 2023లో 833 నుంచి 2025 వరకు 5,154కి పెరిగి సుమారు 6 రెట్లు పెరిగాయి. వీటిలో ఏలూరు (1,294), కృష్ణా (1,214), విశాఖపట్నం (1,089) జిల్లాల్లో అధికంగా నమోదయ్యాయి. అయినప్పటికీ ముందస్తు చర్యల వల్ల మరణాలు 2023, 2025లో 3 కేసులకే పరిమితమయ్యాయి. సాధారణంగా 45 డిగ్రీలు రెండురోజులు కొనసాగితే లేదా సాధారణ ఉష్ణోగ్రత కంటే 6.4 డిగ్రీలు అధికంగా ఉంటే హీట్ వేవ్, 47 డిగ్రీలకు పైగా ఉంటే తీవ్రమైన హీట్‌వేవ్‌గా పరిగణి స్తారు. హీట్‌వేవ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అవేర్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఏఐ/మీ ఆధారిత హాట్‌స్పాట్ మ్యాపింగ్, జీఐఎస్ విశ్లేషణ, ఐహెచ్ఐపీ పోర్టల్ ద్వారా రోజువారీ డేటా సేకరణ నిర్వహిస్తూ రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తోంది. ఆసుపత్రుల సంసిద్ధత (హీట్‌స్ట్రోక్ చికిత్స గదులు, సిబ్బంది శిక్షణ, అత్యవసర రవాణా (అంబులెన్స్‌లు, శీతలీకరణ సదుపాయాలు) తదితర ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. గ్రామీణ పనుల సమయాల మార్పు, తాగునీరు-నీడ సదుపాయాలు, పట్టణ గ్రీన్ కవర్ పెంపు, పాఠశాల సమయాల సర్దుబాటు వంటి చర్యలు చేపట్టబడుతున్నట్లు వివరించారు. ఈ ప్రణాళికను ప్రీ-సీజన్ సిద్ధ త, యాక్టివ్ సీజన్ నిర్వహణ అనే రెండు దశల్లో అమలు చేస్తూ "జీరో హీట్‌వేవ్ డెత్‌లు" లక్ష్యంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకో వాలని సూచించారు.

# గోల్డెన్ అవర్ సేవల్లో పురోగతి

**- మెరుగైన 108 అత్యవసర సేవలు**
**- కలెక్టర్లు ప్రతినెలా సమీక్ష నిర్వహించాలి**
**- ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్**

అమరావతి(చైతన్యరథం): 108 సేవలు – మౌలిక సదు పాయాలు అంశంపై ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ కలెక్టర్ల సదస్సులో ప్రజంటేషన్ ఇచ్చారు. 108 అత్యవసర వైద్యసేవలను ప్రభుత్వం బలోపేతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 768 అంబులెన్సులు సేవలందిస్తున్నాయి. ఇందులో 540 బేసిక్ లైఫ్ సపోర్ట్, 165 అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్, 63 నియోనేటల్, బ్యాకప్ అంబులెన్సులు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి 0.72 లక్షల జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయడం ద్వారా సాధారణ ప్రమాణాల కంటే మెరుగైన సేవలు అందించ దం జరుగుతుంది. అదనంగా 100 సీట్ల సామర్థ్యంతో 24/7 పనిచేసే కేంద్రీకృత కాల్ సెంటర్ ద్వారా అత్యవసర కాల్స్ స్వీక రించి సమన్వయం చేస్తున్నారు. గిరిజన, దూర ప్రాంతాలకు సేవలు చేరేందుకు రిమోట్ ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేసి ప్రధాన 108 నెట్‌వర్కుతో అనుసంధానం చేశారు. సేవల అనం తరం 48 గంటల్లో రోగి పరిస్థితిపై ఫాలోఅప్ నిర్వహిస్తున్నారు. గోల్డెన్ అవర్



సేవల్లో పురోగతిని వివరిస్తూ గత ఏడాదిలో అంబు లెన్సుల సంఖ్య 631 నుంచి 731కి (100) పెరిగింది. స్పందన సమయం గణనీయంగా తగ్గి నగరాల్లో 27:03 నుంచి 18:43 నిమిషాలకు, గ్రామీణ ప్రాంతాల్లో 30:13 నుంచి 22:57 నిమిషాలకు, గిరిజన ప్రాంతాల్లో 38:44 నుంచి 29:19 నిమిషా లకు తగ్గింది. ప్రస్తుతం 95% అత్యవసర రోగులను గోల్డెన్ అవర్ లోనే ఆసుపత్రికి తరలించడం సాధ్యమవుతోంది. అత్యవసర రవాణా సామర్థ్యం మునుపటి 12 శాతంతో పోలిస్తే 7.9 రెట్లు పెరిగి సమయానికి సేవలు అందించే శాతం 80 శాతం పాయింట్లకు పైగా మెరుగుపడింది. అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా నిర్వ హించేందుకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతినెలా సమీక్షా సమావే శాలు నిర్వహించాలని సూచించారు.

# బాలికల భద్రతకు హాస్టళ్లలో సీసీ కెమెరాలు

**- మే 31 నాటికి మరుగుదొడ్ల పూర్తి**
**- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ**

అమరావతి(చైతన్యరథం): కలెక్టర్ల సదస్సులో బీసీ సంక్షేమ శాఖ సమీక్షలో ఆ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి సత్యనారాయణ ప్రజంటేషన్ ఇచ్చారు. బీసీ సంక్షేమ శాఖ హాస్టళ్ల పనితీరు, పదో తరగతి పరీక్షల సన్నద్ధతపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో 8,068 మంది, ఎంజేపీ స్కూళ్లలో 5,536 మంది



కలిపి మొత్తం 13,604 మంది విద్యార్థులు ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీ క్షలు రాయబోతున్నారని తెలిపారు. హాస్టళ్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా.. ఎస్పీఎం కింద మంజూరైన 907 మరుగుదొడ్ల నిర్మాణాల్లో 237 పూర్తయ్యాయని, మిగిలిన 608 పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. మరుగుదొడ్ల నిర్మా ణాలు మే 31 నాటికి వంద శాతం పూర్తిచేసేలా చర్యలు తీసుకో వాలని కోరారు. మరుగుదొడ్ల నిర్మాణంలో కర్నూలు, శ్రీకాకుళం, మన్యం, విశాఖపట్నం జిల్లాలు ముందున్నాయని పేర్కొన్నారు. 8 ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్లలో రూ.56.67 కోట్లతో మౌలిక వసతుల పనులు చేపట్టామని, 772 బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల పనులు ప్రారంభించామని వెల్లడించారు. దోమల బెడద లేకుండా అన్ని హాస్టళ్లలో మెష్‌ల ఏర్పాటు పనులు కూడా జరుగుతున్నాయని వివరించారు. విద్యార్థినుల భద్రతకు రాష్ట్రంలోని 368 బీసీ బాలికల హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. దాతల సాయంతో వెంటనే సీసీ కెమెరాలు బిగించేలా కలెక్టర్లు చొరవ చూపాలని సూచించారు.

## 14 నుంచి అన్నమయ్య 523వ వర్ధంతి ఉత్సవాలు

**- మార్చి 14న మెట్లోత్సవం**

తిరుపతి (చైతన్యరథం): తాళ్లపాక అన్నమాచార్యుల వారి 523వ వర్ధంతి ఉత్సవాలను మార్చి 14 నుంచి 21వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక టించింది. ఈ ఉత్సవాలు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరు మల నారాయణగిరి ఉద్యానవనం, తిరుపతి అన్నమాచార్య కళా మందిరం, మహతి కళాక్షేత్రంలో జరుగనున్నాయి. మార్చి 14న ఉదయం 6 గంటలకు తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా నిర్వహించబడుతుంది.

మార్చి 15న సాయంత్రం 6 గంటలకు తిరుమల నారాయ ణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తన గోష్టిగానం నిర్వహి చనున్నారు.

మార్చి 15 నుంచి 21 వరకు తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ప్రతిరోజూ ఉదయం 10.30 గంటలకు సాహితీ సదస్సులు, సాయంత్రం భక్తి సంగీత కార్యక్రమాలు జరుగను న్నా యి. తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమ య్య విగ్రహం వద్ద సాయంత్రం వేళ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్ర మాలు నిర్వహించనున్నారు.

మహతి కళాక్షేత్రంలో సంగీత సభ

మార్చి 16 నుండి 18వ తేదీ వరకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ప్రముఖ కళాకారులతో సంగీత సభలు నిర్వహించ నున్నారు.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

## రూ.1.94 లక్షల కోట్లతో పారిశ్రామిక విప్లవం - కార్యరూపం దాల్చుతున్న 'పార్టనర్‌షిప్ సమ్మిట్-2025' ఒప్పందాలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా కొత్త పుంతలు తొక్కుతోంది. 'పార్టనర్‌షిప్ సమ్మిట్-2025' వేదికగా కుదిరిన ఒప్పందాలు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు గురువారం మీడియాతో మాట్లాడుతూ... ఏరోస్పేస్, డిఫెన్స్ మారిటైమ్ రంగాల్లో రానున్న భారీ పెట్టుబడుల వివరాలను వెల్లడించారు.

ఏరోస్పేస్, డిఫెన్స్: 13 కంపెనీలు.. 66వేల ఉద్యోగాలు. ఏపీ ఏరోస్పేస్-డిఫెన్స్ కారిడార్ లిమిటెడ్ పరిధిలో మొత్తం 13 కంపెనీలు రూ.32,782 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. దీని ద్వారా సుమారు 66,171 మందికి ఉపాధి లభించనుంది.

భోగాపురం ఏవియేషన్ హబ్: విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయం సమీపంలో 500 ఎకరాలను ఏవియేషన్ హబ్ కోసం GVIALకు



అప్పగించారు. ఇక్కడ రూ.20వేలకోట్ల పెట్టుబడితో 60వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

కర్నూలు ఎయిర్‌పోర్ట్: ఇక్కడ 'సరళ ఏవియేషన్' ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలన పూర్తయి తుది ఆమోదం కోసం సిద్ధంగా ఉంది.

అనంతపురం, శ్రీ సత్యసాయి, పల్నాడు, తిరుపతి జిల్లాల్లో తయారీ రంగం, MRO (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్) కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

మారిటైమ్ బోర్డు ద్వారా రూ.1.61 లక్షల కోట్ల పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ ఆధ్వర్యంలో మొత్తం 36 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.

పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా రూ.1,61,326 కోట్ల పెట్టుబడులతో 21 ప్రాజెక్టులు రానున్నాయి. వీటి ద్వారా 1.38 లక్షల మందికి ఉపాధి కలుగనుంది.

షిప్ బిల్డింగ్, ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్, పోర్ట్ మెయింటెనెన్స్ వంటి కీలక రంగాల్లో 12 ప్రాజెక్టులు టెండర్ల దశలో ఉన్నాయి.

నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె వద్ద సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ సంస్థ నిర్మించనున్న ఆటోనమస్ మారిటైమ్ షిప్‌యార్డ్‌కు గురువారం భూమి పూజ చేశారు. తొలి దశలో రూ.45కోట్ల పెట్టుబడితో 300 మందికి ఉపాధి కల్పిస్తూ నవంబరు నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రామాయపట్నం వద్ద మల్టీ కార్గో మాడ్యులర్ రైలు టెర్మినల్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లభించింది.

**పెట్టుబడి: రూ.235 కోట్లు.**

లక్ష్యం: 3-4 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిల్వ సామర్థ్యం.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూమి బదిలీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిబంధనల్లో సవరణలు చేస్తోంది. ఈ నెలలోనే దీనికి కూడా భూమి పూజ నిర్వహించనున్నారు.

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా వాటిని వేగంగా పట్టాలెక్కించి యువతకు భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కృష్ణబాబు స్పష్టం చేశారు.

## సరకు రవాణాలో విశాఖ పోర్టు రికార్డ్

**- 85.07 మిలియన్ మెట్రిక్ టన్నులతో మైలురాయి**

**- 92 ఏళ్లలో చరిత్రలో ఇదే అత్యధికం**



విశాఖపట్నం(చైతన్యరథం): సరకు రవాణాలో విశాఖ పోర్టు అథారిటీ(వీపీఏ) రికార్డు సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో కేవలం 345 రోజుల్లోనే 85.07 మిలియన్ మెట్రిక్ టన్నుల (వీమీ) సరకు రవాణా చేసి చరిత్రాత్మక మైలురాయిని అందు కుంది. 92 ఏళ్ల విశాఖ పోర్టు చరిత్రలో ఇదే అత్యధిక సరకు రవాణాగా నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో పోర్టుకు నిర్దేశించిన 90 ఎంఎంటీ సరకు నిర్వహణ లక్ష్యాన్ని సాధిస్తామన్న నమ్మకం తమకు ఉందని పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ అంగముత్తు తెలిపారు. రానున్న 2026-27 ఆర్థిక సంవత్సరంలో 100 ఎంఎంటీ సరకు నిర్వహణ లక్ష్యాన్ని కూడా విజయవంతంగా సాధించగలమని వివరించారు.

## పెద్దపులి కోసం 322 కెమెరాలు



తిరుపతి (చైతన్యరథం): శేషాచల అటవీ ప్రాంతంలో పెద్దపులి ఆచూకీ కనిపెట్టడానికి అటవీశాఖ అధికారులు 322 కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దేశవ్యాప్తంగా మూడు దశల్లో జరిగే జాతీయ పులుల గణన తొలి దశ జనవరిలో జరిగింది. మొదటి దశలో పులి సంచరించే ప్రాంతంలో వాటి పాదముద్రలు, వెంట్రు కలు, మలమూత్రాలు సేకరించిన అటవీశాఖ సిబ్బంది నాగార్జునసాగర్ టైగర్ రిజర్వుకు పంపారు. ఏప్రిల్‌లో రెండవ దశ టైగర్ సెన్సెస్ ప్రారంభం కానుంది. ఇందులో తిరుపతి జిల్లాలో 161 పాయింట్లను అటవీశాఖ గుర్తించింది. ఒక్కొక్క పాయింట్‌లో రెండు కెమెరాల చొప్పున 322 ఏర్పాటు చేయనున్నారు. ఈ కెమెరాలు కొద్దిరోజుల పాటు ఉంచిన అనంతరం నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్‌కు పంపుతారు. అవసరమనుకుంటే మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తామని తిరుపతి రేంజ్ ఆఫీసర్ సుదర్శన రెడ్డి తెలిపారు.

## పల్నాడు మోడల్‌లో వాటర్ టెస్టింగ్ కిట్లు

**అన్ని జిల్లాలకు వేసవి తాగునీటి ప్రణాళిక : పీఆర్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్**



అమరావతి(చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో వేసవి తాగు నీటి ప్రణాళికపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కలెక్టర్ల సదస్సులో ప్రజంటేషన్ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవి తాగునీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున తాగునీటికి ఇబ్బంది రాకుండా కట్టుదిట్టమైన 'సమ్మర్ యాక్షన్ ప్లాన్' అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానం గా గ్రామీణ తాగునీటి పథకాల కింద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉదాహర ణకు ప్రకాశం జిల్లాలోని దర్శి (2538ఎంఎల్‌డీ), పొదిలి ప్రాజెక్టుల వంటి ఆర్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షణలో ఉన్న ట్యాంకుల్లో కాలువల ద్వారా నీటి సరఫరా ఆగిపోయే లోపే పూర్తి స్థాయిలో నీటి నిల్వలు ఉండేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. వేసవిలో ఎండిపోయే అవకాశం ఉన్న బోరు బావులను గుర్తించి ముందుగానే వాటిని ఫ్లషింగ్ చేయించడం, లోతు పెంచడం వంటి మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడైతే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతాయో.. ఆయా గ్రామా లకు ప్రత్యామ్నాయంగా ప్రైవేటు వ్యవసాయ బోరు బావులను అద్దెకు తీసుకోవడం, లేదంటే ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీటిని సరఫరా చేసేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవా లని స్పష్టం చేశారు. వడదెబ్బ బారిన పడకుండా గ్రామాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, తాగునీటి నాణ్యతను పరీక్షించేం దుకు పల్నాడు జిల్లా తరహాలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా వాటర్ టెస్టింగ్ కిట్లను విస్తృతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.


### ఆర్‌టీఐహెచ్ సహకారంతో సంజీవని ప్రాజెక్టు

సంజీవని ప్రాజెక్టు, వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుపై వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో సంజీవని ప్రాజెక్టును అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకు సంబంధించి రతన్ టాటా సంస్థ ఒక మంచి ప్లాట్‌ఫామ్ ను అందించిందని పేర్కొన్నారు. దీంతో ఏఐ ఆధారిత డయా గ్నోస్టిక్ విధానంతో సేవలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆంతేగాక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మెడ్‌టెక్ పోర్టల్ ఏఐ టూల్స్ ద్వారా వివిధ డయాగ్నోస్టిక్ టెస్టులు నిర్వహణ జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో విభిన్న రకాల పరిస్థితులు నెలకొన్నాయి. వాటిని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా పరిశీలించి ఆయా పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కల్తీ నెయ్యిపై ఏకసభ్య కమిషన్ విచారణ

- **సేకరణలో నిబంధనల ఉల్లంఘనలపై అధ్యయనం**
- **టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ జీఎం నుంచి వివరాలు**
- **గత ప్రభుత్వంలో జరిగిన వ్యవహారాలపై ఆరా**

తిరుపతి(చైతన్యరథం): గత ప్రభుత్వంలో కల్తీ నెయ్యి ఘటనపై ఏకసభ్య కమిషన్ సారధి దినేష్‌కుమార్ విచారించారు. ఇందులో భాగంగా టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ జీఎం ఉమాశంకర్‌ను కార్యాల యానికి పిలిపించుకుని విచారించారు. శ్రీవారి లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి కొనుగోలుకు టీటీడీ అవలంబిస్తున్న విధానాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నెయ్యి సేకరణ సమయంలో టెండర్లలో పాల్గొనే సంస్థలు సమర్పించే దస్త్రాలను ఏ విధంగా నిర్ధారించుకుంటారనే సమాచారం తీసుకున్నట్లు సమా చారం. టెండరు పిలిచే సమయంలో 2019 నుంచి ఇప్పటివరకు వచ్చిన మార్పుల వివరాలు తీసుకున్నారు. అలాగే టెండరు పిలిచి న తర్వాత అందులో ప్రమాణాలు పొందుపర్చే సమయంలో ఎక్కడైనా సొంతంగా మార్పు చేసేందుకు అవకాశాలున్నాయా అనే అంశాన్ని అడిగినట్లు తెలుస్తోంది. ఒక్కసారి టెండరు పిలిచిన తర్వాత మళ్లీ అందులో పొందుపర్చిన నిబంధనలు



మార్చేందుకు ఎవరి అనుమతి అవసరం ఉంటుందనే సమాచారాన్ని సేకరించా రు. ప్లాంట్లలో నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం పరిశీలించే సమయంలో పాటించే ప్రమాణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెయ్యితో పాటు టీటీడీలో వివిధ ప్రసాదాల తయారీకి వినియోగిస్తున్న పదార్థాల సేకరణ విధానాన్ని తెలుసుకున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు కేవలం దస్త్రాలకే పరిమితమైన ఏకసభ్య కమిషన్ బుధవా రం నుంచి అధికారుల నుంచి తనకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం మొదలుపెట్టింది.

# నయా గ్రామ డోలీ రహదారి పనులకు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శంకుస్థాపన



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కొమరాడ మండలంలో శివాడవలస నుంచి నయా గ్రామం వరకు సుమారు రూ.5 కోట్ల నిధులతో మంజూరైన డోలీ రహదారి నిర్మాణ పనులకు బుధవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రహదారి పనులను ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత పరిసర గిరిజన గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, రాకపోకలు సులభతరం అవుతాయని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీశంకర్, నాయకులు నంగిరెడ్డి మధుసూదన్‌రావు, దేవకోటి వెంకట్ నాయుడు, పోట్నూరు వెంకట్ నాయుడు, తమ్మయ్య, రాఘవ, భానుజీ, శ్రీను, అనంత్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ విత్ ఆముదాలవలస

**●ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ వినూత్న కార్యక్రమం**



ఆముదాలవలస (చైతన్యరథం): పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకొని నిర్వహిస్తున్న "గుడ్ మార్నింగ్ విత్ ఆముదాలవలస" కార్యక్రమంలో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ బుధవారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ఉదయం నుంచే వార్డుల్లో తిరుగుతూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటూ, పెద్ద సమస్యలకు తగిన ప్రణాళిక రూపొందించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల మధ్యకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా పాలన మరింత సమర్థవంతంగా అమలవుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను కూడా పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వార్డులో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, చెత్త సేకరణను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులలోని రోడ్లు, కాలువలు, నీటి ట్యాంకులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల పరిస్థితిని కూడా ఎమ్మెల్యే సమీక్షించారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించడం పట్ల స్థానికులు ఎమ్మెల్యే కూన రవికుమార్‌ని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జగన్ అబద్ధాలను ప్రజలు నమ్మరు

**●సాక్షి స్క్రిప్ట్ చదివి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జగన్ చేస్తున్నాడు**

**●మండిపడ్డ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**




పాడేరు (చైతన్యరథం): అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చకు రాకుండా దాగుడుమూతల ఆట ఆడిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు సొంత మీడియా ముందు సాక్షి స్క్రిప్ట్ చదివి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం వరకే అసెంబ్లీలో ఉండి బయటకు వెళ్లడం ద్వారా ప్రజలను మోసం చేశారని అన్నారు. కాగ్ నివేదికలో జగన్ ప్రభుత్వం చేసిన భారీ అప్పులు బయటపడినా వాటిని వక్రీకరించి అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలపై దాదాపు 45 శాతం ఎక్కువ ఖర్చు చేస్తోందన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర అప్పులు రూ.9.74 లక్షల కోట్లకు చేరాయని, వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలి వెళ్లిన ఆయన ఇప్పుడు రాష్ట్ర ఖజానా గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు.ఈ సందర్భంగా పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాండు రంగస్వామి, శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శులు సుబ్బారావు, మాజీ క్లస్టర్ ఇంచార్జి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో పెండింగ్ ప్రాజెక్టులు... గడ్కరీతో చర్చించిన రామ్మోహన్



ఇచ్ఛాపురం (చైతన్యరథం): కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఆయన కార్యాలయంలో గురువారం కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సమావేశమయ్యారు. పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాల తీరుపై ఇరువురు మంత్రులు కాసేపు చర్చించుకున్నారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులను రామ్మోహన్నాయుడు.. నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో ప్రధానంగా జాతీయ రహదారి -16లోని నరసన్నపేట నుంచి ఇచ్ఛాపురం వరకు సుమారు 100 కిలోమీటర్ల రహదారిని ఆరు వరసలు చేయాల్సిందిగా కోరారు. జిల్లాలో మూలపేట పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పట్టణాలు సైతం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు, ట్రాఫిక్ నియంత్రణకు ఆరు వరసల జాతీయ రహదారి అత్యంత ఆవశ్యకమని కేంద్రమంత్రికి వివరించారు. అదేవిధంగా శ్రీకాకుళం నగరంలోని నవభారత్ కూడలి వద్ద ఫ్లై ఓవర్ లేదా అండర్ పాస్ వంతెన నిర్మాణం గురించి గడ్కరీతో ప్రత్యేకంగా చర్చించారు.

# నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్

**● ఈనెల 20న జంగారెడ్డిగూడెంలో మెగా జాబ్ మేళా**

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఒక బంపర్ ఆఫర్ అందిస్తోంది. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాలు జరుగుతున్నాయి. గత కొంత కాలంగా ప్రతి జిల్లాలోనూ ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలను నిర్వహిస్తూ, వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోనూ మరో భారీ జాబ్ మేళా జరగనుంది. ఈ నెల 20న ఉదయం 10:30 గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ జాబ్ మేళా జరగనుందని అధికారులు ప్రకటించారు. నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, రాష్ట్రంలోని పలు కంపెనీలు ఈ మేళాకు హాజరవుతున్నాయి. ఈసారి మోహన్ స్పింటెక్స్, శ్రీరామ్ చిట్స్, జ్ఞాపిక టీవీఎస్ సహా మొత్తం 7 ప్రముఖ కంపెనీలు ఇందులో పాల్గొనబోతున్నాయి. వీటిలో వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేస్తారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఐటీఐ, డిప్లొమా, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ పూర్తి చేసినవారందరికీ ఈ మేళా ఒక పెద్ద అవకాశం. ఇక్కడ ఉద్యోగంలో ఎంపికైన అభ్యర్థులకు అర్హతల ఆధారంగా నెలకు కనీసం.. రూ.10,000 నుంచి రూ.30,000 వరకు వేతనం లభిస్తుంది. 18 నుండి 35 ఏళ్ల మధ్య వయసున్న యువత ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ముందుగానే naipunyam వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అడ్మిట్ కార్డ్‌తో రావాలి. అయితే స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా అందుబాటులో ఉంది. ఉదయం 10 గంటలకల్లా వేదిక వద్దకు చేరుకొని అవసరమైన పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో మరోసారి పెరిగిన ఉష్ణోగ్రతలు



ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది.. కొద్ది రోజులుగా ప్రభాం కాస్త తగ్గినా, మళ్లీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. బుధవారం కర్నూలులో 37.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.. ఇది రాష్ట్రంలోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రత అని వాతావరణశాఖ తెలిపింది. కాకినాడ జిల్లా తుని, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, కృష్ణా జిల్లా మచిలీపట్నం, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, కృష్ణా జిల్లా గన్నవరం, అమరావతి, అనంతపురం, నంద్యాల, కడపలో ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటిపోయింది. పలు జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 2.9 డిగ్రీలు పెరిగిందని చెబుతున్నారు. ఈ నెల 14 తర్వాత ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని.. మూడు రోజుల పాటు కొనసాగుతుంది అంటున్నారు. అయితే ఈ నెల 16, 17న రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొన్నటి వరకు వాతావరణంలో కాస్త మార్పులు కనిపించాయి. ఉపరితల ద్రోణి కారణంగా కొన్నిచోట్లు తేలికపాటి వానలు పడ్డాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యింది. అయితే మళ్లీ ఎండల తీవ్రత పెరగడంతో జనాలు ఆందోళనలో ఉన్నారు. రాష్ట్రంలో ఎండలు, వడగాల్పుల తీవ్రత పెరిగే అవకాశం ఉందనే అంచనాలతో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఏపీ రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక సమీక్ష నిర్వహించారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ 2026 పేరుతో కొన్ని మార్గదర్శకాలను రూపొందించారు. ఈ ఏడాది సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎండల తీవ్రత విపరీతంగా ఉండబోతోందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ అన్నారు. సాధారణం కంటే చాలా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. వేడిగాలుల తీవ్రత పెరుగుతుందన్నారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలని**

**హోం మంత్రి అనిత సూచన**

అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అనిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వారికి వెంటనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రుల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని.. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు. అలాగే అంబులెన్సులను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దినసరి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, జనసంచారం ఎక్కువగా ఉండేచోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక సేవా సంస్థల సాయంతో ఉచితంగా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మొత్తానికి ఈ ఏడాది ఎండల తీవ్రత కాస్త గట్టిగానే ఉండే అవకాశం ఉందంటున్నారు.. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

చైతన్యరథం

# ప్రతీది రాజకీయం చేయడమే వైసీపీ నైజమా?

- ●ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- ●20నెలల్లో సిటీ నియోజక వర్గంలో 510 సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు
- ●రూ.4,36,38,493లు లబ్ధిదారులకు ఇచ్చాం
- ●సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రతీ చిన్న అంశాన్ని రాజకీయం చేయడమే వైసీపీ పనిగా పెట్టుకుందని... శవ రాజకీయాలు చేయడమే వారి నైజమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గడిచిన 20నెలల్లో 510మంది లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల రూపంలో రూ.4 కోట్ల 36లక్షల 38వేల 493లు అందించడం అందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. స్థానిక లలితానగర్‌లోని ఫారెస్ట్ కల్యాణ మండపంలో 62 మందికి సి.ఎం.ఆర్,ఫ్ చెక్కులు, రెండు ఎల్.ఓ.సి లు కలిపి రూ.42 లక్షల 89వేల 541లు ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైద్యం చేయించుకుని చెక్కులు రాక నిర్లక్ష్యానికి గురైన 8మందికి కూడా ఇప్పుడు రూ.6,48,288ల చెక్కులు ఇచ్చామని గర్వంగా చెబుతున్నామన్నారు. అలాగే రెండు ఎల్.ఓ.సిలకు రూ.9,52,810లు ఇచ్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. గతంలో 445 మందికి రూ.3,93,48,952 ఇచ్చామని, ప్రస్తుతం ఇచ్చిన వాటితో కలిపి కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 20నెలల్లో 510మందికి రూ.4,36,38,493లను సహాయంగా ఇచ్చినట్లు వివరించారు. ఇంకా 105మందికి రూ.2,11,02,143లు రావాల్సి ఉందన్నారు.

**నాడు వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేశారు**

వైసీపీ హయాంలో ఈ నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్కటంటే ఒక్కరికి కూడా సీఎం.ఆర్.ఎఫ్ చెక్కు ఎందుకు ఇవ్వలేక పోయారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఇస్తామని చెప్పి మభ్యపెట్టి ఆశ చూపించి నిర్లక్ష్యానికి గురైనవారిని కూడా కూటమి ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఒక ప్రైవేటు పాల వ్యాపారి నిర్లక్ష్యం కారణంగా పాల కల్తీ వలన నగరంలో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అతడి తప్పు వలన కొంతమంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు వైద్యం చేయిస్తూ, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.10లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించామని ఆయన చెప్పారు. అయితే వైసీపీకి చెందిన నాయకుడు శవరాజకీయాలు చేయడం శోచనీయమని ఆయన విమర్శించారు. సాయం చేయడం మానేసి, ఎవరు ఎప్పుడు పోతారా అని ఎదురుచూస్తూ, గొడవ చేయడం దారుణమన్నారు. అధికారంలో ఉన్నపుడు ఇసుక, మద్యంలో దోచేసిన దాంట్లో , కబ్జా చేసిన దాంట్లో నుంచి రూ.10లక్షల చొప్పున ఇద్దామని జగన్ దగ్గరికి వెళ్లి ఎందుకు అడగలేకపోతున్నారని, భయమా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. అన్నారు. రాజకీయాలు చేయడానికి ఇదా సమయం అన్నారు.

అంతేకాదు, బొల్లినేనిలో నాగాంజలి ఆత్మహత్య ఘటన జరిగితే, జగన్మోహన్‌రెడ్డి దగ్గరకు ఆమె తల్లిదండ్రులను తీసుకెళ్లి సాయం చేస్తామని చెప్పి, ఎందుకు చేయలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తీరా తాము మోసపోయామని ఆమె తల్లిదండ్రులు ఆవేదన చెందారని ఆయన అన్నారు. వారికి భవాని చారిటబుల్ ట్రస్టు తరపున రెండు లక్షల రూపాయలను అందజేశామని ఆయన గుర్తుచేశారు. రెయిన్ బో ఆసుపత్రిలో 2 సంవత్సరాల 9నెలల బాలుడు కల్తీ పాల ఘటనకు గురై చికిత్స పొంది మరణిస్తే, చూడ్డానికి వెళ్లినపుడు అతడి తండ్రి మీ ప్రయత్నం మీరు చేసారు, మంచి చికిత్స అందించారని, మీరు అండగా నిల్చిన తీరుని ఎప్పుడూ మరిచిపోలేమని చెప్పారని ఎమ్మెల్యే వాసు ప్రస్తావించారు.

# వేస్ట్ మేనేజ్‌మెంట్, సర్క్యులర్ ఎకానమీపై రాజ్యసభలో గళమెత్తిన ఎంపీ సానా సతీష్



కాకినాడ (చైతన్యరథం): రాజ్యసభలో ఎంపీ సానా సతీష్‌బాబు దేశంలో లీనియర్ ఎకానమీ నుండి సర్క్యులర్ ఎకానమీకి మార్పు కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ ఫ్రేమ్‌వర్క్‌పై ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కిర్తి వర్ధన్ సింగ్ ప్లాస్టిక్, బ్యాటరీ, ఈ-వేస్ట్, టైర్లు, వాడిన ఆయిల్, నిర్మాణ వ్యర్థాలు, వాహనాలు వంటి విభాగాలకు ప్రత్యేక వేస్ట్ మేనేజ్‌మెంట్ నియమాలు అమలులో ఉన్నాయని చెప్పారు. ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ విధానం ద్వారా ఉత్పత్తి దారులు, దిగుమతిదారులు, బ్రాండ్ యజమానులు తమ ఉత్పత్తుల వినియోగం అనంతరం వాటి పర్యావరణహిత నిర్వహణకు బాధ్యత వహించాల్సి ఉంటుందని వివరించారు. ఇందుకు ఆన్‌లైన్ EPR పోర్టల్స్ ద్వారా నమోదు, బాధ్యతల ట్రాకింగ్, సర్టిఫికెట్ జారీ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2026 మార్చి 5 నాటికి దేశవ్యాప్తంగా 75,126 మంది ప్రొడ్యూసర్లు, 4,574 రీసైక్లర్లు నమోదు అయ్యారని, మొత్తం 417.57 లక్ష మెట్రిక్ టన్నుల వ్యర్థాలు రీ సైకిల్ అయ్యాయని మంత్రి వెల్లడించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు నేషనల్ ప్లాస్టిక్ పొల్యూషన్ రిడక్షన్ క్యాంపెయిన్, ఈ-వేస్ట్ అవగాహన కార్యక్రమాలు మరియు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మిషన్ లైఫ్ ద్వారా ప్రజలు శక్తి, నీటి సంరక్షణ, వ్యర్థాల తగ్గింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గింపు వంటి సుస్థిర జీవనశైలిని అవలంబించేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వంట నూనెలపై సైతం యుద్ధం ప్రభావం
## లీటర్ ప్యాకెట్‌పై 10 రూపాయిలు పెంపు



ఇరాన్ యుద్ధం గ్యాస్ ధరలపైనే కాదు వంట నూనెలపై సైతం ప్రభావం చూపిస్తుంది. ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధాల ప్రభావంతో వంటకు ఉపయోగించే ఆయిల్ ధరపై ఎఫెక్ట్ చూపుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో రెండు వారాల కిందట ధరలతో పోల్చుకుంటే.. ప్యాకెట్కు పది రూపాయలు అదనంగా పెంచి అమ్ముతున్నారు. దాంతో జనాలు గగ్గోలు పెడుతున్నారు. వంట నూనె తప్పనిసరి కాబట్టి.. ఎక్కువ పెట్టైనా తప్పక కొన్నాల్సిన పరిస్థితి నెలకొంది.

యుద్ధం కొనసాగితే వంట నూనె ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాకు వంట నూనెకు సంబంధించిన ముడిసరుకు జలమార్గం ద్వారానే జరుగుతుంది. యుద్ధం రాకముందే సాధారణంగానే వంట నూనె ధరలు భారీగా పెరిగాయి. ఆ మధ్య లీటర్ ప్యాకెట్ ధర రూ.120కి తక్కువగా ఉండగా.. కొన్ని రోజులకు రూ.14-150కి చేరింది. ఇప్పుడు లీటర్ ప్యాకెట్ ధర రూ.170గా ఉంది. దీనికి పది రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. యుద్ధం ఇలానే కొనసాగితే పరిస్థితి ఎలా ఉంటుందో మరి. ఉక్రెయిన్ యుద్ధం సమయంలోనూ వంట నూనె ధరలు భారీగా పెరిగాయి. కొరత సృష్టించి బ్లాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

మరోవైపు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిపివేయడంతో రాజమండ్రిలోని హోటల్స్ రెస్టారెంట్లు మూతపడుతున్నాయి. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు ప్రభావంతో హోటల్స్, రెస్టారెంట్లు సంక్షోభంలో పడ్డాయి. కొన్ని హోటల్స్, రెస్టారెంట్లు ఉదయం పూట తీసి రాత్రులు కట్టేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న గ్యాస్ నిలవలు నిండుకొనడంతో ఇక హోటల్స్, రెస్టారెంట్లు మూసివేయడం తప్ప మరో మార్గం లేదని హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు గగ్గోలు పెడుతున్నారు. హోటల్స్‌లో పనిచేసే కొంతమంది కార్మికులను పనిలోకి రావద్దని తిరిగి పంపేస్తున్నారు. తక్కువ గ్యాస్‌తో తయారయ్యే వంటకాలు మాత్రమే కస్టమర్లకు సఫరా చేస్తున్నారు.

# ముదురుతున్న గ్యాస్ సంక్షోభవం... సర్వర్లు డౌన్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ముదురుతోంది. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్‌లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్, హెచ్ పీ గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్ బుకింగ్‌లు పని చేయట్లేదు. దీనితో గ్యాస్ డీలర్ల వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు. ఏపీలో కోటి 55 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బ్యాక్ లాగ్ తగ్గించుకునేందుకు ఆయిల్ కంపెనీలు ఇలా చేస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. వినియోగదారుల మొబైల్‌కు ఓటీపీ వస్తేనే డెలివరీ ఇవ్వాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లపై ఆయా కంపెనీలు ఆంక్షలు విధించాయి. గ్యాస్ దుర్వినియోగం గాకుండా వినియోగదారుల మొబైల్ నుంచి ఓటీపీ తీసుకుంటున్నామని ఆయిల్ కంపెనీల అధికారులు చెబుతున్నారు. రోజు వారి బుకింగ్‌ల కంటే గత బుధవారం ఒక్కరోజే మూడు రెట్లు అధికంగా బుకింగ్‌లు జరిగాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ప్యానిక్ బుకింగ్‌తోనే ఈ సమస్య వస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలెండర్‌ల సరఫరాను సగానికి పైగా ఆయిల్ కంపెనీలు తగ్గించాయి. హాస్టల్స్, ఆస్పత్రుల వంటి అత్యవసర సర్వీసులకే ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి.

# ప్రజా రవాణా సౌకర్యాల మెరుగుదలకు ధూళిపాళ్ళ కృషి



పొన్నూరు (చైతన్యరథం): ఆర్టీసీ డిపో నుంచి పొన్నూరు మండలం ఆరెమండ గ్రామం మరియు పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి కొత్త బస్సు సర్వీసును పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రణం మార్కండేయ బాబు, డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సామ్రాజ్యం, డిపో మేనేజర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపరచడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఆరెమండ మరియు నంబూరు గ్రామాల ప్రజలు చాలా కాలంగా నేరుగా బస్సు సర్వీసు కోసం ఎదురుచూస్తున్నారని, వారి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందని చెప్పారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలకు ప్రయాణం మరింత సులభం అవుతుందని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పేర్కొన్నారు. తదుపరి పొన్నూరు ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్కూటర్ మరియు సైకిల్ స్టాండ్‌ను కూడా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ప్రారంభించారు. డిపోకు వచ్చే ప్రయాణికులు తమ వాహనాలను సురక్షితంగా నిలిపే విధంగా ఈ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# నూనె గింజల సాగుపై గిరిజన రైతులకు అవగాహన



కురుపాం (చైతన్యరథం): వేసవిలో నూనె గింజలను సాగుచేయడం లాభసాటిగా ఉంటుందని కురుపాం వ్యవసాయాధికారి నాగేశ్వరరావు అన్నారు. గురువారం కురుపాం మండలం దురిబిలి గ్రామంలో నూనెగింజలు జాతీయమిషన్లో భాగంగా గిరిజన రైతులకు అపరాలు, వేరుశనగ, నూనె గింజల పంటల సాగుపై అవగాహన కల్పించారు. నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయన్నారు. అనంతరం ఎరువులు, పురుగులు, తెగుళు ,, మట్టిపరీక్షల వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు విజయ్ కుమార్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిరపకాయ్ యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలి

◆ అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చేతిలో ఉంటుంది

◆ మిరపకాయ్ ఛానల్ని హెచ్చరించిన టీడీపీ నాయకులు



వినుకొండ (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మిరపకాయ్ యూట్యూబ్ ఛానల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినుకొండ టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తూ వినుకొండ పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... మిరపకాయ్ యూట్యూబ్ ఛానల్‌లో సీఎం, విద్యాశాఖ మంత్రి, కూటమి ప్రభుత్వంపై అనుచితంగా అత్యంత దుర్మార్గంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రజలు వినలేని అసభ్య పదజాలంతో దూషణలకు పాల్పడిన మిరపకాయ్ యూట్యూబ్ ఛానల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ మిరపకాయ్ నిర్వాహకుల నాలుకలు చేతిలో ఉంటాయని హెచ్చరించారు. అసందర్భంగా పేలే పనలు చేస్తే మనుగడ ఉండదని హెచ్చరించారు. ప్రజా తీర్పు కూటమి వైపు ఉందని, సాక్షి, మిరపకాయ లాంటి ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, జానీ, దాసయ్య, సోమపల్లి బ్రహ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ మూడో విడత సభను విజయవంతం చేయండి



వినుకొండ (చైతన్యరథం): పిఎం-కిసాన్, అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 13వ తేదీ శుక్రవారం సాయంత్రం 4:00లకు నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతుంది. అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల విడుదల సభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు హాజరు కానున్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ బృహత్తర పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ మూడో విడత సభకు నియోజకవర్గంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఏపీలో క్రీడల అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

◆ కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి మనసుఖ్ మాండవ్యను కలిసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): కేంద్ర యువజన, క్రీడల శాఖ మంత్రి మనసుఖ్ మాండవ్యను విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) న్యూఢిల్లీలో గురువారం కలిశారు. రాష్ట్ర శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎండి భరణితో కలిసి కేంద్ర మంత్రిని పార్లమెంటు ఆవరణలో కలిసిన ఎంపీ శివనాథ్ ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వపరంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఏపీలో క్రీడల అభివృద్ధిపై చర్చ జరిపారు. ఖేలో ఇండియా ఇన్ఫ్రా ద్వారా పలు క్రీడా ప్రాజెక్టులకు నిధులు కోరి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో మొత్తం 53 ప్రాజెక్టులకు రూ.1106 కోట్ల మేర అంచనా వ్యయంతో ప్రాజెక్టుల ప్రతిపాదన చేశారు. ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనసుఖ్ మాండవ్య త్వరలోనే అందుకు సంబంధించిన ప్రాజెక్టుల మంజూరుకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో క్రీడా ప్రాజెక్టులను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయదలచారో లిఖిత పూర్వకంగా మంత్రికి ఎంపీ కేశినేని శివనాథ్ శాప్ ఎండీ, ఛైర్మన్‌తో కలసి కేంద్ర మంత్రికి తెలిపారు.

# పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఓ వరం : ఎమ్మెల్యే రాము

◆ 93 బాధిత కుటుంబాలకు రూ.55.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో కష్టపడే ప్రతి ఒక్కరికి... కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటూ సహాయం అందిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వం వైద్య వ్యవస్థను సర్వనాశనం చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతున్నారన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం (ప్రజా వేదిక)లో... నియోజకవర్గ పరిధిలోని 93 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.55.50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాము మరియు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గత ప్రభుత్వం సర్వ వ్యవస్థలతో పాటుగా వైద్య వ్యవస్థని నాశనం చేస్తే.... సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చక్కటి ప్రణాళికలతో వైద్య వ్యవస్థను గాడిలో పెట్టిందన్నారు. గత పాలకులు ఆరోగ్యశ్రీను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రజలను కష్టాలపాలు చేశారని, సీఎంఆర్ఎఫ్ సహాయం మచ్చుకైనా కనిపించేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి 20 నెలల పాలనలో ఒక్క గుడివాడ నియోజకవర్గంలోని రూ.5.55 కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయ నగదును ఇచ్చామంటే రాష్ట్రవ్యాప్తంగా ఏ స్థాయిలో సహాయం అందిందో అర్థం చేసుకోవచ్చన్నారు .రాష్ట్రంలో పెద్ద ఎత్తున P.H.C,V.H.C\ నిర్మాణంతో పాటుగా, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయండి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. శుక్రవారం నాడు సూరంపల్లి – మాదాలవారి గూడెం సరిహద్దులో నిర్వహించనున్న 'పిఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ' మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ముందుగా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ కృష్ణ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తితో కలసి అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో యార్లగడ్డ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పార్టీ శ్రేణులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సభకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం కొండపావులూరులోని ఎన్.డి.ఆర్.ఎఫ్ (NDRF) కేంద్రానికి వెళ్లిన ఎమ్మెల్యే యార్లగడ్డ అక్కడ ముఖ్యమంత్రి ల్యాండింగ్ కోసం సిద్ధం చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. భద్రతా పరంగా ఎటువంటి చిన్న పొరపాట్లు జరగకూడదని, పోలీసు, రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సాఫీగా సాగేలా హెలిప్యాడ్ వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని, ప్రోటోకాల్ విషయంలో జాగ్రత్తలు వహించాలని ఆయన స్పష్టం చేశారు.

# బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

◆ గుంటూరులో రజక భవన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బీసీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు మరింత చేయూతనిస్తూ వారి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గురువారం గుంటూరు నగరంలోని 52వ డివిజన్ అరండల్‌పేట 12/2 లైన్‌లో నిర్మించిన రజక భవనాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రజక సంఘ నాయకులు, కమ్యూనిటీ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రజకుల సమాజం ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న రజక భవన్ ప్రారంభించుకోవటం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ రజక భవన్ లో అనేక కార్యక్రమాలు నిర్వహించుకునేలా, కమ్యూనిటీకి ఒక కేంద్రంగా ఉండేలా ఈ భవనం అందుబాటులోకి రావడం రజక సమాజానికి ఒక మంచి పరిణామమన్నారు. గత ఐదేళ్లలో ఈ భవనం ప్రారంభానికి ఎలాంటి పురోగతి లేకపోయినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రజకుల ఆకాంక్ష నెరవేరి ఈ భవనం ప్రారంభం కావడం ఆనందదాయకమని, ఈ భవనం నిర్మాణానికి సాంబశివరావు, కోటేశ్వరరావు తమ సొంత నిధులతో ముందుండి నిర్మాణం పూర్తి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మూడు అంతస్తులతో నిర్మించిన ఈ రజక భవన్ రజకుల సమాజానికి సంబంధించిన సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ఇతర కార్యకలాపాలకు ఎంతో ఉపయోగపడే విధంగా రూపొందించబడిందని, అదేవిధంగా పలువురు రజక నాయకులు, శ్రేయోభిలాషులు కూడా ఈ కార్యక్రమానికి సహకారం అందించి భవనం నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశంసించారు. నరసరావుపేట సహా పలు ప్రాంతాల నుంచి కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని అన్నారు. తనను రజక సమాజం తమ ఆడపడుచుగా భావించి ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం తనకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ భవనాన్ని ప్రారంభించడం తనకు కూడా ఒక ప్రత్యేకమైన అనుభూతి అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.







# శరవేగంగా హోమియోపతి ఆసుపత్రి నిర్మాణం

## మూడో దశ స్లాబ్ పనులు ప్రారంభం

నెల్లూరుసిటీ (చైతన్యరథం): నెల్లూరు నగరం 47వ డివిజన్‌లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి భవనం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నెల్లూరు నగరం 47వ డివిజన్ కామాటి వీధిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి భవనానికి మూడవ దశగా కాంక్రీట్ స్లాబ్ పనులు స్వయంగా 47వ డివిజన్ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ కుమార్, పొలిటికల్ టీంతో కలిసి ప్రారంభించారు. భవన నిర్మాణంలో అత్యంత కీలకమైన ఈ దశలో నాణ్యమైన పనులుకొనసాగుతున్నాయి. ప్రజలకు త్వరితగతిన మరియు నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని డాక్టర్ గణేష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా పనులను సమర్థంగా నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ వెంకటక్రిష్ణా రెడ్డి ఈఇ , డీఈ ఏఈ కల్లిపల్లి చిరంజీవి గార్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మదనంబేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, యూనిట్ ఇన్‌చార్జ్ అద్దంకి చంద్రశేఖర్ కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, వీరమల్లు చంద్ర, కల్వకుంట సుధా, సునీల్ సింగ్, పెళ్లూరు రమేష్, కావలి అలేఖ్య, గుంజి రత్నమ్మ, జిల్లెల్ల లక్ష్మీదేవి, నాగలక్ష్మి, పాజర్ల సుహాసిని, స్థానికులు పీవీ రత్నం, రాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయనిధి

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 34 మందికి 25 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తోందన్నారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికీ ముఖ్యమంత్రి చంద్రబు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్నారన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాటమీద నిలబడే ప్రభుత్వం మాదని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాము. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 475 మందికి 5 కోట్ల రూపాయల చెక్కులు అందజేశాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కనిగిరిలో భారీ జాబ్‌మేళా

## స్థానికులకు భారీగా ఉద్యోగాలొస్తాన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి (చైతన్యరథం): కనిగిరిలో జననీ చారిటబుల్ ట్రస్ట్ మేన్ పవర్ మేనేజ్‌మెంట్ సహకారంతో జాబ్ మేళా జరిగింది. జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగ యువతతో ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు. రానున్న రోజుల్లో కనిగిరి ప్రాంతంలోనే ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా గంగమ్మ జాతర

## గరగలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు



పుంగనూరు రూరల్ (చైతన్యరథం): పుంగనూరులో సుగుటూరు గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారికి గెరిగలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలో ఊరేగింపు పూర్తి చేసుకున్న అమ్మవారిని జమీందారుల ప్యాలెస్‌లోని సుగుటూరు గంగమ్మ ఆలయంలో భక్తుల దర్శనం కోసం కొలువుదీర్చారు. తోటి కులస్తులు గంగమ్మకు జంతుబలులు సమర్పించాక పూజలు ప్రారంభమయ్యాయి. గంగమ్మ ఆలయంలోకి చేరుకోగానే బజారు వీధిలో నడి వీధి గంగమ్మను ఏర్పాటు చేసి పూజలు చేశారు. పుంగనూరు అష్టగంగమ్మలు.. విరూపాక్షి మారెమ్మ, తూర్పుపాలెంలో స్థల గంగమ్మ, పలమనేరు రోడ్డులోని మల్లారమ్మ, తూర్పు మొగసాలలోని నల్లగంగమ్మ, కట్టకింద పాళ్యంలోని పడమటి గంగమ్మ, పుంగమ్మ కట్టపై నీళ్లరాళ్ల గంగమ్మ, కోనేరు వద్దగల బోయకొండ గంగమ్మ, నడి వీధి గంగమ్మ ఆలయాలు కిక్కిరిశాయి. భక్తులు కొబ్బరికాయలు, జంతు బలులు, పూలు, నిమ్మకాయలు, గెరిగలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. విరూపాక్షమ్మ, మారెమ్మ విగ్రహాలను చాందినీ బండ్లపై ఊరేగించారు. పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బైపాస్ రోడ్డులో వాహనాలను పోలీసులు మళ్లించారు.

# చీరాల అభివృద్ధే లక్ష్యం

## మునిసిపల్ ఎల్లే కనుకారాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. గురువారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో చర్చలు జరుపుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కమిటీగా ఏర్పడి ప్రజా సమస్యలను కలిసి పరిష్కరించుకుందామని సూచించారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు. ఈ నేపథ్యంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 2026, 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.70 కోట్ల 66 లక్షల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, అంచనా ఖర్చు రూ.69 కోట్ల 72 లక్షలుగా పరిగణించారు. చైర్మన్ ప్రతిపాదనను వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆమోదించారు.అనంతరం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని మొత్తం 118 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మొత్తానికి సమావేశం ఎలాంటి వాదనలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది.

# బసవతారకం ఆసుపత్రి సేవల విస్తరణ ఘనత బాలయ్యదే!

## ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): హైదరాబాద్ కేంద్రంగా ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో బసవతారకం ఇండో, అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు రవి శంకర్, జ్యోతి, డా.మన్విత, డా.ప్రభాకర్ ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. క్యాంప్ మేనేజర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేటలో వందలాది మందికి ఎక్స్, రే చెస్ట్, అల్ట్రాసౌండ్, అబ్డోమెన్, అల్ట్రాసౌండ్ నెక్, మమ్మోగ్రఫీ, పాప్స్మెర్ వంటి అత్యాధునిక పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సందర్శించారు. వైద్యులతో మాట్లాడి ఈ ప్రాంతంలో ప్రజలకు ప్రాథమికంగా నిర్ధారించిన పరీక్షల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఆసుపత్రి బసవతారకం అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ ఎంతో మంచి ఉద్దేశ్యంతో స్థాపించిన ఈ ఆసుపత్రిని వంద రెట్లు పైకి తీసుకెళ్లిన ఘనత ఎమ్మెల్యే బాలక్రిష్ణకే దక్కుతుందన్నారు. ఓ వైపు రాజకీయాలు, ఇంకో వైపు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. ఆయన క్యాన్సర్ ఆసుపత్రికి తగిన సయమాన్ని కేటాయిస్తూ.. ఎంతో మందికి సేవలందిస్తున్నారన్నారు. ఇక్కడ స్క్రీనింగ్ క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తారని శ్రీరామ్ అన్నారు.





## ఒంటిమిట్ట కోదండ రాముని ఆలయంలో

# 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఒంటిమిట్ట (చైతన్యరథం): ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఈ నెల 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇక్కడ ఈ నెల 26 నుంచి ఏప్రిల్ 5 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఆ రోజున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రిని నీటితో శుద్ధి చేసి.. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. 25వ తేదీ ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. 27న ప్రారంభం కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీన అత్యంత వైభవంగా జరిగే శ్రీసీతారాముల కల్యాణంలో ఈ పసుపును వినియోగిస్తారు.

# అభివృద్ధి నిరోధకుడు జగన్

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే విధంగా ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుపై తిరుపతి పార్లమెంట్ సభ్యుడు గురుమూర్తి హైకోర్టును ఆశ్రయించడం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నంలో భాగమని ఆయన అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న అంతర్జాతీయ సంస్థలను అడ్డుకోవడం వల్ల యువతకు లభించే ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. అయితే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుండటాన్ని ఓర్వలేక వైసీపీ నేతలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ కాలంలో అనేక ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని పునరుద్ధరించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన “సూపర్ సిక్స్” హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.ఉగాది పండుగ సందర్భంగా సుమారు 2.5 లక్షల పేద కుటుంబాలకు ఇండ్లు కేటాయించి గృహప్రవేశాలు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అలాగే “ఆదరణ, 3” పథకం ద్వారా వెనుకబడిన వర్గాల చేతి వృత్తిదారులు, కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. తిరుపతి వంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో హిందూ దేవాలయాలపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలేనని ఆయన పేర్కొన్నారు. టిటిడి వ్యవహారాలపై కూడా వైసీపీ ప్రభుత్వం సమయంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా రంజక పరిపాలన కొనసాగాలని, ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు కలిగించే ప్రయత్నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# సైకిలెక్కి.. సమస్యలు తెలుసుకుంటూ!

## జనం మదిలోనే తారాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర (చైతన్యరథం): ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యుడు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తనదైన ఒరవడితో నియోజకవర్గంలో ఆకస్మిక సుడిగాలి పర్యటన చేస్తున్నారు. తాను ఒక ఎమ్మెల్యేనని, తనకు పెద్దపెద్ద పదవులు ఉన్నాయన్న అధికార దర్పం, హడావుడి ఇవన్నీ ఆయన మడకశిర క్యాంపు కార్యాలయంలో వదిలిపెట్టేసి, తానొక సామన్య వ్యక్తిగా నియోజకవర్గంలో బైకుపై పర్యటనలు చేస్తున్నారు. మడకశిర మండలంలో బైకుపై, హెల్మెట్ పెట్టుకుని గ్రామాల్లో పర్యటించి, ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు తెలుసుకున్నారు. రోళ్ల రోళ్ల మండలంలోని కొడగార్లగుట్ట, హనుమంతనపల్లి, బిజీహళ్లి హైస్కూల్, కొడకార్లగుట్టతాండ స్కూల్, రత్నగిరి, రంగనపల్లి, వెంటమ్మనపల్లి, పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి ప్రాంతాల్లో నీటి సరఫరా, నీటి వనరులు, నీటి సమస్యలపై ఆరా తీశారు. నీటి సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఆ సమస్యలను నివారించే అంశాలపై సంబంధిత అధికారులు, ప్రజలతో ఎమ్మెల్యే చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్‌తో చెప్పి అనేక కార్యక్రమాలు, చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజలకు ఎమ్మెల్యే రాజు వివరించారు. మడకశిర నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు తెచ్చిన విషయాలను కూడా గుర్తు చేశారు. ప్రథమ ప్రాధాన్యతగా మడకశిర నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్న విషయాలను ప్రజలకు వివరించారు. మడకశిర నియోజకవర్గంలో నీటి సమస్యలు లేకుండా చేసేందుకు తన శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నానని, ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.



సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే ఒకప్పుడు లైఫ్ సెటిల్డ్ అనుకునేవారు. కానీ ఏఐ (AI) యుగంలో లేఆఫ్స్ భయం టెక్కీలని వెంటాడుతోంది. అచ్చం ఇలాంటి పరిస్థితుల్లోనే ఉద్యోగం కోల్పోయిన ఓ యువకుడు కుంగిపోకుండా కొత్త దారి వెతుక్కున్నాడు. విధి వెక్కిరించినా ఆత్మవిశ్వాసంతో పోరాడితే విజయం వరిస్తుందని నిరూపించాడు. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ వీధుల్లో టీ అమ్ముతూ ఇప్పుడు నెట్టింట సెన్సేషన్‌గా మారాడు.

**అతనే ప్రవాస భారతీయుడు ప్రభాకర్ ప్రసాద్.**

# ఐటీ జాబు కన్నా... టీ కొట్టే మిన్న!



## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నుంచి సక్సెస్‌ఫుల్ చాయ్‌వాలాగా...

## ప్రవాస భారతీయుడి 'రియల్' స్టోరీ

(చైతన్యరథం ప్రతినిధి-అమరావతి)

ప్రవాస భారతీయుడు ప్రభాకర్ ప్రసాద్ పేదరికంలో పుట్టి పెరిగి ఎన్నో ఎదురుదెబ్బలు తిని చివరకు అమెరికాలో ఐటీ జాబ్ కొట్టాడు. కష్టాలన్నీ తీరిపోయాయిలే అని అనుకునే లోపు లేఆఫ్ రూపంలో మళ్లీ రోడ్డునపడ్డాడు. అయితే ఓడిపోయిన వాడిగా ఇంటికి వెళ్లాలని అతడు అనుకోలేదు. కిందపడినా మళ్లీ ప్రారంభించాలనే తపనతో అమెరికా వీధుల్లో చాయ్‌వాలాగా మారాడు. ఏళ్ల తరబడి తగిలిన ఎదురుదెబ్బలు, పడినా లేవాలనే గుణపాఠాలు ఆ యువకుడి జీవితాన్ని సమూలంగా మార్చేశాయి. 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' అనే ఇన్‌స్టా యూజర్ నెట్టింట అతడి కథను పోస్టు చేయడంతో వెలుగులోకి వచ్చింది.

### పేదరికంతో నిండిన బాల్యం

ప్రభాకర్ ప్రసాద్.. బిహార్‌లోని గంగా నదికి సమీపంలో ఉన్న బార్హ్ అనే చిన్న పట్టణంలో జన్మించాడు. నిరుపేద కుటుంబం. శీతాకాలంలో కనీసం కప్పుకోవడానికి దుప్పటి కూడా లేకపోవడంతో బియ్యం, పప్పు బస్తాల మధ్యలో పడుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య మాత్రమే తమ కుటుంబ పరిస్థితులను మారుస్తుందని ప్రసాద్ తల్లిదండ్రులు నమ్మేవారు. దీంతో బాల్యంలో తమ ఊరిలోనే స్థానిక పాఠశాలలో హిందీ మీడియంలో చదువుకున్నాడు. ప్రసాద్ చదువులో బాగా రాణించాడు. క్రీడలు, ఇతర కార్యకలాపాల్లోనూ చురుగ్గా ఉండేవాడు.

### లైఫ్ టర్నింగ్ పాయింట్...

ప్రసాద్ జీవితంలో చోటుచేసుకున్న ఓ భయానక సంఘటన రాత్రికి రాత్రే అతడి కుటుంబ జీవితాన్ని మార్చివేసింది. ఓ వ్యక్తి ప్రసాద్ సోదరుడిని వేరొకరిగా భావించి కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు. దీంతో భయాందోళనకు గురైన ప్రసాద్ కుటుంబం బిహార్ వదిలి భోపాల్‌కు మకాం మార్చింది. కొత్త వాతావరణానికి అలవాటుపడటం అంత సులభం కాదు. ముఖ్యంగా పాఠశాలలో ఈ మార్పు ప్రసాద్‌కు కష్టంగా తోచింది. బిహార్ బోర్డు స్కూలు నుంచి ఇంగ్లిషు మీడియం సీబీఎస్‌ఈ స్కూలుకి మారడంతో బేసిక్ పదాలు కూడా ప్రసాద్‌కు అర్థం కాలేదు. తోటి విద్యార్థులు అతడి భాషను చూసి నవ్వేవారు. అయినప్పటికీ ప్రసాద్ కష్టపడి చదివి చివరికి తన క్లాస్‌మేట్స్ స్థాయికి చేరగలిగాడు. ఐఐటీ స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నాలుగేళ్ల ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. 2008లో తొలిసారి ఉద్యోగంలో చేరాడు.

### కార్పొరేట్ ఉద్యోగమే... కానీ అతడి అభిరుచి వేరు...

ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా కోడింగ్ అతనికి నచ్చేది కాదు. నచ్చని ఉద్యోగం చేయలేక బాడీ బిల్డింగ్ అతని ప్రధాన ఆసక్తిగా మారింది. వెంటనే జిమ్‌లో చేరాడు. జాబ్ కంటే ఎక్కువ సమయంలో జిమ్‌లోనే గడిపేవాడు. దీంతో అతడి శరీరం బాలీవుడ్ హీరో మాదిరిగా తయారైంది. వెంటనే మోడలింగ్ కోసం ముంబైకి మకాం మార్చాడు. కానీ అక్కడి వాస్తవికత ప్రసాద్ కళ్లు తెరిపించింది. అంధేరీలో చిన్న ఫ్లాట్లు, పొడవైన ఆడిషన్ క్యూలతో విసుగొచ్చి ఏ పని అయినా చేసేందుకు సిద్ధపడ్డాడు.

### అమెరికాకు పయనం.. కొత్త సవాళ్లు!

కొన్నేళ్ల తర్వాత ప్రసాద్ తన గర్ల్‌ఫ్రెండ్ సాయంతో అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. అయితే ప్రయాణం సజావుగా సాగలేదు. అతని వీసాను రెండుసార్లు తిరస్కరించారు. చివరికి మూడో ప్రయత్నంలో వీసా వచ్చింది. 2014లో ఎంబీఏ కోసం టెక్సాస్‌లో అడుగుపెట్టాడు. ఎంబీఏ పూర్తి చేసి కార్పొరేట్ జాబ్‌లో చేరాడు. అయితే వరుసగా అన్ని ఉద్యోగాల నుంచీ తొలగించారు. దీంతో అతడి ఆరోగ్యం కూడా క్షీణించడం ప్రారంభించింది. ఆ తర్వాత ఆరోగ్యమైతే కుదుటపడింది కానీ జీవితం ఎటువైపు వెళ్తుందో తెలియని తికమకతో ఎన్నో రోజులు గడిపాడు. ఒక రాత్రి కూర్చుని తనకు తాను ఒక ప్రశ్న వేసుకున్నాడు. లైఫ్‌లో సెటిలవ్వాలంటే ఏం చేయాలి? ఈ ప్రశ్నకు అతడికి చాలా త్వరగా సమాధానం దొరికింది. అదే - చాయ్. ప్రసాద్ స్నేహితుడు చాయ్ సలహా ఇవ్వడంతో బాధ మిగిలించని ఉద్యోగం ఏదైనా చేయాలని నిర్ణయించాడు. సొంతంగా టీ తయారు చేయడం ప్రారంభించాడు. 'టీ ఎప్పుడూ నాకు ఇంటిని గుర్తు చేస్తుంది. యునైటెడ్ స్టేట్స్‌లో వేల మైళ్ల దూరంలో నివసిస్తున్నప్పటికీ టీ నన్ను ఇంటి జ్ఞాపకాలతో అనుసంధానిస్తుంది'.. ఈ ఆలోచనే అతడి పెట్టుబడిగా మారింది.

ఓడిపోవడంతో జీవితం ముగియదు. అవకాశాలను అందిపుచ్చుకుని స్వయంగా కొత్త బాటలు వేసుకోవాలని చెప్తోంది ఈ యువకుడి జీవిత కథ.

### ఏఐ దెబ్బ.. టీ స్టాల్ ఆరంభం



2025లో వచ్చిన ఏఐ మార్పులతో ప్రభాకర్ తన ఐటీ ఉద్యోగాన్ని కోల్పోయాడు. చేతిలో పనిలేక, భవిష్యత్తు అంధకారంగా మారిన సమయంలో తన తల్లిదండ్రులు నేర్పిన టీ తయారీని వ్యాపారంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. లాస్ ఏంజిల్స్ నగరంలో భారతీయ శైలిలో టీ స్టాల్ ప్రారంభించాడు. తనదైన శైలిలో బిహారీ గమ్‌చా (తువ్వాల) ధరించి, చిరునవ్వుతో టీ సర్వ్ చేస్తున్న ప్రభాకర్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అక్కడ ఒక కప్పు టీని సుమారు 8 డాలర్లకు (మన కరెన్సీలో దాదాపు రూ.780) విక్రయిస్తున్నాడు. ఇప్పుడు అతడిని అందరూ 'బిహార్ చాయ్‌వాలా' అని, 'చాయ్‌గుయ్' అని పిలుచుకుంటున్నారు.

### డబ్బు కంటే స్వేచ్ఛే ముఖ్యం...



"నేను వెనక్కి తిరిగి చూసుకుంటే ప్రయాణం ఊహించదగినది కాదు. బియ్యం బస్తాల కింద పడుకోవడం నుంచి యూఎస్‌లో నేను సీఈవో కాలేకపోయినా చాయ్ వెండర్ అయ్యాను. చివరికి జీవితంలో స్థిరపడ్డాను. ఐటీ ఉద్యోగం చేస్తున్నప్పుడు డబ్బు ఉండేది కానీ మనశ్శాంతి, స్వేచ్ఛ ఉండేవి కావు. ఇప్పుడు నేను చేస్తున్న పని నాకు పూర్తి తృప్తినిస్తోంది" అని ప్రభాకర్ గర్వంగా చెబుతున్నాడు.

# ఆనంద్ బజార్‌కు 'తాజా' రుచులు

## 14న తెలుగు వంటకాలతో ఫుడ్ స్టాల్

**ఫ్లోరిడా:** ఫ్లోరిడాలోని జాక్సన్‌విల్లే ఏరియాలో నివసించే తెలుగు వారి సంస్థ 'తాజా' ఈ నెల 14వ తేదీన హెచ్‌ఎస్‌ఎన్‌ఈఎఫ్ ఆలయంలో జరిగే 'ఆనంద్ బజార్'లో ప్రత్యేక ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేయనుంది. ఈ సందర్భంగా తెలుగువారికి ఇష్టమైన సంప్రదాయ వంటకాలను అందుబాటులోకి తెస్తున్నారు.

**ప్రధాన వంటకాలు:** కారం దోశ, వంకాయ బజ్జీ, పెసరట్టు, మసాలా వడ, మిర్చి బజ్జీ, పునుగులు, వివిధ రకాల పిండి వంటలు, డెజర్ట్‌లు.

**పానీయాలు:** బోబా, మాంగో జ్యూస్, రోజ్‌మిల్క్, బటర్‌మిల్క్, రూట్ బీర్ విత్ ఐస్‌క్రీమ్, ట్రోపికల్ పైన్-యాపిల్ లెమనేడ్ పంచ్, కుల్ఫీ.

ఆహారంతో పాటు మెహందీ సేవలు కూడా స్టాల్ వద్ద లభిస్తాయి.

**కార్యక్రమ తేదీ:** మార్చి 14 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు

**వేదిక:** హెచ్‌ఎస్‌ఎన్‌ఈఎఫ్ హిందూ టెంపుల్, 4968 గ్రీన్‌ల్యాండ్ రోడ్, జాక్సన్‌విల్లే, ఫ్లోరిడా-32258

ఈ కార్యక్రమానికి సంబంధించి విష్ణుసుధ సజ్జనని (904) 955-0468 నెంబరులో సంప్రదించవచ్చు.

సంస్థ అధ్యక్షుడు శైశంకర విశ్వనాథ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. జాక్సన్‌విల్లేలోని తెలుగు వారందరూ ఈ ఆనంద్ బజార్‌ను సందర్శించి రుచికరమైన వంటకాలను ఆస్వాదించాలని సంస్థ ఆహ్వానిస్తోంది. మరింత సమాచారం కోసం సంస్థ అధికారిక వెబ్‌సైట్ manataja.orgని సందర్శించవచ్చు.

# సాహిత్య ప్రియులకు శుభవార్త

## లూయిస్‌విల్లేలో 22న 'షాడో' మధుబాబు ప్రసంగం

**టెక్సాస్:** ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "నెల నెలా తెలుగు వెన్నెల" సాహిత్య వేదిక తన 224వ సాహిత్య సదస్సును నిర్వహించేందుకు సిద్ధమైంది. తెలుగు క్రైమ్ నవలల్లో 'షాడో' పాత్రతో తిరుగులేని గుర్తింపు పొందిన ప్రముఖ రచయిత 'షాడో' మధుబాబు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.



**అంశం:** 'నేను నా షాడో' (తన రచనా ప్రస్థానంపై మధుబాబు ప్రసంగం)

**తేదీ:** మార్చి 22 (ఆదివారం).

సమయం: మధ్యాహ్నం 2.30 నుంచి 5:30 వరకు (CST).

**వేదిక:** 2681 MacArthur Blvd, Suite #204, Lewisville, TX 75067.

**నిర్వాహక బృందం**

అధ్యక్షురాలు: మాధవి లోకిరెడ్డి (734) 709-9968, సమన్వయకర్త (సాహిత్య వేదిక): దయాకర్ మాడ (860) 326-9847, ప్రెసిడెంట్-ఎలెక్ట్: ఉదయ్‌కిరణ్ నిడిగంటి, వైస్ ప్రెసిడెంట్: సునీల్ సురాపరాజు, సెక్రటరీ: చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి, జాయింట్ సెక్రటరీ: కమలాకర్ దేవరకొండ, ట్రెజరర్: పవన్ వర్మ, జాయింట్ ట్రెజరర్: లెనిన్‌బాబు వేముల, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్: నిడిగంటి గోవర్ధనరావు, నవీన్ గొడవర్తి, ఎస్‌కేఎస్ రాజు.

**వర్చువల్ వేదిక:** నేరుగా హాజరు కాలేని వారి కోసం జూమ్ (Zoom) సౌకర్యం కల్పించారు.

ఈ సాహిత్య సదస్సుపై ఏవైనా సందేహాలు ఉంటే sahityavedika@tantex.org ఈ-మెయిల్ ద్వారా లేదా పైనున్న ఫోన్ నంబర్ల ద్వారా దయాకర్‌ని సంప్రదించవచ్చు. తెలుగు భాషను, సాహిత్యాన్ని ప్రేమిస్తున్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మధుబాబు ప్రసంగాన్ని ఆస్వాదించాలని 'టాంటెక్స్' కోరింది.

## టీఎల్‌సీఏ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18న

# ఉగాది, శ్రీరామనవమి వేడుకలు

**న్యూయార్క్:** అమెరికాలోని అత్యంత పురాతన తెలుగు సంస్థల్లో ఒకటైన తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం (TLCA) తన 55వ వార్షికోత్సవ వేళ ఉగాది, శ్రీరామనవమి వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 18వ తేదీ శనివారం న్యూయార్క్ ఫ్లషింగ్‌లోని హిందూ టెంపుల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా ప్రాంగణంలో వేడుకలు జరుగుతాయి.

తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు ప్రకటించారు. టీఎల్‌సీఏ అధ్యక్షుడు సుమంత్ రామ్‌సెట్టి నేతృత్వంలోని కార్యవర్గ సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. తెలుగు వారందరూ ఈ వేడుకల్లో పాల్గొని పండుగ సంతోషాన్ని పంచుకోవాలని టీఎల్‌సీఏ ప్రతినిధులు కోరారు. మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని వారు చెప్పారు.



# వీగిపోయిన విపక్షాల అవిశ్వాస తీర్మానం

## తిరిగి బాధ్యతలు తీసుకున్న లోక్‌సభ స్పీకర్



విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. ప్రతి ఎంపీకి లోక్‌సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారని లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. "సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయి. ప్రధాని, మంత్రులు కూడా ఏవయినా ప్రకటనలు చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలి. మైక్రోఫోన్లు ఆన్ లేక ఆఫ్ చేయడానికి స్పీకర్ వద్ద ఎలాంటి బటన్ ఉండదు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుంది" అని తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తోన్న విమర్శలకు బిర్లా సమాధానం ఇచ్చారు. రెండ్రోజుల చర్చ అనంతరం బుధవారం సాయంత్రం విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మూజువాణి ఓటుతో అది వీగిపోయింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీల పై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పూర్తయ్యేవరకు సభకు హాజరుకాకూడదని నిర్ణయించుకున్న స్పీకర్ అది వీగిపోగానే మళ్లీ యథావిధిగా తన బాధ్యతలు చేపట్టారు.

# మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

## భద్రతా వైఫల్యమే కారణమన్న జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్



జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ చౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమలెసింగ్ కమల్ పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తతతో ఆది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్‌ప్లస్ భద్రత ఉన్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు. ఇంత భద్రత ఉన్నా.. నిందితుడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడని ప్రశ్నించారు. భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని డీసీఎం చౌదరి పేర్కొన్నారు.



# అవును.. ఇరాన్‌తో జైశంకర్ మాట్లాడారు!

## విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ వెల్లడి

దేశ ఇంధన భద్రతపై ఇరాన్‌తో విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మాట్లాడారని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ వెల్లడించారు. హార్మూజ్ మీదుగా భారత్‌కు వచ్చే నౌకల ప్రయాణం గురించి కూడా చర్చించినట్లు తెలిపారు. మరోవైపు, డీజిల్ సరఫరా కోసం బంగ్లాదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని, దానిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. శ్రీలంక, మాల్దీవుల నుంచీ ఇదే తరహా అభ్యర్థనలు వచ్చాయని, అయితే.. ముందుగా మన దేశ అవసరాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో దాదాపు తొమ్మిది వేల మంది భారతీయులు ఉన్నారని, వీరిలో విద్యార్థులు, నౌకా సిబ్బంది. వ్యాపారవేత్తలు, యాత్రికులు ఉన్నట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఘర్షణ మొదలైన వెంటనే విద్యార్థులు సహా అనేక మంది భారతీయులను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయులందరికీ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మన రాయబార కార్యాలయం అన్ని సమయాల్లో అందుబాటులో ఉందన్నారు. అఫ్గాన్‌లో ఇటీవల ఘర్షణకు భారత్ కారణమంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత విదేశాంగశాఖ ఖండించింది. అవి నిరాధార ఆరోపణలని స్పష్టం చేసింది. తన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు భారత్‌పై నిందలు వేయడం పాకిస్థాన్‌కు పరిపాటేనని విమర్శించింది. దశాబ్దాలుగా సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం మాటలకు విశ్వసనీయత లేదని తెలిపింది.

# సైబర్ కేటుగాళ్ళ నయా మోసాలు

అచ్చంగా ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్నట్టుగా డీప్ ఫేక్ వీడియోలను సృష్టించి అమాయకుల్ని దోచుకొనేందుకు సైబర్ కేటుగాళ్ళు పయత్నిస్తున్నారు. ఆ వీడియోల కింద. ఇచ్చిన లింక్పై క్లిక్ చేయాలని పేర్కొంటూ మోసాలకు పాల్పడుతుండటంపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేవలం రూ.22 వేల పెట్టుబడితో నెలకు రూ.3.5లక్షల ఆదాయం పొందేలా ఓ ఇన్వెస్ట్మెంట్ స్కీమన్ను ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నట్లుగా ప్రసారం అవుతున్న ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టింది."ఇది ఏఐ జనరేటెడ్ విధానంలో సృష్టించిన నకిలీ పెట్టుబడి స్కామ్ వీడియో. ఫేస్బుక్లో ప్రధాని మోదీ మాట్లాడుతున్నట్టుగా ఏఐ ద్వారా డిజిటల్ సృష్టించిన ఈ వీడియో పూర్తిగా నకిలీది. ప్రధాని నరేంద్ర మోదీ లేదా భారత ప్రభుత్వం ఇటువంటి ఏ పెట్టుబడి పథకాన్ని ఆమోదించలేదు. ప్రోత్సహించలేదు. ఇలాంటి పోస్టులతో ఉన్న లింక్ల పై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు అని సూచించారు.

### సిగ్నల్ మార్చి... చీకటిలోకి జారుకుని... డేరింగ్ జర్నీతో

# అసాధారణ రీతిలో ముంబాయి చేరిన చమురు నౌక

## జేజేలందుకున్న జయ భారత నౌకాయాన సారథి



పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్టు చేరుకున్న తొలినౌక ఇదే. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. అసలు ఆ షిప్ గమ్యస్థానానికి చేరిన తీరు అసాధారణం. లైబీరియా జెండాతో ఉన్న షెన్లాంగ్ సూయెజ్మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడురోజుల క్రితమే ఆది హర్మూజ్‌ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది.

### చీకటిలోకి వెళ్లిపోయి..

ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్ళీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్‌గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక ఇప్పుడు ముంబయికు షెన్లాంగ్. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని చైనకామ్ ట్యాంకర్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 20 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, పిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే. హర్మూజ్ అంతరాయాలతో భారత్లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్ నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది.

# యూఎస్‌ను వణికిస్తున్న 'మస్కిటో ఫ్లీట్'



ప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్‌పై ఉక్కు పిడికిలి బిగించేందుకు ఇరాన్ ప్రత్యేక దళాన్నే సిద్ధం చేసింది. అయితే ఇది పూర్తిస్థాయిలో రంగంలోకి దిగలేదు. అమెరికా మూడు భారీ యుద్ధ విమాన వాహక నౌకలను గల్ఫ్ ప్రాంతానికి పంపినా.. అవి హర్మూజ్ వైపు వచ్చేందుకు తటపటాయిస్తున్నాయి. మరోవైపు ఐఆర్జీసీ మాత్రం అమెరికా నౌకలు ఎప్పుడు వచ్చినా అభ్యంతరం లేదని.. వాటికి తగిన సమాధానం చెబుతామని ప్రకటించింది. అగ్రదేశాల రక్షణ వ్యవస్థలను అలసిపోయేలా చేసే ఆయుధాలతో ఇరాన్ దళాలు హర్మూజ్ వద్ద సిద్ధంగా ఉన్నాయి.

**ఏమిటీ మస్కిటో ఫ్లీట్..?**

ఇరాన్ చిన్నపాటి ఫాస్ట్ బోట్స్ ఇప్పటివరకు యుద్ధంలో ఎటువంటి ప్రభావం చూపలేదు. కానీ సముద్ర దిగ్బంధ వ్యూహంలో "మస్కిటో ఫ్లీట్"గా పిలిచే ఈ చిన్న పడవలదే కీలకపాత్ర. దాదాపు 10 టన్నుల బరువుతో ఉండే ఈ రకం ఫాస్ట్ బోట్స్ 1,500 వరకు ఇరాన్ ఐఆర్జీసీ నేవీ వద్ద ఉన్నాయి. టెహ్రాన్‌కు చెందిన భారీ నౌకలను ధ్వంసం చేశామని సంబరపడుతున్న అమెరికాకు ఇవి షాకిస్తున్నాయి. రెండో ప్రపంచ యుద్ధంలో పీటీ బోట్ల వ్యూహాలను నేటి ఆధునిక యాంటీ షిప్ మిసైల్ బోట్లతో సమ్మిళితం చేసి ఇరాన్ వాడుతోంది. ఈ తరహా బోట్లు 300 వరకు ఉన్నట్లు అంచనా. నాసర్, కౌసర్‌వంటి షార్ట్ రేంజి సూపర్ సోనిక్ గైడెడ్ క్షిపణులను వీటిపై అమర్చి వాడుతున్నారు. వీటితోపాటు తీర ప్రాంతాల నుంచి ప్రయోగించేలా ఘదెర్, జాఫర్, అబు మహదీ వంటి క్షిపణులున్నాయి. ఇక ఈ చిన్న బోట్లు స్మార్ట్‌మైన్స్‌ను అమర్చడం వంటివి కూడా చేయగలవు.

ఇక, టెహ్రాన్ తయారు చేసిన చిన్నపాటి డ్రోన్ బోట్లు చమురు ట్యాంకర్లకు ప్రాణాంతకంగా మారాయి. ఇప్పటికే ట్యాంకర్లపై దాడుల్లో ఇవి పాల్గొన్నాయి. గతంలో ఉక్రెయిన్ కూడా ఇలాంటి బోట్లనే రష్యాపై వాడింది. ఇటీవల జనవరిలో ఐఆర్జీసీ విడుదల చేసిన వీడియోలో ఓ భూగర్భ స్థావరంలో పెద్ద సంఖ్యలో ఈ డ్రోన్ బోట్లున్నాయి.

ఇరాన్ దళాలకు అనుబంధంగా పనిచేసే హూతీలు ఇప్పటికే డ్రోన్ బోట్లను వినియోగించారు. చిన్న ఫైబర్ గ్లాస్ లేదా చెక్క పడవలను మానవరహిత బోట్లుగా తీర్చిదిద్దారు. ఇప్పటికే కువైట్ వద్ద సోనాంగ్ నమిబే, ఇరాక్ సమీపంలో సేఫ్సీ విష్ణు, జెఫిరోస్ ట్యాంకర్లపై వీటిని ప్రయోగించినట్లు అనుమానిస్తున్నారు.

ఇక ఇరాన్ దళాల వద్ద అజదార్ అనే మానవరహిత అండర్ వాటర్ వెహికల్ సైతం ఉంది. ఇది నాలుగు రోజులపాటు 600 కిలోమీటర్ల రేంజిలో గస్తీ కాయగలదు. అవసరమైతే నౌకలపై దాడి చేస్తుంది. దీనిని సైలెంట్ కిల్లర్‌గా వ్యవహరిస్తారు. అమెరికా నౌకలే లక్ష్యంగా అభివృద్ధి చేశారు. వీటిని గగనతలం నుంచి గుర్తించి ధ్వంసం చేయడం చాలా కష్టం. ఇరాన్ పన్నుతున్న ఈ వ్యూహాలు అమెరికా-ఇజ్రాయెల్ ఖర్చును గణనీయంగా పెంచుతాయి. హర్మూజ్‌పై అవి పట్టు సాధించడం అంత సులువేం కాదన్న స్థితిని తీసుకొస్తాయి.

# గల్ఫ్‌పై ఇరాన్ దాడులు ఆపాలి

***ఐరాసలో తీర్మానం.. - ఖమేనీని ప్రస్తావించకపోవడంతో రష్యా, చైనా విమర్శ***


పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ భీకరస్థాయిలో దాడులు చేస్తున్నాయి. ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. ఇప్పటికైనా టెహ్రాన్ ఈ దాడులను ఆపేయాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. భారత్ కో స్పాన్సర్‌గా తీసుకొచ్చిన ఈ తీర్మానానికి ఆమోదం లభించింది. బహ్రెయిన్ తీసుకొచ్చిన ఈ తీర్మానంలో 130 దేశాలు కోస్పాన్సర్లుగా ఉన్నాయి. అందులో భారత్ కూడా ఒకటి. ఇరాన్ దాడులు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ యుద్ధం ప్రపంచ శాంతిభద్రతలకు తీవ్ర ముప్పు కలిగిస్తోందని ఆరోపించారు. 'బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జోర్డాన్లపై ఇరాన్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలి' అంటూ ప్రవేశపెట్టిన



తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ ఓటు వేయలేదు. భద్రతామండలిలో మొత్తం 15 సభ్యదేశాలుండగా.. 13 ఓట్లతో దీనికి ఆమోదం లభించింది. ఈ ఓటింగ్ ప్రక్రియకు ఇరాన్ మిత్రదేశాలైన చైనా, రష్యాలు దూరంగా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ చర్యలను కూడా ఐరాస భద్రతా మండలి ఖండించింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబంలోని వారితో సహా పలువురు కీలక అధికారులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా ప్రవేశపెట్టిన తీర్మానంలో ఐరాస భద్రతా మండలి ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడాన్ని రష్యా, చైనాలు విమర్శించాయి.

## ఆ 'మూడ్'తోనే.. యుద్ధం ముగిస్తాం

**ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్**



అమెరికా, ఇజ్రాయెల్‌తో చేస్తోన్న యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్ ముందుకొచ్చింది. కానీ మూడు షరతులు విధించింది. ఈమేరకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతికి ఇరాన్ కట్టుబడి ఉంది. రష్యా, పాకిస్థాన్ నాయకులతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించాను. అమెరికా రగిల్చిన యుద్ధాన్ని ముగించేందుకు మా మూడు షరతులను అంగీకరించాలి. ఇరాన్ చట్టబద్ధ హక్కుల్ని గుర్తించాలి. నష్టపరిహారం చెల్లించాలి. భవిష్యత్తులో దురాక్రమణలు జరగకుండా పటిష్ఠమైన అంతర్జాతీయ హామీలు ఉండాలి" అని అధ్యక్షుడు ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**ఇరాన్ వార్నింగ్....**

ఒక బ్యారెలు 200 డాలర్ల చొప్పున చెల్లించేందుకు ప్రపంచం సిద్ధంగా ఉండాలని గురువారం ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. 1970 తర్వాత చమురు షాక్‌కు ఎదుర్కోవడానికి వ్యూహాత్మక నిల్వలను విడుదల చేయాలని అంతర్జాతీయ ఇంధన సంస్థ సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా హెచ్చరిక వచ్చింది. మరోవైపు హర్మూజ్‌లో చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అమెరికా-ఇరాన్ మధ్య దాడులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలోకి అమెరికా మిత్ర దేశాల నౌకలు అడుగుపెడితే పేలిపోయేలా ఇరాన్ ఎక్కడికక్కడ 'నేవల్ మైన్స్' (సముద్రపు మందుపాతరలు) అమర్చడం ఆందోళన కలిగిస్తోంది.

## అల్ బదాపై ఇరాన్ అటాక్

**గల్ఫ్ దేశాలకు చెమటలు పట్టిస్తోన్న వైనం**

అమెరికా- ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా గల్ఫ్‌ని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో దుబాయిలో ప్రధాన కేంద్రమైన అల్ బదాలో డ్రోన్ దాడులు జరిపింది. పేలుడు శబ్దాలతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పరిసర ప్రాంతాలను పొగ ఆవరించినట్టు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే బుర్జ్ ఖలీఫా సహా ప్రముఖ భవనాలున్నాయి. అయితే, ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఇరాన్ దాడులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నామన్నారు. దుబాయ్‌పై జరుగుతోన్న దాడులను దీటుగా ఎదుర్కొనేందుకు తాజాగా రెండుసార్లు గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్టు యూఏఈ వెల్లడించింది. క్రీక్ హార్బర్‌లోని ఓ టవర్‌పై డ్రోన్ దాడి జరగ్గా.. వెంటనే అగ్నిమాపక బృందాలు మంటలను ఆర్పివేశాయని పేర్కొంది. మరోవైపు, బహ్రెయిన్‌లోని ముబారక్ ద్వీపం లక్ష్యంగా ఇరాన్ చేసిన దాడులతో అక్కడ ఓచోట భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కువైట్‌లోనూ ఓ నివాస భవనంలోకి డ్రోన్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు గాయపడినట్లు కువైట్ రక్షణశాఖ వెల్లడించింది. రియాద్‌లోని దౌత్య కార్యాలయాలున్న ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొన్న డ్రోన్లను కూల్చివేసినట్లు సౌదీ అరేబియా వెల్లడించింది.

# బీ1 బాంబర్లలోకి బంకర్ బస్టర్ల లోడింగ్!



ఇరాన్‌పై మరింత భీకరంగా దాడి చేసేందుకు అమెరికా సన్నద్ధమువుతోంది. హర్మూజ్ జలసంధిని అగ్నిగుండంగా మార్చిన ఇరాన్‌పై మరింత విస్తృతస్థాయిలో విరుచుకుపడేందుకు అమెరికా తన ఆయుధాలను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగానే బీ-1 బాంబర్ విమానాలకు ఆయుధాలను లోడింగ్ చేస్తుంది. భూగర్భంలో ఉన్న బంకర్లను పేల్చే బంకర్ బస్టర్ బాంబులను అమెరికా తన బీ-1 విమానాలకు లోడింగ్ చేసింది. బ్రిటన్‌లోని ఆర్ఏఎఫ్ ఫెయిర్‌ఫోర్డ్ ఎయిర్‌బేస్‌లో ఉన్న అమెరికా బీ-1 బాంబర్ విమానాల్లో ఆ లోడింగ్ జరిగింది. ఏ క్షణమైనా మళ్లీ బంకర్ బస్టర్ బాంబులతో ఇరాన్‌పై అమెరికా విరుచుకుపడే అవకాశాలున్నాయి. అమెరికా వైమానిక దళం బీ-1 బాంబర్లను సిద్ధం చేస్తున్న వీడియోలు బుధవారం రిలీజయ్యాయి. ఇరాన్‌లో ఉన్న క్షిపణి, డ్రోన్ స్టోరేజ్ కేంద్రాలను బీ-1 బాంబర్ల ద్వారా టార్గెట్ చేయాలని పెంటగాన్ ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది.

గగనతలం నుంచి వదిలే క్రూయిజ్ క్షిపణులను బీ-1 బాంబర్ మోసుకెళ్లగలదు. కొన్ని వందల మైళ్ల దూరంలో ఉన్న టార్గెట్‌ను పేల్చేందుకు బీ-1 బాంబర్ విమానం ఆ క్షిపణిని రిలీజ్ చేస్తుంది. యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ రేంజ్ నుంచి కూడా బీ-1 బాంబర్ విమానం క్షిపణిని రిలీజ్ చేయగలదు. అయితే కొన్ని రోజుల నుంచి జరుగుతున్న యుద్ధంలో.. ఇరాన్‌కు చెందిన యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ పరికరాలను పేల్చివేయడం వల్ల .. బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లను స్టోర్ చేసిన ప్రాంతాలను అతిసమీపం నుంచి బీ1 బాంబర్లతో టార్గెట్ చేయాలని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అమెరికా దళంలో మొత్తం 40 బీ-1ఎస్ బాంబర్ విమానాలు ఉన్నాయి. అయితే ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఒకవేళ అమెరికా ఒక్క బాంబర్ విమానాన్ని కోల్పోయినా.. అప్పుడు అగ్రరాజ్యానికి అది పెను నష్టాన్ని మిగిలిస్తుందని నిపుణులు అంటున్నారు. బీ-1 బాంబర్ విమానాల్లోకి ఆయుధాలను లోడింగ్ చేస్తున్న వీడియోలను రిలీజ్ చేసి ఒక రకంగా ఇరాన్‌కు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది.

# హర్మూజ్‌ను దాటిన భారత నౌక



అమెరికా, ఇజ్రాయెల్ -ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే ఇరాన్ ఆధీనంలోని హార్మూజ్ జలసంధిని ఒక ఆయిల్ ట్యాంకర్ సురక్షితంగా దాటింది. క్షిపణులు, డ్రోన్ దాడులనుంచి తప్పించుకుని భారత్ చేరుకున్నది. లైబీరియా జెండా కలిగిన చమురు ట్యాంకర్ షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ బుధవారం ఉదయం ముంబై పోర్ట్‌కు చేరింది. మార్చి 1న సౌదీ అరేబియాలోని రాస్ తనురా ఫిష్‌యార్డ్‌నుంచి ఇది బయలు దేరింది. 1,35,335 మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌ను భారత్‌కు దిగుమతి చేసింది. కాగా, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కీలకమైన హార్మూజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించింది. తమ అనుమతి లేకుండా ఈ మార్గంగుండా వెళ్లే నౌకలపై దాడులు చేస్తామని హెచ్చరించింది. దీంతో హార్మూజ్ జలసంధికి ఇరువైపులా అనేక ఆయిల్ ట్యాంకర్లు, కార్గో షిప్‌లు నిలిచిపోయాయి. మరోవైపు అమెరికా సహా పలు దేశాలకు చెందిన కొన్ని ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఇలాంటి యుద్ధ పరిస్థితుల్లో లైబీరియా ఆయిల్ ట్యాంకర్ చాకచక్యంగా హార్మూజ్ జలసంధిని దాటింది. ముంబై పోర్ట్‌లోని జవహర్ ద్వీప్ టెర్మినల్‌కు బుధవారం ఉదయం సురక్షితంగా చేరుకున్నది. దేశంలో చమురు సంక్షోభం నెలకొన్న తరుణంలో తొలి ఆయిల్ ట్యాంకర్ భారత్ చేరడం ఊరట నిచ్చింది.

# ఆరంభ పోరులో బెంగళూరు-హైదరాబాద్ ఢీ

### ఈ నెల 28 నుంచి ఐపీఎల్ - తొలి అంచె షెడ్యూల్ విడుదల




ముంబై: దేశవాళీ క్రికెట్ పండుగ ఐపీఎల్ షెడ్యూల్ వచ్చేసింది. పలు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తొలి అంచెలో ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 12 వరకు 10 వేదికల్లో జరిగే 20 మ్యాచ్‌ల తేదీలను మాత్రమే బీసీసీఐ బుధవారం ప్రకటించింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే లీగ్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో డిఫెండింగ్ చాంప్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. కాగా, ఈ నెల 29న వాంఖడేలో మాజీ చాంపియన్లు ముంబై-కోల్‌కతా.. ఆ తర్వాతి రోజు గువాహటిలో రాజస్థాన్‌తో చెన్నై ఆడనున్నాయి. ఏప్రిల్ 4,5; 11,12 తేదీల్లో డబుల్ హెడర్‌లను షెడ్యూల్ చేశారు. తొలి అంచెలో పది జట్లు.. నాలుగేసి మ్యాచ్‌లు ఆడనున్నాయి. రాజస్థాన్ తమ తొలి మూడు మ్యాచ్‌లను అసోంలో ఆడిన తర్వాత నాలుగో మ్యాచ్ కోసం జైపూర్‌కు రానుంది. ఈ సీజన్‌లో రెండు జట్లు రెండు హోంగ్రౌండ్‌లను ఎంపిక చేసుకొన్నాయి. బెంగళూ రు రెండు మ్యాచ్‌లను రాయ్‌పూర్‌లో, పంజాబ్ కింగ్స్ మూడు మ్యాచ్‌లను ధర్మశాలలో ఆడనున్నాయి.

#### ఆటగాళ్లు ఎలా వస్తారు..?

కాగా, పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ఐపీఎల్ లో ఆడే ప్లేయర్లు ఎలా వస్తారనేది అగమ్య గోచరంగా మారింది. టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొన్న వెస్టిండీస్, దక్షిణా ఫ్రికా జట్లు విమాన సౌకర్యాలు లేకపోవడంతో స్వదేశం వెళ్లడం చాలా ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో వారి మళ్లీ లీగ్‌కు రావడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. విమాన చార్జీలు కూడా ఆకాశాన్నంటడం ఖాయమని చెబుతున్నారు. దీంతోపాటు వంట గ్యాస్ కొరత కారణంగా హోటళ్లను మూసేయాల్సిన పరిస్థితి లీగ్ నిర్వాహకులను కలవరపెడుతోంది. అయితే, తమ జట్టు ఆటగాళ్లు అకిల్ హొసేన్ (వెస్టిండీస్), డెవాల్డ్ బ్రెవిస్ (సౌతాఫ్రికా)లు లీగ్ ఆరంభానికి ముందే జట్టులో చేరతారని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## అక్షర్ పటేల్‌కు సూర్య క్షమాపణలు



స్వదేశంలో టీ20 ప్రపంచకప్(T20 World cup 2026) గెలిచిన తొలి జట్టుగా భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. అలానే వరుసగా రెండోసారి, మొత్తంగా మూడోసారి పొట్టి ప్రపంచ కప్‌ను ముద్దాడిన ఏకైక జట్టుగా రికార్డు సృష్టించింది. ఇది ఇలాఉంటే తాజాగా టీ20 టీమిండియా వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ క్షమాపణలు చెప్పాడు. టీ20 ప్రపంచ కప్2026 టోర్నీ లీగ్ దశలో అమెరికా, నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లను టీమిండియా ఓడించింది. అయితే సూపర్-8 దశలో తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో మాత్రం 76 పరుగుల భారీ తేడాతో ఘోరంగా ఓడిపోయింది. టీ20 ప్రపంచ కప్‌లోనే భారత్‌కు ఇది దారుణమైన ఓటమి. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడించారు. దీనిపై క్రీడా వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విష యంపై సూర్యకుమార్ యాదవ్ తాజాగా స్పందించాడు. 'అక్షర్ పటేల్ ఆరోజు చాలా చాలా కోపంగా ఉన్నాడు. అతడి స్థానంలో ఏ ఆటగాడు ఉన్నా అలాగే ప్రవర్తిస్తారు. అతడొక అనుభవజ్ఞుడైన ప్లేయర్. ఐపీఎల్‌లో ఓ జట్టు కెప్టెన్‌గానూ వ్యవహరిస్తున్నాడు. నా వల్లే తప్పు జరిగిందని, నన్ను క్షమించమని అక్షర్‌ను కోరాను. జట్టు ప్రయోజనాల దృష్ట్యానే నిర్ణయం తీసుకున్నానని అతడికి వివరించాను. కానీ అతడి కోపం చల్లారలేదు. మరుసటి రోజు వరకు కూడా అతడు నాపై కోపంగానే ఉన్నాడు' అని సూర్య కుమార్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ టోర్నీలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి 11 వికెట్లు తీశాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో ఫైనల్లో కేవలం 27 పరుగులే ఇచ్చి మూడు వికె ట్లు సాధించి.. భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌తో పాటు అక్షర్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌ల వల్లే ఉత్కంఠ పోరులో టీమిండియాకు విజయం సాధ్యమైంది.

## మహిళల హాకీ సెమీస్‌లో భారత్




హైదరాబాద్: ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో నవనీత్ కౌర్ హ్యాట్రిక్ గోల్స్‌తో భారత్‌ను సెమీస్‌కు చేర్చింది. బుధవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాల యోగి హాకీ స్టేడియంలో జరిగిన పూల్-బీ మ్యాచ్‌లో భారత్ 4-1తో వేల్స్‌పై గెలిచింది. సాక్షి రాణా (7వ ని.) గోల్‌తో భారత్ ఖాతా తెరవగా, తర్వాత నవనీత్ (29వ, 34వ, 55వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో భారత్ తిరుగులేని విజయం సాధించింది. పూల్-బిలో 7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలి చిన భారత్ జట్టు శు క్రవారం జరిగే సెమీస్‌లో ఇటలీతో తలపడనుంది. ఈరోజుతో 200 మ్యాచ్‌లను పూర్తి చేసుకున్న భారత డిఫెండర్ నిక్కీ ప్రధాన్‌ను హాకీ ఇండియా సన్మానించింది. ఇతర మ్యాచ్‌ల్లో స్కాట్లాండ్ 3-1తో ఉరుగ్వేపై నెగ్గగా, ఇటలీ.. కొరియా మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది.

## ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌కు ఇరాన్ దూరం




ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. దీని ప్రభావం క్రీడా ప్రపంచంపై కూడా పడింది. ఇప్పటికే క్రికెట్‌కు సంబంధించి పలు సిరీస్‌లు రద్దయ్యాయి. తాజాగా ఇరాన్ ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాలో జరగబోయే పురుషుల ఫుట్‌బాల్ ప్రపంచకప్ 2026లో పాల్గొనబోమని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు ఉమ్మడిగా ఈ జూన్, జులైల్లో ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వనున్నా యి. ప్రస్తుతం తమ దేశం మీదపడి దాడులు చేస్తున్న అమెరికా... అక్కడికెళ్లే తమ ఆటగాళ్లకు హాని చేసే అవకాశం ఉందని ఇరాన్ ఆరోపించింది. తమపై అత్యంత క్రూరంగా అమెరికా ప్రవర్తిస్తోందని, గడిచిన ఎనిమిది, తొమ్మిది నెలల్లోనే రెండోసారి తమపై యుద్ధం చేస్తోందని ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. తమపై దాడి చేసి వేల సంఖ్యలో ప్రజల ఉసురు తీస్తోందని, ఇలాంటి దేశానికి వెళ్లి తాము ఫుట్‌బాల్ మ్యాచ్‌లు ఆడే పరిస్థితి ఉంటుందా? అని ఇరాన్ ప్రశ్నించింది. అమెరికా లో ప్రపంచ కప్ ఆడే ప్రసక్తే లేదని ఇరాన్ క్రీడల మంత్రి అహ్మద్ దొన్యమలి ఓ టీవీ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. దీంతో అధికారికంగా అమెరికా ఆతిథ్యమిచ్చే ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌ను ఇరాన్ బహిష్కరించనుందని స్పష్టమైంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఫుట్‌బాల్ ప్రపంచకప్ 2026లో ఇరాన్ బహిష్కరణ వాఖ్యల్ని బేఖాతరు చేస్తూ తేలిగ్గా కొట్టి పారేశారు.

## హార్దిక్ పాండ్యాపై ఫిర్యాదు



టీమ్ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా జాతీయ జెండాను అవమానించారనే ఆరోపణలతో ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన టీ20 ప్రపంచకప్ విజయోత్సవాల సందర్భంగా హార్దిక్.. జాతీయ జెండాను అవమానించాడని, అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ వాజిద్ ఖాన్ అనే న్యాయవాది పుణే పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయాన్ని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్ ఆఫీసర్ ధ్రువీకరించారు. గత ఆదివారం న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం అనంతరం సంబరాల్లో భాగంగా హార్దిక్.. త్రివర్ణ పతాకాన్ని తన శరీరానికి చుట్టుకుని మైదానంలో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఖాన్ ఫిర్యాదు చేశారు. 'హార్దిక్ ఇలా చేయడం చట్టం ప్రకారం నేరం, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలి. జాతీయ జెండా గౌరవాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి విధి' అని తన ఫిర్యాదులో పేర్కొన్నారు ఖాన్. కాగా.. టీమ్ ఇండియా వరుసగా రెండోసారి ప్రపంచ కప్ గెలుపొందడంలో హార్దిక్ పాండ్య కీలకపాత్ర పోషించాడు. లీగ్ మ్యాచ్‌లో నమీబి యాపై 28 బంతుల్లో 52 పరుగులు చేయడం సహా 2 అర్ధ సెంచరీలు సాధించాడు. అంతేకాకుండా బౌలింగ్‌లోనూ 9 వికె ట్లతో రాణించి ఆల్‌రౌండర్‌గా తన స్థానాన్ని పదిలపరుచుకున్నాడు.

## కఠినమైన పరిస్థితులంటే ఇష్టం: బుమ్రా



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన శైలిలో బౌలింగ్ చేస్తూ.. ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తాడు. యార్కర్ బంతులను సంధిస్తూ బ్యాటర్లను వణికిస్తుంటాడు. ఓటమి ఖాయమనుకునే మ్యాచుల్లో సైతం తనదైన బౌలింగ్‌తో విజయాలను అందించాడు. సెమీ ఫైనల్లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్ అందుకు నిదర్శనం. ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్ భారత్‌కు విజయాన్ని అందించిందని అనడంలో అతిశయోక్తి లేదు. ఇది ఇలా ఉంటే తాజాగా టీ20 ప్రపంచ కప్ విజయం గురించి బుమ్రా మాట్లాడాడు. ఆ వీడియోను భారత క్రికెట్ నియంత్రణ మండలి(BCCI) షేర్ చేసింది. ఆ వీడియోలో... 'నాకు కఠిన సవాళ్లు, క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడం అంటే ఇష్టం. అలాంటి సందర్భాల్లో మంచి ప్రదర్శన చేసి, సత్తా చాటినప్పుడు.. అది నాకు చాలా సంతోషాన్ని ఇస్తుంది. దానిలో వచ్చే ఆనందం మరెక్కడ దొరకదు. నేను గుజరాత్‌లోనే క్రికెట్ ఆడటం ప్రారంభించా. ఇప్పుడు ప్రపంచ కప్‌ను కూడా ఇక్కడే సాధించాం. ఫైనల్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలిచింది కూడా ఇక్కడే. ఇవ్వన్ని నాకు చాలా సంతోషాన్ని ఇస్తున్నాయి' అని బుమ్రా అన్నాడు.

అహ్మదాబాద్ మైదానంలోనే వన్డే వరల్డ్ కప్ 2023లో భారత్ తృటిలో టైటిల్‌ను కైవసం చేసుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఆ విషయాన్ని బుమ్రా గుర్తు చేసుకున్నాడు. 'గతంలో మేం తృటిలో ఓడిపోయాం. కానీ ఈ సారి విజయం సాధించాం. చాలా సంతోషంగా ఉంది. వరుసగా రెండు సార్లు టీ20 ప్రపంచకప్ గెలవడం అంటే మామూలు విషయం కాదు. దేవుడికి ధన్యవాదాలు' అని జస్ప్రీత్ బుమ్రా అన్నాడు. ఇక చరిత్రాత్మక టీ20 ప్రపంచ కప్ తర్వాత, జస్ప్రీత్ బుమ్రా ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున తిరిగి ఆడనున్నాడు.

## వెస్టిండీస్ క్రికెటర్‌కు భారీ షాక్

క్రికెట్ ప్రపంచంలో తరచూ మ్యాచ్ ఫిక్సింగ్‌కు సంబంధించిన వార్తలు కలకలం సృష్టిస్తుంటాయి. ఇప్పటికే చాలా మంది క్రికెటర్లు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడగా.. కొందరు ఆరోపణలు ఎదుర్కొ న్నారు. అలాంటి వారిపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా వెస్టిండీస్ క్రికెటర్, కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ ప్లేయర్ జేవన్ సీర్లెస్‌పై కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జేవన్ సీర్లెస్‌కు ఐసీసీ భారీ షాకిచ్చింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కారణంగా అతడిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఇతడితో మరో ఇద్దరిపై కూడా సస్పెన్షన్ వేటు పడింది. 2023-24కు సీజన్ సమయంలో బార్బ డోస్‌లో జరిగిన బీమ్10 లీగ్‌లో సీర్లెస్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. క్రికెట్ వెస్టిండీస్, ఐసీసీ అవినీతి నిరోధక కోడ్‌లోని ఐదు నిబంధనలను సీర్లెస్ ఉల్లంఘించినట్లు ఐసీసీ గుర్తించింది. మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేసేలా జేవన్ వ్యవహరించినట్లు ఐసీసీ విచారణలో వెల్లడైంది.

జేవన్ సీర్లెస్‌తో పాటు టైటాన్స్ జట్టు యజమాని చిత్రంజన్ రాథోడ్, అధికారి ట్రెవాన్ గ్రిఫిత్‌పై కూడా తాత్కాలిక నిషేదం పడింది. సీర్లెస్‌పై అత్యధికంగా నాలుగు అభియోగ పత్రాలు నమో దు కాగా, చిత్రంజన్‌పై మూడు, గ్రిఫిత్‌పై ఒక చార్జ్ నమోదైంది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అధికారికంగా స్పందించడా నికి వీరి ముగ్గురికి 14 రోజుల సమయం ఉందని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదే బీమ్ టీ10 లీగ్ అమెరికా క్రికెటర్ ఆరోన్ జోన్స్‌పై కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో ఐసీసీ సస్పెన్షన్ విధించింది. దీంతో అతడు ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్2026కు దూరమయ్యాడు.



చైతన్య రథం
# సినిమా

శుక్రవారం 13 మార్చి 2026 X

## ఫుల్‌సాంగ్ ఇచ్చేశారుగా..




మరికొద్ది రోజుల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్'గా థియేటర్లలో సందడి చేయనున్నారు పవన్ కల్యాణ్. ఆయన హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రమిది. ఈనెల 19న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ క్రమంలోనే చిత్ర బృందం ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇటీవల.. ఇందులోని మూడోపాట 'కాలరే ఎత్తరా' ప్రోమోను రిలీజ్ చేసిన టీమ్.. తాజాగా ఫుల్‌సాంగ్ లిరికల్ వీడియో విడుదల చేసింది. కాసర్ల శ్యామ్ రాసిన పాటను రామ్ మిర్యాల పాడారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.



## రష్మిక ఆగ్రహం

సామాజిక మాధ్యమాల వేదికగా తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై నటి రష్మిక మందన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కన్నడ మీడియా, ఇన్‌ఫ్లూయెన్సర్లపై మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని హెచ్చరిస్తూ ఘాటైన లేఖ రాశారు. '8 ఏళ్లుగా నాపై తప్పుడు ప్రచారం చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. నేను ఎప్పుడు మాట్లాడని పదాలతో కొంతమంది కథనాలు రాస్తున్నారు. తప్పుడు ప్రచారం నన్నెంతో బాధపెట్టినప్పటికీ ఎంతో సహనంతో ఉన్నాను. 8 ఏళ్ల కిందటి ఒక ప్రైవేటు సంభాషణలోని కొంతభాగాన్ని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. గడిచిన 24 గంటల్లో నాపై తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నా వ్యక్తిగత గోప్యతపై తీవ్రమైన దాడి చేస్తూ పరువు నష్టం కలిగిస్తున్నారు. ఇకపై నేను మౌనంగా ఉండలేను. సోషల్ మీడియా, ఇన్‌ఫ్లూయెన్సర్లు వెంటనే తప్పుడు కథనాలను తొలగించాలి. తప్పుడు కథనాలను తొలగించేందుకు 24 గంటల సమయం ఇస్తున్నా. రేపటినుంచి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. నోటీసులు జారీ చేస్తాను. నా జీవితం ఎలా ఉండాలో వాళ్లు ఎలా నిర్ణయిస్తారు? మన జీవితాలు మనవి, మనమే నిర్ణయాలు తీసుకోవాలి" అని రష్మిక మండిపడ్డారు.

విశాల్ చిత్రం పెట్టుకోవాలి

## తప్పదు.. క్షమాపణ చెప్పండి

సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ ఇటీవల ఒక కార్యక్రమంలో తమిళ దిగ్గజ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. తాజాగా దీనిపై హీరో విశాల్ స్పందించారు. ఒకరిని ప్రశంసించే క్రమంలో మరొక దిగ్గజ నటుడిని కించపరచడం సరికాదంటూ ఎక్స్ వేదికగా అసహనం వ్యక్తంచేశారు. "మీపై గౌరవం, మీరు చేసిన వ్యాఖ్యలపై బాధతో ఈ పోస్ట్ చేస్తున్నా. ఎంజీఆర్‌పై మీరు చేసిన వ్యాఖ్యలు విని బాధపడ్డాను. దిగ్గజ నటుడు కాంతారావుని పొగడటం మంచి విషయమే. కానీ, ఈ క్రమంలో తమిళ ప్రజలు దైవంలా భావించే ఎంజీఆర్‌ను తక్కువ చేసి మాట్లాడటంతో నాతోపాటు లక్షలాది మంది బాధపడ్డారు. మిమ్మల్ని క్షమాపణలు చెప్పమని అడుగుతున్నందుకు నన్ను మన్నించండి. కానీ, భవిష్యత్తులో ఇలా ఎవరు మాట్లాడినా నేను ఇలాగే స్పందిస్తాను" అని విశాల్ అన్నారు. ఈ వివాదానికి ముగింపు పలకాలని కోరారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కాంతారావును ప్రశంసించే క్రమంలో ఎంజీఆర్‌పై రాజేంద్రప్రసాద్ కామెంట్స్ చేశారు. కాంతారావును చూసి ఎంజీఆర్ భయపడేవారన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. దీనిపై రాజేంద్రప్రసాద్ స్పందించాల్సి ఉంది.



## తెలుగు ప్రేక్షకుల కరవు తీరుస్తా

తెలుగు ప్రేక్షకులు చక్కటి ప్రేమకథల కోసం ఎదురుచూస్తున్నారని, ఆ కోరికను తమ 'డెకాయిట్' సినిమా తీరుస్తుందని ఆ చిత్ర కథానాయకుడు అడివి శేష్ తెలిపారు. అన్నపూర్ణ స్టూడియో సమర్పణలో షనీల్ డియో దర్శకత్వంలో సుప్రియ యార్లగడ్డ, షానీల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించారు. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా డెకాయిట్ విడుదలకానుంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నేపథ్యంలో చిత్ర బృందం తమ అనుభవాలను పంచుకుంది. ఈ సందర్భంగా అడివి శేష్ పలు విషయాలు చెప్పారు.



## నా గురించి పుకార్లు ఆపండి

'ఎప్‌స్టీన్ ఫైల్స్'లో తన పేరు వినిపించడంపై బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ స్పందించారు. అమెరికన్ బిలియనీర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక అక్రమ రవాణా కేసులో బయటపడిన పత్రాలలో తన పేరు ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చాడు. తన కు ఆ ఫైల్స్‌తో కానీ, అందులో వున్న ఈమెయిల్స్‌తో కానీ ఎటు వంటి సంబంధం లేదని అను గార్ క్లారిటీ ఇచ్చాడు. 2017లో ఎప్‌స్టీన్ నిర్వహించిన ఒక ఈ వెంట్ కోసం తాను బీజింగ్ వెళ్లా ననే వార్తల్లో నిజంలేదని, అసలు తన జీవితంలో ఇప్పటివరకు బీజింగ్‌నే సందర్శించలేదని అనురాగ్ అన్నారు. 2014కంటే ముందు కేవలం సినిమా లొకేషన్ల కోసం ఒక్కసారి మాత్రమే చైనా వెళ్లానని, అది కూడా షాంఘైకి మాత్రమేనని వివరించారు. ఒక పక్కగా తనకు అనేక ఆహ్వానాలు వస్తుంటాయని, అంతమాత్రాన ఆ ఈవెంట్లతో తనకు సంబంధమున్నట్టు కాదన్నారు. తన సినిమాల కంటే ఇలాంటి అనవసర పుకార్ల ద్వారానే తన పేరు ఎక్కువగా చర్చకు రావడంపై అసహనం వ్యక్తం చేస్తూ, కేవలం ఏదోక ఈమెయిల్‌లో పేరు కనిపించినంత మాత్రాన నిందలు వేయడం సరికాదని కొట్టిపారేశారు.



## సీక్వెల్‌కు ముందు సెన్సేషన్?

యాక్షన్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు చిత్రబృందం అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ దురంధర్ మళ్లీ థియేటర్లలోకి రీ-ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ దురంధర్: ది రివెంజ్ విడుదలకు ముందు ప్రేక్షకులను మళ్లీ అదే యాక్షన్ మూడ్‌లోకి తీసుకెళ్లేందుకు మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ సంయుక్తంగా రూపొందించిన సినిమా మొదటి భాగం విడుదలైనప్పుడు భారీ విజయాన్ని అందుకుంది. స్పై థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం యాక్షన్ సీక్వెన్స్‌లు, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు సీక్వెల్ రిలీజ్‌కు ముందు మొదటి భాగాన్ని ప్రపంచవ్యాప్తంగా దాదాపు 500 స్క్రీన్లలో రీ-రిలీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇండియాలో సుమారు 250 స్క్రీన్లలో మార్చి 12నుంచే సినిమా మళ్లీ ప్రదర్శితమవుతోంది. అలాగే ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా మరో 250 థియేటర్లలో మార్చి 13నుంచి 'దురంధర్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలోనే దాదాపు 185 స్క్రీన్లలో ఈ సినిమా ప్రదర్శితమవుతుండటం విశేషం. ఇండియాలో సూపర్ హిట్ సినిమాలను రీ-రిలీజ్ చేయడం ఇటీవల సాధారణంగా మారిపోయింది. అయితే ఒక హిందీ సినిమాను ఓవర్సీస్ మార్కెట్‌లో ఇంత పెద్దస్థాయిలో మళ్లీ రిలీజ్ చేయడం చాలా అరుదు. నార్త్ అమెరికా మార్కెట్‌లోనే 185 స్క్రీన్లలో ప్రదర్శన ఉండటం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా భావిస్తున్నారు.



## బీస్ట్ మోడ్‌లోకి చైతూ...

నాగచైతన్య హీరోగా తెరకెక్కుతున్న థ్రిల్లర్ వృషకర్మ కోసం కొత్త లుక్ ట్రై చేస్తున్నాడు. చైతూ సరసన హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తోంది. టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ వర్మ తెరకెక్కిస్తున్న ప్రాజెక్టు కోసం పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. తాజాగా నాగచైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. 'బీయింగ్ అర్జున్' అనే క్యాప్షన్‌తో జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్య పరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్‌లుక్‌లోకి మారడం విశేషంగా మారింది.

